23-11Pg1FB.qxd:23-11Pg1FB.qxd 01/01/01 9:25 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 295 పేజీలు: 12 వెల: 6.50

ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం!
ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్: ముగ్గురు మృతి
9లో



శుక్రవారం విజయవాడలో లబ్ధిదారుకు గ్యాస్‌సిలెండరు అందిస్తున్న మంత్రి నాదెండ్ల ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహనరావు

## 3 వారాల్లో 50 లక్షల సిలిండర్లు పంపిణీ

### మంత్రి నాదెండ్ల మనోహర్


**విజయవాడ, నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దీపం2. పథకంపై లబ్ధిదారుల మనోగతాన్ని తెలుసుకుంటున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్లమనోహర్ తెలిపారు. >>2

# వెల్దీ,హెల్దీ,హ్యేపీ ఎపి

### ఇక అదే మన నినాదం

### ప్రధాని వికసిత్ భారత్ తరహాలో మనది '2047-స్వర్ణాంధ్ర'

### వైఎస్సార్సీ హయాంలో రాష్ట్ర ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింది: సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభలో స్వర్ణాంధ్ర-2047 డ్యాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. వెల్దీ, హెల్దీ, హ్యేపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. >>2

# బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మహిళలు సహా 10 మంది మావోయిస్టులు హతం

### భారీగా ఆయుధాలు స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త:** గత ఏడాది కాలంగా బస్తర్ దండకారణ్యం రణరంగాన్ని తలపిస్తుంది.నిత్యం అటవి ప్రాంతంలో భద్రాతా బలగాలకు మావోయిస్టులకు తుపాకీ పోరు నడుస్తుంది. నువ్వా నేనా అని ఇరువురి మధ్య సాగుతున్న ఆధిపత్య పోరులో పచ్చిని చెట్లకు నెత్తుటి దారలు కారుతున్నాయి.పకృతి ఒడిలో కారుతున్న రక్తపు మరకలకు అడవి తల్లి ఘోషిస్తుంది. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ దండకారణ్యంలో ఏడాది కాలంగా మావోయిస్టులకు భద్రతా బలగాలకు మద్య సాగుతున్న పోరులో ఎందరో మావోయిస్టులు మృత్యువాత పడ్డారు.చత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని సెఫ్ జోన్ గా చేసుకొని సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి క్రమంగా బీటలు వారుతున్నాయి. కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిజేపి ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమాన్ని అంతమొందించేందుకు కంకణం కట్టుకుంది.కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండేళ్లలో మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామన్నారు.ఆపరేషన్ కాగార్ లో భాగంగా మావోయిస్టు ఉద్యమంపై ఉక్కుపాదం మోపుతుంది.వరస ఎన్ కౌంటర్లతో దండకారణ్యంలో దద్దరిల్లుతుంది.తాజా బీజాపూర్ జిల్లా కొంటా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బందర్ పధర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో మావోయిస్టులు అలజడి ఉందని నిఘా వర్గాల సమాచారం మేరకు బస్తర్ ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ అదేశాలతో డిఆర్జి సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపటాయి.ఈ క్రమంలో మావోయిస్టు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ముగ్గరు మహిళా మావోయిస్టులు ఉన్నారు.వీరందరూ కొంటా కిస్టారం ఏరియా కమిటీ కి చెందిన సభ్యులుగా పోలీసులు గుర్తించారు.మృతుల విరాలు బెజ్జి పోలీస్ స్టేషన్‌లోని బందర్ >>2

## మహారాష్ట్ర, జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 22:** హోరాహోరీ ప్రచారం మధ్యజరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్‌లో విజేతలెవరన్నది శనివారం తేలిపోనున్నది. మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాలు, జార్కండ్‌లోని 81 నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసి శనివారం ఓట్లలెక్కింపు జరగనున్నది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అవుతున్న ఓట్లలెక్కింపుకోసం ఎన్నికల అధికారులు అటు మహారాష్ట్రలోను ఇటు జార్ఖండ్‌లోనూ విస్తృత ఏర్పాట్లుచేసారు. ఎన్డీయే కూటమి, ఇటు ఎంవిఎ కూటమికి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలిచాయి. జెఎంఎం రాష్ట్రీయ జనతాదళ్ కాంగ్రెస్ పార్టీల కూటమితో పోటీ చేసిన జార్ఖండ్‌లో సోరెన్ >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

### సభలో కాగ్ నివేదిక విడుదల



**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** కాగ్ నివేదికలోని కీలకంశాలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.ఈ అంశంపై ఏపీ అసెంబ్లీలోను ప్రస్తావనకు వచ్చింది. సభ్యులందరికి ఆర్దిక శాఖ కాగ్ నివేదిక పత్రాలను అందజేసింది.2022-2023తో ముగిసిన ఆర్ధిక సంవత్సరానికి ఆర్ధిక అంశాలు, బడ్జెట్ నిర్వహణ, పద్దులపై కాగ్ నివేదిక తెలిపింది. 2022- 23 ఆర్దిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయన్న కాగ్ స్పష్టం చేసింది. ఇదే సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 26.45 శాతం మేర పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ లోటు 2022తో పోలిస్తే రూ.8611 నుంచి రూ.43,487 కోట్లతో 405.02 శాతం పెరిగిందని కాగ్ వెల్లడించింది. తప్పనిసరి వ్యయం రూ.15,451 కోట్లు, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.14,208 కోట్లు, రూ 8315 కోట్ల సబ్సిడీలు పెరగటం రెవెన్యూ లోటు భారీగా పెరగడానికి ప్రధాన కారణం అని కాగ్ తెలిపింది. 2021-22తో పోలిస్తే ద్రవ్య లోటు రూ.25,013 నుంచి 109 శాతం పెరిగి రూ.52,508 కోట్లుకు చేరిందని కాగ్ వెల్లడించింది. రాబడివ్యయాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు కాగ్ గుర్తించింది. రాబడికి మించి చేసిన ఖర్చుల కా రణంగా రెవెన్యూ లోటు బారీగా పెరిగిందని తెలిపింది. 2022 23 ఏడాదికి మూలధన వ్యయం కింద >>2

MARUTI SUZUKI
NEXA
STEP UP IN LIFE WITH THE GRAND VITARA DOMINION EDITION.
ENJOY SPECIAL SUV EXCHANGE BENEFITS & MORE.




DOMINION EDITION
GET ACCESSORY PACKAGE OF UP TO ₹52 699#
GRAND VITARA

GRAND CONSUMER OFFERS UP TO ₹20 000#
GRAND MARUTI SUZUKI SMART FINANCE OFFER
GRAND EXCHANGE BONUS UP TO ₹85 000#
PER LAKH EMI STARTING FROM ₹1 475#

Know more about The Grand Vitara | Scan to chat on WhatsApp

VIJAYWADA: NEXA VIJAYAWADA EAST (SANTOSH AUTOMOTORS PVT LTD PH: 9246559777), NEXA MG ROAD (PARAMSHIVA MOTORS PH: 08062216763), NEXA RING ROAD (VARUN MOTORS PH: 08062216729), NELLORE: NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 08062511249), BHIMAVARAM: NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 08062511081), GUNTUR: NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 08062512593), ONGOLE: NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 08062512629).

Contact us at 1800-200-[6392], 1800-102-[NEXA] and visit www.nexaexperience.com to book online.

3 years 100 000 km WARRANTY* EXTENDABLE UPTO 6 YEARS

T&C apply. Creative visualization. For details on functioning of safety features, including airbags, kindly refer to owner's manual. #All offers brought to you by NEXA dealers only. Offers may vary subject to the model and variant purchased and shall be applicable till stock lasts. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect.*3 years or 100 000 km whichever is earlier.




శుక్రవారం గుజరాత్ అసెంబ్లీలో లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# 3 వారాల్లో 50 లక్షల సిలిండర్ల పంపిణి

>> దీపం2.0పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం2 పథకం ద్వారా లబ్ధిపొందిన వారి సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ, కృష్ణలంకలోని కోత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య తదితరులు పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. గ్యాస్ స్టవ్‌పై టీ కాచి, రుచి చూశారు. మాలాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే.. ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతున్నామని చెబుతూ ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 55 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని. దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లల్లో సంతోషం నింపే విధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం2 పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో లాంఛనంగా ప్రారంభించారని.. పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద కార్యక్రమానికి సంబంధించి ఇప్పటివరకు కేవలం 521 ఫిర్యాదులు మాత్రమే అందడం కార్యక్రమం అమల్లో పారదర్శకత, నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆనాడు దీపం పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్ముందు కూడా విజయవంతంగా అమలుచేసేందుకు కూటమి నేతలు పరస్పర సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో ఎ.పాపారావు, తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# వెల్దీ,హెల్దీ,హ్యాపీ ఎపి

>> ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం, బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది.1999లో విజన్ -2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎనానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలని. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్య వచ్చి వందేళ్ల అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర -2047నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు అని చంద్రబాబు అన్నారు. అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో గరంగరంగా జరిగింది. అసత్యాలను జగన్ పదేపదే చెప్పి ప్రజలను మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని విమర్శలు చేశారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళ్ల నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సీఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సీఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎన్డీయే కూటమి ప్రజలు గెలవాలనే ఎన్నికలకు వెళ్లిందన్నారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారని తెలిపారు. అందుకే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గతంలోనే విజన్ 2020 అని తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తు చేశారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామని చెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తన అవినీతి ఖ్యాతిని జగన్ విశ్వవిఖ్యాతం చేసుకున్నారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రూ.60వేల కోట్లు దోచుకొని జగన్ ఈడీ కేసుల్లో ఉన్నారన్నారు. 12 ఏళ్లుగా కేసును నడుపుకొంటూ వెళ్తున్నారని చెప్పారు. వాటిని ఎలా పొడిగించాలో తెలిసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. అటువంటి వ్యక్తికి రూ.1750 కోట్లు లంచం తీసుకోవడం ఓ లెక్కా అని ఎద్దేవా చేశారు. ఓ తెలుగు వాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును అక్రమంగా అదానీకి కట్టబెట్టారు. జగన్ చేసిన నేరాలు, అక్రమాలపై విచారణ చేయాలని కోరుతున్నాం అని బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ 15 ఏళ్ల క్రితమే రూ.లక్ష కోట్లు సంపాదించారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించాడు. ఇప్పుడు ఆయన సంపాదన ఎంతుందో తెలియదన్నారు. ప్రజాధనం దోపిడీ కోసం అంగళ్ల పెట్టాడని ఎద్దేవా చేశారు. జగన్‌ను సభకు పిలిపించి అక్రమాలపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.



శుక్రవారం హైదరాబాద్‌లో లోక్‌మంథన్ కార్యక్రమాన్ని జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు

# పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా: మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శాసనసభలో రాష్ట్రంలో పర్యాటక విధానం,అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విస్తారమైన సాంస్కృతిక వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకొని, పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధిని, ఉపాధి కల్పనను, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా 2024-2029 నూతన ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ ప్రవేశపెట్టడం జరిగింది.ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలని, ఏ ఒక్క పర్యాటక రంగానికి సంబంధించిన కార్యక్రమాలకు పరిమితం కాకుండా అధ్యాత్మిక, కోస్తాతీర పర్యావరణం, అడ్వెంచర్, వెల్ నెస్ ఎక్స్ పీరియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని వాటి ద్వారా ఒక వైపు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ మరోవైపు స్థానిక జనసమూహాలను బలోపేతం చేయాలన్న విజన్ తో పర్యాటక పాలసీని రూపొందించాం. విజన్ ఎలిమెంట్స్ పరిశీలిస్తే.. ముఖ్యంగా ఆలోచించేది భారతదేశం, ప్రపంచ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నాం. 20 శాతం పైబడి గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ ను కంట్రిబ్యూట్ చేయాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా 20 శాతం పైబడి ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ లో కల్పించాలని ఆలోచన చేస్తున్నాం. దీర్ఘకాలికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందాలి తద్వారా బాధ్యతాయుతమైన పర్యాటకాన్ని తయారు చేయాలి, సుస్థిరమైన అభివృద్ధిని సాధించాలన్నది ప్రభుత్వ ధ్యేయం. అన్ని రకాలుగా ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ను ఏర్పాటు చేసి తద్వారా కనెక్టివిటీ పెంపొందించాలన్నది ఆలోచన చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, సాంస్కృతిక వైభవాన్ని కొనసాగించే విధంగా, సుస్థిరమైన అభివృద్ధి సాధించే విధంగా పర్యాటకాన్ని తయారు చేయాలన్న ఉద్దేశంతో టూరిజం పాలసీని తయారు చేయడం జరిగింది.ప్రస్తుతం 4.6 శాతం ఉన్న జీవీఏను 28 శాతానికి పెంచాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా కలుగుతున్న12 శాతం ఉపాధిని 15 శాతానికి పెంచాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. విదేశాల నుండి భారతదేశానికి విదేశీ పర్యాటకులు అత్యధికంగా వచ్చే టాప్ 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఒకటిగా తయారుచేయాలన్న ఆలోచన చేస్తున్నాం. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును 1,700 నుండి 25,000 ఖర్చు చేసే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. ఒక పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మొత్తం హోటళ్లలో ఉన్న రూమ్ ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచాలని ఆలోచిస్తున్నాం. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ విధానంలో ముందుకు వెళ్తూ తద్వారా వచ్చే పెట్టుబడులను రూ.25000 కోట్ల వరకు పెంపొందించాలని ఆలోచిస్తున్నాం. ఇందులో వ్యూహాత్మకమైన ఫిల్లర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో డైవర్సిఫికేషన్ అండ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ ప్రధానమైనవి. ఏపీలో 90 శాతం టెంపుల్ టూరిజం మీదే ఆధారపడి ఉంది.

# 'చేతులు కలిపిన' పవన్, బొత్స!

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారెక్కేందుకు వస్తుండగా అది చూసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఎదురుగా వెళ్లి పవన్ని పలకరించేదుకు ప్రయత్నించారు.

ఆ సమయంలో వైఎస్సార్సీపీ నేతలు పెద్దిరెడ్డి, ఇతర ఎమ్మెల్సీలు పక్కకు వెళ్లిపోయారు. పవన్ కల్యాణ్‌కు బొత్స సత్యానారాయణ నమస్కారం పెట్టారు. బొత్స స్పందనను చూసిన పవన్ కల్యాణ్ ఆయనకు ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు. బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి నమస్కారం పెట్టారు. జరుగుతున్న పరిణామాల్ని దూరం నుంచి చూస్తూ వైఎస్సార్సీపీ నేతలు అయోమయంలో పడ్డారు. వాళ్లిద్దరినీ చూసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖం తిప్పుకుని వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ వీడియో ట్రెండ్ అవుతోంది.

ఇది చూసిన నెటిజన్లు బొత్స వైఎస్సార్సీపీని వీడి జనసేనలో చేరుతున్నారని ప్రచారం చేస్తున్నారు.

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> రూ.7244 కోట్లు మాత్రమే వ్యయం చేశారని వివరించింది. ్లని కాగ్ పేర్కొంది. సబ్సిడీల్లో 88 శాతం మేర విద్యుత్ రాయితీలే ఉన్నాయని కాగ్ పేర్కొంది.. 2023 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 1.28 లక్షల కోట్ల బడ్జెట్ లో చూపని రుణాలు తీసుకున్నట్టు వెల్లడించింది. కన్సాలిడేటెడ్ ఫండ్ కు ఇది జమ కాకపోయినా బడ్జెట్ ద్వారానే తిరిగి చెల్లించేలా నిర్ణయాలు తీసుకున్నట్టు స్పష్టం చేసింది. వివిధ కార్పొరేషన్ల నుంచి రూ. 20,872 కోట్ల రుణాల కోసం ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని కాగ్ తెలిపింది. హామీలపై ప్రభుత్వానికి కమిషన్ గా రూ.2015 కోట్లు రావాల్సి ఉన్నా అదేమీ వసూలు కాలేదని తెలిపింది. జీఎస్ డీపీలో ప్రభుత్వ రుణం 27.05 శాతానికి పెరిగిందని నివేదికలో కాగ్ పేర్కొంది.. సమీప భవిష్యత్ లో ఇది రుణస్థిరీకరణ సాధ్యం కాదని సూచిస్తున్నట్టు కాగ్ వెల్లడించింది. బడ్జెటేతర రుణాలతో కలిపి ప్రభుత్వం అప్పు జీఎస్డీపీలో 41.89 శాతంగా ఉందని కాగ్ స్పష్టం చేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర భారాన్నిసూచిస్తోందని వెల్లడించింది. తొలిసారి శాసనసభలో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం (సీఎఫ్ఎంఎస్)పై కాగ్ నివేదికను ఇచ్చింది. 2018 నుంచి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్టు స్పష్టం చేసింది. 2019 2021 మధ్య కాలానికి గానూ సీఎఫ్ఎంఎస్ నిర్వహణపై కాగ్ నివేదిక రూపొందించింది. సీఎఫ్ఎంఎస్ భద్రతా వ్యవస్థ, సమాచార గోప్యతపై రాష్ట్ర ఆర్థిక శాఖ, సీఎఫ్ఎంఎస్‌ను నిర్వహించే ఏపీ సీఎఫ్ఎస్ఎస్ సంస్థ కాగ్ కు ఎలాంటి పత్రాలు సమర్పించలేదని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ భద్రతపై ఆడిట్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కాగ్ నివేదికలో వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ ద్వారా చేసే బిల్లుల చెల్లింపుల్లో నకిలీలను పరిశీలించే ఏర్పాటు లేకపోవటం వల్ల అధిక చెల్లింపులు జరిగాయని కాగ్ తెలిపింది. 2018 నుంచి 2021 వరకూ 1,41,917 బిల్లుల కు సంబంధించి 968 కోట్ల రూపాయల అధిక చెల్లింపులు జరిగాయని పేర్కొంది. ఇది బలహీనమైన ప్రాసెసింగ్ నియంత్రణను బయటపెట్టిందని స్పష్టం చేసింది. అధికంగా చేసిన చెల్లింపులను తిరిగి వసూలు చేయాల్సిందిగా సిఫార్సు చేసినట్టు కాగ్ తెలిపింది.

2018 ఏప్రిల్ నుంచి 2021 సెప్టెంబరు మధ్య 193 ఖజానా అధికారుల పరిధిలో 218 కోట్ల రూపాయలు అధికంగా పెన్షన్ సొమ్ము డ్రా చేసినట్టు కాగ్ వెల్లడించింది. దీనికి కారణమైన అధికారులపై చర్యలకు సిఫార్సు చేసింది. ఆర్థిక శాఖలోని రుణ నిర్వహణా విభాగం ప్రమేయం లేకుండానే 1.44 లక్షల పీడీ ఖాతాలను సృష్టించినట్టు వెల్లడించింది. 2019 మార్చి నుంచి 2021 మార్చి వరకూ పీడీ ఖాతాల్లోని 71,568 కోట్లు మురిగిపోయాయని తేల్చింది. బిల్లులు ఆమోదించి, రద్దు చేసే విధానాలు సహేతుకంగా లేవని కాగ్ తెలిపింది. నిధులు ఉన్నా పేమెంట్ గేట్ వే వద్ద బిల్లులు నిలిపివేయటం పారదర్శకత లోపాన్ని సూచిస్తోందని పేర్కొంది. ఆర్థిక నిబంధనల ఉల్లంఘన కారణంగా సీఎఫ్ఎంఎస్ ప్రధాన లక్ష్యమైన పారదర్శకతను ఇది నీరుగార్చిందని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థలో లోపభూయిష్ట ప్రక్రియల కారణంగా ఇది ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణలో అనుకున్న ఫలితాలను అందించటంలో విఫలమైందని పేర్కొంది. కాగ్ నివేదికను వెల్లడించిన అనంతరం శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసినట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. దీంతో ఈ నెల 11వదీదీ నుంచి జరుగుతున్న 16వ శాసనసభ రెండవ సమావేశాలు ముగిసాయి.

# బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> పదర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు వివరాలను ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా కిరణ్ చవాన్ వెల్లడించారు.

మృతిచెందిన వారిలో దుధి మాసా ( డివిసిఎం ) సభ్యుడు మాద్వి మాసా ( డివిసిఎం ) సభ్యుడు డోరో కోసి ( ఏరియా కమిటీ సభ్యుడు ) కుంజమ్ బమన్ కాటం కోస ( పిఎల్ జిఏ 8 వ బెటాలియన్ సభ్యుడు ) దుధి హంగీ ( దూధి మాసా భార్య) గుర్తించారు.మరో నలుగురు మావోయిస్టు మృత దేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతరం ఆప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు ఒక ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ తో పాటు భారీగా ఆయుధాలు మందుగుండి సామాగ్రి లభ్యమైనట్లు తెలిపారు.

# మహారాష్ట్ర,జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

>>మళ్లీ పాలనపగ్గాలు చేపడతారని చెపుతుంటే ఎన్డీయే కూటమిదే ఈసారి జార్ఖండ్ పగ్గాలని బిజెపినేతలు ఢంకా బజాయిస్తున్నారు. అందరి కళ్లు ఇపుడు వాయనాడు లోక్‌సభ స్థానానికి జరిగిన పోలింగ్‌పైనే ఉన్నాయి. ఈస్థానంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీచేయడంతో ఇపుడు ఆమె ఫలితాలపైనే ఎంతో ఉత్కంఠగా నియోజకవర్గప్రజలే కాదు ఇక దేశం మొత్తం ఆసక్తితోచూస్తోంది. ఇక మహారాష్ట్రలో ఎన్నికలు ఈసారి రాజకీయ పార్టీల్లో చీలిక వర్గాలమధ్య జరుగుతున్న పోటీగానే చెప్పవచ్చు. మహామహులందరూ ఈ పోటీలో ఉన్నారు. సీఎం పీఠంపై ఎవరికి వారు తమకే ఖాయం అని చెప్పుకుంటున్నా ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనన్న గుబులు అందరిలోనూ నెలకొంది. ముఖ్యంగా అటు ఎన్సీపీ చీలిక వర్గాలు, ఇటు శివసేన చీలిక వర్గాల్లోనే ఈ ఆదుర్దా ఎక్కువ కనిపిస్తోంది. అదేవిధంగా హర్యానా ఓటమినుంచి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి మహారాష్ట్రలోను, అటు జార్ఖండ్‌కూటమితోను అధికారంలోకి రావాలని గట్టి పట్టుదలతో ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 23-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.58
మఖ రా.7.26
వర్జ్యం : తె.4.23-6.10
2) ఉ.6.18-8.03
దు.ఉ.6.25-7.58
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రుణాలు చేస్తారు. అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై అధిగమిస్తారు. రుణబాధలు తప్పవు. ఆధ్యాత్మిక చింతన.

**కర్కాటకం :** కొత్త మిత్రుల కలయిక. ఆర్థిక లాభాలు పొందుతారు. విలాస వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. కుటుంబ సమస్యలు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి ఆసక్తికరమైన వార్తలు అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** అనారోగ్య సూచనలు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు. దైవదర్శనాలు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప అనారోగ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 179523
2nd Prize Rs.7000/- 29340
3rd Prize Rs.3500/-
04815 07996 10265 10922 31396
41398 42480 60412 61263 90429
4th Prize Rs.200/-
0073 0167 0619 2367 3561
3787 4443 4760 6874 7751
5th Prize Rs.100/-
0520 1559 1744 4197 6922
7121 8127 8690 8746 9405
6th Prize Rs.50/-
0014 1592 3283 5048 6126 8812
0054 1863 3286 5110 6256 8816
0112 1985 3341 5225 6353 9068
0129 2087 3458 5318 6579 9098
0268 2148 3724 5473 6613 9193
0273 2259 3891 5507 6876 9194
0378 2302 3945 5562 7161 9245
0415 2503 3997 5594 7329 9429
0531 2532 4031 5615 7414 9482
0626 2542 4256 5619 7431 9519
0776 2561 4287 5774 7795 9537
0789 2717 4389 5850 8429 9556
0891 2839 4426 5918 8498 9750
0998 2875 4482 5925 8501 9812
1223 2915 4515 5926 8507 9859
1341 2918 4710 6102 8617
1412 3096 4911 6105 8708

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 038524
2nd Prize Rs.7000/- 00471
3rd Prize Rs.3500/-
28032 28754 56435 59468 62234
64956 68398 80887 89736 97384
4th Prize Rs.200/-
0193 0617 0685 3344 4091
6620 7479 7499 7631 9659
5th Prize Rs.100/-
1334 2252 4332 4597 5402
6652 8070 8307 8679 9898
6th Prize Rs.50/-
0026 1937 4397 5193 6826 8494
0056 1967 4454 5213 6851 8563
0204 2140 4524 5341 6883 8793
0215 2198 4553 5388 7074 8809
0526 2413 4556 5583 7093 8984
0699 2472 4559 5670 7176 9014
0789 2585 4688 5851 7207 9037
0880 2914 4721 6015 7212 9187
1101 2934 4723 6036 7214 9191
1221 3034 4729 6194 7576 9381
1276 3338 4865 6206 7630 9496
1318 3468 4873 6247 7662 9685
1367 3496 4958 6259 7718 9784
1619 3559 4985 6358 7767 9922
1660 3617 4996 6482 8150 9979
1783 3620 5069 6529 8245
1926 4040 5076 6778 8391

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 749989
2nd Prize Rs.7000/- 45245
3rd Prize Rs.3500/-
08521 08529 10820 24063 30544
38220 47950 61765 85143 98933
4th Prize Rs.200/-
1529 1686 1818 2341 4173
4375 5647 5711 5737 6727
5th Prize Rs.100/-
0014 0699 2625 4027 6373
6851 6916 7242 8241 9432
6th Prize Rs.50/-
0395 2147 3629 5608 7089 8864
0425 2159 3767 5620 7213 9082
0505 2348 3841 5684 7399 9106
0524 2547 3858 5834 7631 9302
0954 2578 4064 5920 7689 9422
1040 2873 4126 5963 7713 9489
1159 2879 4141 6036 7881 9531
1218 2887 4245 6088 7914 9697
1333 2903 4423 6121 7991 9738
1460 2994 4450 6151 8063 9761
1565 3181 4700 6378 8193 9762
1623 3250 5029 6460 8507 9764
1661 3432 5075 6578 8538 9845
1874 3481 5188 6606 8569 9863
1906 3496 5358 6852 8648 9923
2040 3527 5406 6873 8673
2112 3561 5434 7068 8791

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 276600
2nd Prize Rs.7000/- 93278
3rd Prize Rs.3500/-
04689 09473 30318 60073 62297
68884 72193 88864 97292 98990
4th Prize Rs.200/-
0460 0920 1502 5805 6906
7626 8144 8388 9420 9641
5th Prize Rs.100/-
1474 1585 1889 2915 3440
5205 5386 5426 5900 6051
6th Prize Rs.50/-
0017 1202 2603 4535 5979 8599
0039 1252 2626 4558 5984 8673
0121 1309 2838 4765 6423 8743
0226 1405 2854 4793 6554 8803
0231 1519 3053 4806 6733 8916
0256 1551 3317 4959 6945 8957
0294 1620 3372 5036 7190 9156
0317 1622 3409 5052 7244 9225
0511 1710 3447 5105 7294 9229
0611 1745 3498 5132 7500 9467
0782 1776 3512 5133 7930 9590
0843 1888 3561 5147 8019 9711
0942 1929 3586 5343 8060 9717
1025 1966 3631 5581 8229 9791
1028 1973 3738 5874 8241 9974
1103 1996 3848 5896 8288
1196 2131 4321 5935 8560

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 788866
2nd Prize Rs.7000/- 22961
3rd Prize Rs.3500/-
00387 09889 16661 28267 41964
51657 52321 62149 70260 94338
4th Prize Rs.200/-
0437 3000 3504 4168 4365
4942 5066 5725 8239 9759
5th Prize Rs.100/-
0064 0690 2845 2924 3151
5193 5531 5834 6722 6822
6th Prize Rs.50/-
0022 1462 3247 4965 6033 7778
0032 1547 3303 5054 6068 7977
0161 1792 3362 5093 6092 8175
0465 1839 3404 5124 6409 8373
0626 1851 3471 5161 6419 8425
0737 1937 3571 5164 6478 8628
0758 2104 3653 5184 6520 8662
0792 2138 3780 5198 6589 8871
0808 2268 4096 5236 6766 8977
0834 2334 4281 5284 7006 9040
0844 2372 4309 5360 7025 9105
0879 2389 4467 5450 7090 9211
1103 2545 4553 5745 7198 9398
1158 2802 4568 5906 7271 9719
1201 2898 4772 5981 7291 9790
1355 3134 4836 5984 7458
1451 3146 4964 6001 7751

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 428391
2nd Prize Rs.7000/- 72164
3rd Prize Rs.3500/-
14904 31209 31511 34016 39920
48690 60833 71906 76140 94607
4th Prize Rs.200/-
0716 1349 3479 4059 4610
5461 6709 8046 8398 9669
5th Prize Rs.100/-
1052 2810 3448 4919 5750
6408 6688 8616 8710 9431
6th Prize Rs.50/-
0285 2115 3812 5321 7007 9142
0321 2191 3816 5465 7025 9170
0337 2249 3990 5473 7026 9182
0370 2276 4077 5668 7200 9205
0502 2306 4084 5731 7314 9368
0718 2307 4154 5773 7428 9420
0793 2362 4333 5836 7620 9498
0869 2611 4351 5982 7749 9535
0989 2820 4411 5989 7852 9556
1046 2865 4590 6002 8127 9601
1137 2923 4761 6335 8212 9615
1256 2955 4804 6353 8624 9621
1386 3046 4928 6459 8723 9713
1475 3348 5068 6674 8748 9732
1910 3458 5133 6693 8888 9838
1979 3599 5158 6960 8961
2074 3682 5240 7001 9119

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 899870
2nd Prize Rs.7000/- 28465
3rd Prize Rs.3500/-
05320 05532 21091 28864 29029
55967 63568 71741 75303 97518
4th Prize Rs.200/-
0223 0380 1413 1481 4680
5353 7495 9192 9530 9959
5th Prize Rs.100/-
0481 0713 3532 3606 5181
6594 7219 7978 8511 9821
6th Prize Rs.50/-
0036 1410 2910 4564 6238 8367
0125 1573 2949 4660 6285 8485
0163 1690 3003 4811 6323 8496
0185 1906 3028 4958 6390 8508
0265 1928 3058 5197 6464 8541
0352 2048 3308 5205 6551 8660
0547 2113 3378 5350 6651 9036
0714 2178 3398 5463 7080 9125
0760 2211 3533 5674 7285 9458
0916 2276 3688 5722 7632 9495
0987 2285 3703 5817 7795 9561
1053 2384 3780 5832 7876 9686
1097 2396 3817 6054 7954 9740
1206 2487 4043 6105 8025 9855
1237 2497 4386 6163 8034 9909
1253 2683 4484 6164 8145
1297 2730 4548 6227 8173

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 936231
2nd Prize Rs.7000/- 65407
3rd Prize Rs.3500/-
13436 21321 32621 39043 57354
57787 74705 88724 91073 92942
4th Prize Rs.200/-
0162 0472 0912 4132 4408
4613 5173 8483 9372 9984
5th Prize Rs.100/-
1379 1630 1951 2212 2799
6212 6584 6871 7372 9822
6th Prize Rs.50/-
0201 1977 3626 5767 7254 8977
0305 2186 3694 5788 7275 8983
0407 2327 3840 5909 7355 9027
0560 2369 4160 6126 7405 9033
0784 2530 4419 6150 7504 9055
0872 2565 4544 6185 7734 9099
0959 2678 4789 6201 7756 9136
1015 2813 4804 6204 7797 9137
1054 2822 5042 6354 7817 9170
1063 2853 5045 6355 7958 9178
1067 2866 5088 6379 8099 9269
1561 3051 5297 6425 8158 9329
1594 3128 5347 6765 8369 9473
1737 3226 5703 6842 8521 9609
1797 3368 5712 7083 8807 9963
1969 3373 5737 7140 8869
1974 3467 5766 7179 8964

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 174321
2nd Prize Rs.7000/- 57118
3rd Prize Rs.3500/-
02183 05674 13847 16662 26531
39464 61788 65110 70940 89884
4th Prize Rs.200/-
0120 0548 0665 1088 1476
2658 3523 6201 6980 9456
5th Prize Rs.100/-
0127 1423 1489 2430 2537
3406 4205 6016 8650 9742
6th Prize Rs.50/-
0190 1527 2683 5151 6735 8369
0200 1597 2855 5160 6739 8463
0495 1753 2876 5228 6817 8894
0586 1836 3369 5265 7071 8905
0688 1910 3508 5380 7198 8952
0752 1932 3525 5618 7212 9010
0780 2021 3700 5634 7309 9136
0784 2128 3940 5788 7323 9372
0820 2163 4261 5890 7332 9457
0942 2185 4266 6048 7381 9535
0943 2244 4269 6129 7459 9545
0971 2280 4368 6240 7793 9592
1042 2464 4389 6268 8015 9822
1247 2498 4499 6353 8037 9878
1393 2604 4858 6403 8285 9991
1494 2637 4901 6524 8324
1495 2654 5017 6690 8326

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 746470
2nd Prize Rs.7000/- 35153
3rd Prize Rs.3500/-
13229 16215 29651 33447 41170
45469 49892 64301 64841 85714
4th Prize Rs.200/-
1707 2068 3357 3530 4906
5184 5554 6299 7828 8023
5th Prize Rs.100/-
1606 2352 4506 5441 5660
6875 6888 8154 9456 9737
6th Prize Rs.50/-
0221 2161 3744 6155 7112 8807
0359 2335 3785 6182 7113 8873
0432 2343 4029 6346 7235 8958
0541 2391 4115 6464 7391 9459
1161 2512 4338 6466 7441 9479
1325 2703 4385 6546 7461 9506
1327 2783 4657 6577 8004 9507
1556 2815 4815 6661 8056 9524
1608 2963 4985 6714 8103 9636
1665 2968 5066 6807 8288 9705
1714 3001 5186 6850 8320 9747
1715 3414 5625 6961 8394 9820
1721 3425 5662 6963 8419 9853
1730 3430 5762 6991 8488 9942
2017 3528 5918 6992 8592 9983
2032 3603 5936 7082 8699
2118 3727 5955 7093 8754

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 241666
2nd Prize Rs.7000/- 63405
3rd Prize Rs.3500/-
17336 17903 28841 39823 41388
52307 52915 74929 85618 96844
4th Prize Rs.200/-
0996 1208 1339 1614 1655
2383 2482 5057 7669 8441
5th Prize Rs.100/-
0078 1466 2824 3391 4819
7151 8143 8248 9073 9360
6th Prize Rs.50/-
0155 1836 3149 5243 6556 8639
0232 1868 3239 5264 6600 8707
0320 1991 3321 5327 6736 8722
0344 1992 3466 5442 6802 8920
0393 1996 3775 5480 6904 9124
0394 2029 4017 5523 7193 9133
0403 2036 4047 5556 7303 9173
0523 2064 4084 5574 7457 9184
0765 2141 4105 5705 7494 9410
0858 2196 4292 5841 7745 9452
0914 2211 4305 5849 7795 9589
1083 2358 4371 5876 8177 9656
1209 2554 4515 5891 8184 9782
1220 2658 4527 6123 8279 9845
1303 2731 4625 6246 8517 9950
1472 2807 4754 6278 8592
1604 2964 4973 6457 8597

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 262318
2nd Prize Rs.7000/- 49801
3rd Prize Rs.3500/-
16772 27611 27959 38538 49395
51514 62659 73784 84806 95442
4th Prize Rs.200/-
0127 2615 2783 3252 3552
5510 7354 8589 8828 8878
5th Prize Rs.100/-
1477 2226 2623 3098 3666
4916 5345 6184 7378 8675
6th Prize Rs.50/-
0076 1975 3100 5288 6977 9124
0214 1992 3176 5294 6981 9233
0225 2276 3311 5407 7052 9314
0294 2384 3461 5646 7260 9320
0476 2389 3470 5973 7328 9337
0495 2395 3476 6091 7357 9420
0540 2398 3647 6098 7561 9463
0781 2474 3821 6107 7677 9640
0867 2589 3975 6198 7738 9708
1033 2773 4376 6474 7985 9759
1050 2781 4432 6568 8078 9760
1263 2803 4542 6625 8122 9790
1377 2843 4857 6784 8140 9897
1380 2847 4912 6819 8375 9924
1520 2922 4999 6832 8588 9986
1661 2988 5197 6833 8669
1826 3095 5239 6878 9102



### ఇక ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ..

# కబ్జాదారులకు ఖబడ్దార్

## మంత్రి అనగాని సత్యప్రసాద్

### - భూ దురాక్రమణ చట్టాన్ని ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:**భూదురాక్రమణ బిల్లు 2024ను శుక్రవారం నాడు శాసనమండలి ఆమోదించింది. గురువారం నాడే ఈ బిల్లును శాసనసభ కూడా ఆమోదించింది. దీంతో త్వరలోనే రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఈ బిల్లును శాసనమండలిలో ప్రవేశపెడుతూ ఇక ప్రజల ఆస్తుకు పూర్తి రక్షణ లభిస్తుందని రాష్ట్ర రెవిన్యే రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఏపీలో భూదురాక్రమణ తీవ్రమైన సమస్యగా మారిందని దీంతో భూ యజమానులు చాలా కష్టనష్టాలు పాలవుతున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇక నుండి భూ కబ్జాలు చేయాలంటే భూదురాక్రమణదారులు భయపడిపోతారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు, కబ్జా చేయటమే దినచర్యగా మార్చుకునిరాష్ట్రంలో వేలాది ఎకరాలు కబ్జాలు చేశారన్నారు. నకిలీ పత్రాలతో బెదిరింపులు, భూదురాక్రమణలు, వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, దాడులు, బలవంతపు రిజిస్ట్రేషన్ వంటి అక్రమాలను ఈ చట్టం అరికట్టనుందన్నారు. ప్రజలు చెమటోడ్చి సంపాదించుకున్న ఆస్తికి ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ చట్టం అటు పట్టణ ప్రాంతాలతోపాటు ఇటు గ్రామీణ ప్రాంతాలకు కూడా వర్తిస్తుందని, అంటే రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని చెప్పారు. ఈ చట్టం కింద నేరం నిరూపించబడితే 10 నుండి 14 ఏళ్ల పాటు జైలు శిక్ష తో పాటు కబ్జా చేసిన భూమి యొక్క మార్కెట్ విలువకు సమానంగా అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు. భూమిని దురక్రామణ చేయాలని ప్రయత్నించినా కానీ, భూ దురాక్రామణ చేసే వారికి ఆర్థిక సహాయం చేసినా కానీ నేరంగా పరిగణిస్తారని చెప్పారు. భూదురాక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

భూదురాక్రమణ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. భూదురాక్రమణ కేసులను విచారణ ప్రారంభమైన ఆరునెలల్లోగా పరిష్కరిస్తామని మంత్రి అనగాని తెలిపారు.

గుజరాత్ చట్టం తరహాలోనే కఠిన శిక్షలను పొందుపరుస్తూ ఈ చట్టాన్ని రూపొందించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## ప్రభుత్వం ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పిఎసి చైర్మన్‌ను ఇవ్వడం లేదు

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త :** ఇప్పటివరకు ప్రతిపక్షానికి పిఏసి చైర్మన్ ఇచ్చారు.ఈ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా తీర్మానించింది.ఇది సరికాదని పెద్దిరెడ్డి విమరి ్శంచారు.ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు అనేకసార్లు పిఏసి చైర్మన్ ఇచ్చారు.పార్లమెంట్‌లో సైతం ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు పిఏసి చైర్మన్ అనేక పర్యాయాలు ఇచ్చారు.పబ్లిక్ అకౌంట్ ్స కమిటి ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతుంది.అందుకు ఆనవాయితీగా ప్రతిపక్ష ఎమ్మెల్యకు ఇచ్చారు.ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల్లో అన్నింటా ప్రతిపక్షానికే పిఏసి ఇచ్చారు.తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌లో మాత్రమే ప్రతిపక్షానికి పిఏసి లేదు. పార్లమెంట్‌లో అనేక కుంభకోణాలు పిఏసి నే వెలికి తీసింది.2జి స్పెక్ట్రమ్ కుంభకోణం,కోల్‌గేట్ స్కామ్,కామన్‌వెల్త్ గేమ్ ్స కుంభకోణం పిఏసినే బయటపెటి ్టంది. 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షహోదా లేకపోయినా కాంగ్రెస్‌కి పిఏసి చైర్మన్ ఇచ్చారు.మాకు గతంలో 151 మంది ఎమ్మెల్యేలు బలం ఉన్నా టిడిపి ఎమ్మెలే ్య పయావుల కేశవ్ కి పిఏసి చైర్మన్ ఇచ్చాం, సభలో ప్రతిపక్ష హోదా అడిగినా ఇవ్వలేదు. పిఏసి కి ఎన్నికలు నిర్వహించడం దురదృష్టం, అందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం.

# గౌతమ్ అదానీ దేశం, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారు

### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ జగన్‌కు పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైందని షర్మిల తెలిపారు. ఆమె ఈ మేరకు ఏపీ పీసీసీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసారు. అమెరికా ఏజెన్సీలు గౌతమ్ అదానీ, మరికొందరిపై అభియోగాలు చేశాయని అన్నారు. గౌతమ్ అదానీ భారత్‌లో కొన్ని ఒప్పందాలు చేసుకున్నారని, కొన్ని రాష్ట్రాలకు చెందిన సీఎంలకు లంచాలు ఇచ్చినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. రూ.2,100 కోట్లు లంచాలు ఇచ్చినట్లు వెల్లడించారని, అందులో ఏపీ ఉన్నతాధికారికి రూ.1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు పేర్కొన్నారని షర్మిల తెలిపారు. ఆధారాలు ఉన్నందున కేసులు పెట్టినట్లు అమెరికా ఏజెన్సీలు వెల్లడించాయన్నారు. గౌతమ్ అదానీపై విచారణ చేస్తే ఈ విషయం వెల్లడైందని, రూ.1,750 కోట్లు జగన్‌కు లంచం ఇచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. అమెరికా ఏజెన్సీలు బయటపెట్టే వరకు విషయం తెలియలేదన్న షర్మిల, గౌతమ్ అదానీ దేశం పరువు, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారని మండిపడ్డారు. ఒక్క ఒప్పందంలో జగన్‌కు



రూ.1,750 కోట్లు లంచం ముట్టిందని, రాష్ట్ర ప్రజలపై రూ.17,500 కోట్ల భారం పడిందని స్పష్టంచేశారు. ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టడం కాదా అని షర్మిల ప్రశ్నించారు. 20 ఏళ్ల ఒప్పందంతో రాష్ట్ర ప్రజలపై రూ.లక్ష కోట్లు భారం పడుతుందని, ఇతర రాష్ట్రాలకు రూ.1.99కే ఇస్తుంటే ఏపీలో ఎక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇదొక్కటే కాదని అదానీతో చాలా ఒప్పందాలు చేసుకున్నారని వెల్ల డించారు. అదా నీతో ఒప్పం దాల్లో ఎంత లంచం వచ్చి ఉం డాలని ప్రశ్నిం చిన షర్మిల, కృష్ణ పట్నం పోర్టు, డేటా సెంటర్‌కు భూములు కట్టబెట్టారని అన్నారు. బీచ్ శాండ్ మైనింగ్, సబ్ మెరైన్‌లో ఎంత లంచం వచ్చి ఉంటుందని నిలదీశారు.



## వైఎస్సార్సీ హయాంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపు

### డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500కోట్లతో 30 వేల పనులు చేపట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్రాంతి లోపు వీటిని పూర్తి చేస్తామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులుఅడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గతంలో వైకాపా హయాంలో ఉపాధి పథకం నిధుల మళ్లింపు, జాబ్ కార్డుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. సాగు పనులను ఉపాధి హామీకి అనుసంధానపై పరిశీలిస్తామని చెప్పారు. ఉపాధి హామీ కింద కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేయవచ్చన్నారు. శ్మశానాల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవచ్చని పేర్కొన్నారు. గతంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపుపై విచారణ చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు.ఎన్ఆర్ఈజీఎస్ పై సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ అనేది డిమాండ్ ఆధారిత పథకమని తెలిపారు.నైపుణ్యం లేని మ్యానువల్ పనిని చేయడానికి వయోజనులకు 100 రోజులు పనిని కల్పిస్తున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో కొత్తగా పనికోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు 15 రోజుల్లోగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అయిదు కిలోమీటర్లలోపు పనిని కలిపిస్తున్నామని అన్నారు. జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని ఆరోపించారు.అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 5400 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపొండ్‌తో నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం రూ.13వేల కోట్లు దారి మళ్లించిందని. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## రాష్ట్రంలో రైళ్ల నిర్వహణ,వాణిజ్య విభాగం అధికారుల బదలీలు!

**గుంతకల్లు రైల్వే, నవంబరు 22,ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మద్య రైల్వే ఆపరేటింగ్, కమర్షియల్ విభాగాల అధికారులను బదిలీలు చేస్తూ శుక్రవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు కమర్షియల్ విభాగంలో డిసిఎంగా,సీనియర్ స్కేల్ గ్రేడ్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారి జి సోమశేఖర్ నాయుడును విజయవాడ డివిజన్ డిఓఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న యస్ శ్రీకాంత్‌రెడ్డిని గుంతకల్లు డిసిఎంగా నియమించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నివాసి అయిన శ్రీకాంత్రెడ్డి విద్యా భ్యాసం వనపర్తి,నాగర్ కర్నూల్‌లలో జరిగింది.

# తిరుమల సమాచారం

## శుభలేఖ పంపండి.. శ్రీవారి ప్రసాదకానుక అందుకోండి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామికి ప్రతిరోజూ కల్యాణోత్సవం వైఖానస ఆగమోక్తంగా జరిపిస్తారు. అలాంటి విశేషమైన కల్యాణ ఘట్టాన్ని జరిపించుకునే యువతీ యువకులు తమ వివాహశుభ ముహూర్తానికి ముందు గా తమ పెళ్లిశుభలేఖ పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సాక్షాత్తు దేవదేవుడు పాదాలచెంత ఉంచి ఆశీస్సులందించిన ప్రసాదకానుకను పెళ్ళిరోజుకు అందుకునే





వీలుకలుగుతుంది. ఇందుకు వివాహనిశ్చయమైన నెలరోజులకు ముందుగా మొదటి శుభలేఖ స్వామివారికి రిజిష్టర్ పోస్టుపంపాలి. టిటిడికి చేరిన వెంటనే కాబోయే వధూవరులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించిన విశిష్టమైన కానుక యువతీయువకులకు అందుతుంది. ఇందులో వధూవరులు చేతికి కట్టుకోవడానికి కంకణాలు, అక్షతలు(ఇవి పెళ్ళిరోజు తలంబ్రాలలో కలిపేందుకు వీలుగా)వివాహ వైశిష్ట్యాన్ని తెలిపే పుస్తకం, కుంకుమ, మహాప్రసాదం ,పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనాలతో బహుమతి పంపుతారు. పెళ్ళి ఇంట స్వయంగా వేంకటేశ్వరస్వామి వచ్చిన అనుభూతి కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది.మొదటి వివాహశుభలేఖను యువతీయువకులు "ది లార్డ్ వేంకటేశ్వరస్వామి, ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్,కెటిరోడ్డు, తిరుపతి 517501 చిరునామాకు కొరియర్,స్పీడ్‌పోస్టు చేయాలి. శుభలేఖమీద ఉన్న చిరునామాకు స్వామివారి కానుక అందుతుంది. ఇది పూర్తిగా ఉచితం.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### తెలంగాణ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తెలంగాణారాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా ఎంఎల్‌సి రగోతంరెడ్డి తో కలసి శుక్రవారం ఉదయం శ్రీవా రిని దర్శించుకున్నారు. టిటిడి అధికారు లు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో 29 మంది ఏఆర్ డీఎస్పీల బదలీ

**విజయవాడ నవంబర్ 22 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు తీసు కుంది. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తం గా ఏఆర్ డీఎస్పీల ను బదిలీ చేశారు. 29 మంది ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేశారు. ఈ మేం"కు డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీల ఇంత పెద్ద ఎత్తున బదిలీ చేయడం దాదాపు ఈ ప్రభుత్వంలో ఇదే మొదటి సారి.


**NIVARA HOME FINANCE LIMITED** nivara

కార్పొరేట్ కార్యాలయం: నం.22, 23, 24, 25/101/3, 3వ అంతస్తు, BNR కాంప్లెక్స్, శ్రీ రామా లేఅవుట్, J P నగర్, 7వ ఫేజ్, RBI లేఅవుట్ ఎదుట, బెంగళూరు, కర్నాటక-560078.

**స్వాధీనతా ప్రకటన అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది సంతకందారుడు **నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి అయినందున రుణగ్రహీత **శ్రీ విజయ కుమారి కంబంపాటి** మరియు సహ-రుణగ్రహీతలు **రాజు ఎల్లా, బాబీ ప్రణీత్ అమదాలను** నోటీస్‌లో పేర్కొన్న **మొత్తం రూ.6,79,589/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)** 13.08.2024 నాటికి 14.08.2023 నుండి పూర్తి చెల్లింపు వరకు సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేదీ నుండి 60 రోజుల (అరవై రోజులు)లో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ 14వ ఆగస్టు 2024న డిమాండ్ నోటీస్ జారీ చేసారు. రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు 2002 సదరు నిబంధనల యొక్క నిబంధన 9తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ క్రింద వివరింపబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు **13వ రోజు నవంబర్, సంవత్సరం 2024**న స్వాధీనం చేసుకొన్నారని రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలకు ప్రత్యేకంగానూ, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా బకాయి మొత్తం **రూ.6,79,589/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)** 13.08.2024 నాటికి మరియు తేది: 14.08.2023 నుండి పూర్తి చెల్లింపు వరకు సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో మొత్తం ధర, ఛార్జీలు మరియు ఖర్చులతోసహా పూర్తి చెల్లింపు వరకు లోబడి ఉండునని ప్రకటించడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ:** షెడ్యూల్ 'A' ఆస్తి: కృష్ణా జిల్లా-520007, విజయవాడ, పటమట సబ్ రిజిస్టర్, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా RS నం.237, 135 చ.గజాలు లేదా 112.87 చ.మీటర్ల విస్తీర్ణం. తూర్పు: 21 అ' వెడల్పు రోడ్, దక్షిణం: D. కృష్ణారావుకు చెందిన ఆస్తి, పడమర: D. కృష్ణారావుకు చెందిన ఆస్తి, ఉత్తరం: V. శేషారత్నంకు చెందిన ఆస్తి.

ప్రదేశం: విజయవాడ, తేది: 23.11.2024 సం/- అధీకృత అధికారి-నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## టిడిపి, వైఎస్సార్సీని ప్రజలు గమనిస్తున్నారు..

### పోలీసులు వేధించినా ధైర్యంతో నిలిచిన టిడిపి కార్యకర్తలు: మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం శ్రేణుల ధైర్యాన్నీ వైఎస్సార్సీపీ శ్రేణుల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత ఐదేళ్ల తెలుగుదేశం శ్రేణుల్ని పోలీసులు అక్రమ కేసులతో ఎంత వేధించినా కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పెట్టిన అసభ్యకర పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్న నోటీసు ఇస్తున్నా రాజకీయ సన్యాసం అంటూ వైఎస్సార్సీపీ నేతలు పిరికితనం చాటుతున్నారని ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ నాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలదని లోకేశ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని పేర్కొన్నారు. జగన్ తన అభ్యర్థులు కమిటీల ఓటింగ్ కు వస్తు



న్నారా అని ఎమ్మెల్యేలను ఆరా తీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. ఓటింగ్ కు రావాలా వద్దా అనే మీమాంసలో ఎందుకు పడాలన్నారు.ఇక ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లపై ఎమ్మెల్యేలతో లోకేశ్ చర్చించారు. ప్రజలు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించారంటే వారి ఆశలు కూడా ఎక్కువగానే ఉన్నాయనే విషయం మర్చిపోకూడదని స్పష్టం చేశారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతనిస్తూ ఎక్కువ ఓట్లతో మనల్ని ప్రజలు గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి, అలాగే కాని వాటికి గలా కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. స్కూళ్ల సమయం పెంపు పై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు లోకేశ్ దృష్టికి తెచ్చారు. తనకూ ఈ అంశంపై ఫీడ్ బ్యాక్ వచ్చిందన్న మంత్రి పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే దీనిని అమలు చేస్తున్నామని, ఫీడ్ బ్యాక్ తగ్గట్లు నిర్ణయాన్ని మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## భారత ప్రభుత్వం

### ఆయూష్ మంత్రిత్వ శాఖ

GPO కాంప్లెక్స్, B-బ్లాక్
ఆయూష్ భవన్, INA, న్యూఢిల్లీ-110023

No. A.22012/2/2022-E-I తేది: 01.10.2024

**ఉద్యోగ ఖాళీ ప్రకటన**

**విషయం : DGHS అధీనంలోని సమతల ఆయూష్‌లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆయూష్ (ADG) మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (DDG) ఆయూష్ యొక్క ఉద్యోగ భర్తీ**

1) భారత ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (DGHS) అధీనంలోని వెర్టికల్ ఆయూష్‌లో అర్హులైన అభ్యర్థుల నుండి ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాల భర్తీ నిమిత్తం ఆయూష్ మంత్రిత్వ శాఖ **డూప్లికేట్‌లో** దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

| క్ర.సం. | ఉద్యోగం పేరు | గ్రూప్ | పే మేట్రిక్స్ లెవెల్ (7వ CPC ప్రకారం) | ఖాళీల సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఆయూష్) | 'A' | లెవెల్ 15 (రూ.1,82,200-2,24,100) + NPA | 01 |
| 2. | డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (DDG) (ఆయూష్) | 'A' | పే మేట్రిక్ యొక్క లెవెల్ 14 (రూ.1,44,200-2,18,200) + NPA | 02 |

**2) డిప్యూటేషన్ యొక్క గడువు:-**

(i) ఇదే సంస్థలో లేదా ఏదైనా ఇతర సంస్థ/కేంద్ర ప్రభుత్వం యొక్క విభాగంలో ఈ నియామకానికి ముందు వెంటనే నిర్వర్తించిన మరొక ఎక్స్-కేడర్ ఉద్యోగంలోని డిప్యూటేషన్ యొక్క కాలం (ISTC) కలుపుకొని, డిప్యూటేషన్ యొక్క గడువు (ISTC) సాధారణంగా 5 సంవత్సరాలు దాటకూడదు.

(ii) కాంట్రాక్ట్ యొక్క గడువు సాధారణంగా మూడు (03) సంవత్సరాలు మించి ఉండకూడదు.

**3. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి 60 రోజులు** ఉంటుంది. అర్హత నిర్ధారణ యొక్క కీలకమైన తేదీ దరఖాస్తు స్వీకరణ యొక్క చివరి తేదీ అయివుంటుంది.

**4.** అన్ని విధాలా సంపూర్తి అయిన దరఖాస్తు, నిర్దేశిత నమూనాలో ప్రోపర్ ఛానల్ ద్వారా శ్రీమతి షైలా టిర్కే, అండర్ సెక్రటరీ, ఎస్టాబ్లిష్‌మెంట్ డివిజన్, ఆయూష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ఆయూష్ భవన్, B-బ్లాక్, GPO కాంప్లెక్స్, INA, న్యూఢిల్లీ-110023కు అందచేయవలెను.

**5.** తదుపరి వివరాలు మరియు ఇతర నియమాలు మరియు నిబంధనలకు, ఈ మంత్రిత్వ శాఖ యొక్క **(www.ayush.gov.in)** వెబ్‌సైట్‌పై అందుబాటులో ఉన్న ఉద్యోగాల యొక్క వేకన్సీ సర్క్యులర్‌ను దయచేసి రిఫర్ చేయండి.


సం/- (షైలా టిర్కే)
భారత ప్రభుత్వ అండర్ సెక్రటరీ

CBC 17201/11/0020/2425

## రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తేజస్వి పొడపాటి

### -ప్ర త్యేక అభినందనలు తెలియజేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్..

**విజయవాడ, నవంబరు22, ప్రభాత వార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్క ృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు తేజస్వి పొడపాటికి స్వీకరిం చారు.విజయవాడ పర్యాటక కార్యాలయంలో తేజస్వితో మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందరన భంగా ఆయన మాట్లాడుతూ రాష్టాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నంలో భాగస్వామ్యులం అవుదామని మంత్రి దుర్గేష్.పిలుపునిచ్చారు. .కళలకు, సంస్క ృతి, సంప్రదాయాలకు



రైటప్: తేజస్వి చేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల,పక్కన ఉపసభాపతి రఘురామ

పుట్టినిల్లు అయిన ఆంధ్రప్రదేశ్ లో సాంస్క ృతిక పునరుజ్జీవం ఉద్భవించాలని ఆకాంక్షించారు.. ఐటీ రంగంలో నిష్ణాతురాలైన తేజస్వి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్క ృతి సమితి చైర్ పర్సన్ గా సృజనాత్మకతను వెలికితీసి తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ జనపద కళలను బ్రతికించేందుకు తేజస్వి, గుమ్మడి గోపాలకృష్ణలు సమ్మిళితంగా కలిసి పని చేసి రాష్ట్రానికి సాంస్క ృతిక పునర్ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని సూచించిన మంత్రి దుర్గేష్..కల్చర్ క్వీన్‌గా తేజస్వి బిరుదు తెచ్చుకోవాలని శాసనసభ ఉప సభాపతి రఘు రామ కృష్ణంరాజు ఆకాక్షించారు.సంస్కృతి, కళలు, సంప్రదా యాలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి మంత్రి దుర్గేష్ అన్నారు.

## ఆర్ఆర్‌బి పరీక్షలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్ఆర్‌బి) నిర్వహించే వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆర్ఆర్‌బి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07106 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న మధ్యాహ్నం 3.35గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.35గంటలకు నాందేడ్ చేరుకుం టుంది. ఈ రైళ్ల మార్గమద్యలో ముద్ఖేడ్, ధర్మా బాద్, నిజామాబాద్,కామారెడ్డి, కాచిగూడ, మహబూబ్ నగర్,గద్వాల్,కర్నూలు,డోన్,అనంతపురం,ధర్మవరం, కదిరి,మదనపల్లె,పీలేరు,పాకాల స్టేషన్లలో నిలుస్తాయి. కాకినాడ-తిరుపతి- కాకినాడ కాకినాడ టౌన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07107ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో కాకినాడ టౌన్ నుంచి ఉదయం 6.30గంటలకు బయలుదేరి, సాయం త్రం 6.15గంటలకు తిరుపతి చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07108 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో తిరుపతి నుంచి సాయంత్రం 7.45 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.45గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యలో సామర్లకోట,రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, కిష్ణ కెనాల్, న్యూ గుంటూరు,తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, బిట్రగుంట, నెల్లూరు, గూడూ రు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి. కాచి గూడ- కర్నూలు సిటీ- కాచిగూడ ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07109ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 24, 25,26వ తేదీల్లో కాచిగూడ 10.20 గంటలకు బయలు దేరి కర్నూలు సిటీకి మధ్యాహ్నం చేరుకుంటుంది.


pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A- ఇ-వేలం- స్థిరాస్తి/IES యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

సమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com.

బ్రాంచి కార్యాలయం : # 39-3-1, 2వ అంతస్తు, అంజనేయులు జ్యుయెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

| రుణం నెం. /రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత / హామీదారు(లు) /చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేది (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరములు (D) | రిజర్వు ధర (RP) (E) | EMD (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది(G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | తనిఖీ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టు కేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VJWD/1017/444986 వెంకట రాజేశ్వరి ఫానుగోటి/ వెంకట కొండా రెడ్డి ఫానుగోటి /S V K పెయింట్స్, B.O: విజయవాడ | రూ.28,44,797.94 16.09.19 డిమాండ్ చేయబడిన తేదీ | భౌతికంగా | ఫ్లాట్ నెం.3, ... [illegible] ... కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521101. | రూ. 14,94,000/- | రూ. 1,49,400/- | 12.12.24 | రూ. 10,000/- | 03.12.24 | 13.12.24 | *లేవు/ తెలియదు |

... 4. ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ఫ్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ... www.bankeauctions.com ... PNBHFL ... మొబైల్ నం.9703801419/9948562888/7428193765, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను సంప్రదించగలరు.

ప్రదేశము: విజయవాడ, తేది: 22.11.2024 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# అప్పుల సాగులో తిప్పలెన్నో!


ధనార్జనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్యరోజురోజుకు పెరిగిపోతున్నది. ఈసంపాదన ఆరాటంలో మంచి,చెడులు, నీతి నియమాలు, అన్ని వదిలేస్తున్నారు. మానవతా విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలుచేరవలసిన వారికి ఇంకా చేరడంలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. కోట్లాది ధనం ఏమైపోతున్నదో లోపం ఎక్కడున్నదో ఎవరిలో ఉన్నదో సామాన్యుడికి అర్థంకావడం లేదు. బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు అంకెల గారడీగానే సామాన్యులు అర్థం చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనంసాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది రైతులపై ఈభారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అనేక మోసాలకు గురవుతున్నారు. మరో జీవనోపాధిలేక ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది రైతులు నగరాలబాటపట్టారు. మరోపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టి వీటిని మించి అకాల వర్షాలు కూడా రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయానికి ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. గతఒకటి, రెండు దశాబ్దాలుగా రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రుణమాఫీలు రైతుబంధు, రైతు భరోసా లాంటిపథకాలు కూడా కొన్ని రాష్ట్రాలు చేపట్టాయి. వ్యవసాయానికి కరెంటు దాదాపు ఉచితంగానే ఇస్తున్నారు. ఇన్ని ప్రోత్సాహకాలు రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు చేసుకోని రోజంటూలేదు. ఎందుకు ఇలా జరుగుతున్నది. మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు. అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు రైతులకు అందుతున్నాయి. తదితర విషయాల జోలికి వెళ్తున్నట్టు కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలోవిఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ ఒకరాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో అమలు చేయకపోవడం వల్లనే వడ్డీలకు వడ్డీలుపెరిగి ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇంకొకపక్క ఈ రుణమాఫీ ఆశతో రుణాలు చెల్లించకుండా వేచిచూడడంతో రైతులకు అది గుదిబండగా తయారవుతున్నది. మళ్లీ కొత్తగా అప్పు పుట్టడం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే రైతులు చేస్తున్న ప్రతివెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారులనుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయంలో చెప్పాల్సిన పనిలేదు. నలభై శాతం మంది రైతులకు సాధారణ వడ్డీ కింద అప్పు లభిస్తుండగా,పదిహేను శాతంనుంచి ముప్ఫై శాతంపైగారైతులు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులసంక్షేమం కోసమే అనిచెప్పి ప్రైవేట్ అప్పులపై మారిటోరియం విధించడం కొంత ఊరట కలిగించినా ప్రత్యామ్నాయంఏర్పాటు చేయకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయ జోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే నకిలీనాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెడుతున్నాయి.నకిలీ నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాల్లో కల్తీజరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తలతాకట్టుపెట్టి, అప్పోసొప్పోచేసి పెట్టుబడి పెట్టి నెలలతరబడి ఇంటిల్లపాది కాయకష్టం చేసి నోటికందుతుందనుకున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతేకాదు ఆ కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏం చేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థం కాదు. ఈ ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికివచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది.ఫలితంగా వ్యవసాయం రోజురోజుకునష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి, అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. రైతుల ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

యేడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంత కాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# కల్తీ లేని వస్తువు లేదు.. అరికట్టే నాధుడు లేడు

**కల్తీ ఇంత ప్రమాదకరంగా తయారవుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడ్డగించేవారు కానీ, అడిగేవారు కానీ కరవైపోయారు. అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీపెరిగిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలుచేశారు. చర్యలు తీసుకునేందుకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చించి అధికారులను నియమించారు. ఆ అధికారులుకానీ, ఆ చట్టాలుకానీ ఈ కల్తీని నిలువరించలేకపోతున్నాయి. కల్తీతో కోట్లాది మంది తీవ్రఅనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగపీడితులు అవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలు ఈకల్తీకి బలైపోతున్నాయి. సమస్య ఇంత తీవ్రరూపంలో దేశవ్యాప్తంగా విలయతాండవం చేస్తున్నా పాలకపెద్దలు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు.**

దామెర్ల సాయిబాబ

కల్తీ..కల్తీ ఎటు చూసినా కల్తీ. తాగేనీటిలో కల్తీ, తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ, వయసుతో తేడా లేకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు తీసుకునే పాలల్లో కల్తీ మొత్తం కల్తీమయం అయిపోతున్నది. రాను రాను కల్తీతో మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా తయారవుతున్నా,పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడ్డగించేవారు కానీ, అడిగేవారు కానీ కరవైపోయారు. అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలు చేశారు. చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి అధికారులను నియమించారు. ఆ అధికారులు కానీ, ఆ చట్టాలుకానీ ఈ కల్తీని నిలువరించలేకపోతున్నాయి. కల్తీతో కోట్లాదిమంది తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగ పీడితులు అవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలు ఈ కల్తీకి బలైపోతున్నాయి. సమస్య ఇంత తీవ్రరూపంలో దేశవ్యాప్తంగా విలయతాండవం చేస్తున్నా పాలకపెద్దలు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిదాడులు చేస్తున్నారే తప్ప ఈ కల్తీని నిరోధించడానికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టి కల్తీ పునరావృతం కాకుండా చేపట్టలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదా అంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, శ్రమించి, మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలేలేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. పోనీ ఇదెక్కడోమారుమూల గ్రామాల్లోనే జరగడంలేదు. ఇక్కడా అక్కడా అని తేడా లేకుండా దేశవ్యాప్తంగా అన్నిపట్టణాల్లో, నగరాల్లోనూ విస్తరించిపోయింది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికపరంగా నష్టపోతేపోయారు. కానీ ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకు గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. డయాలసిస్ చేయించుకోలేక ఆర్థికంగా కృంగిపోతూ పరలోకానికి పయనం కట్టిన కుటుంబ సభ్యులను చూసి నిస్సహాయంగా మౌనరోదన చేస్తున్నారే తప్ప ఆ జబ్బులకు కారణమైన కల్తీ గురించి నోరెత్తలేకపోతున్నారు. ఏరూపంలో ఎవరిని ఎప్పుడు కాటేస్తుందో తెలియకుండాపోతుంది. ఉదాహరణకు నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడేకాఫీ, టీ పొడినే తీసుకుందాం. దేశవ్యాప్తంగా యేటా టీ పొడి దాదాపు నలభైకోట్ల కిలోలకుపైగా వాడుతున్నట్లు అంచనా. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడి కాయలపైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈకల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. మరికొన్ని ప్రాంతాల్లో ఏకంగా ఇనుప రజనును టీ పొడిలో కలుపుతున్నారు. దీనివల్ల తూకంకూడా బాగా పెరిగే అవకాశంఉంది. మరికొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను లాంటివి జోడించి అమ్ముకుంటున్నారు. ఈ విషయాలేమీ కొత్తవికాదు. అప్పుడప్పుడు అధికారులు చేసిన దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి.

ఒక్క మాట

గిరిజన ప్రాంతాల్లో,కుగ్రామాల్లో అమ్ముతున్న టీ, కాఫీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ టీ పొడులను వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు. ఇక ప్రజలు నిత్యం వాడే కారం,పసుపు, నూనెల్లో కల్తీ కన్పించకుండాపోతున్నది. కారంపొడిలో రంపంపొట్టు, కందిపొట్టుపొడి కలుపుతున్నారు. బియ్యంలో ఏకంగా తూకంకోసం తెల్లరాళ్లను కలుపుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక పాలల్లో కల్తీ అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నది. డి మాండ్‌కు వినియోగానికి తేడా దాదాపు ముప్ఫైశాతంగా ఉన్నట్లు అధికార అంచనా ఉంది. హైదరాబాద్ నగరంలో తీసుకున్నా ఇంచుమించు అదే వ్యత్యాసం కన్పిస్తున్నది. ఈ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు కల్తీపాలు తయారుచేసి అమ్ముకుంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే భారీఎత్తును కల్తీమందులు వినియోగంలోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ కల్తీ మందుల వ్యాపారం పెరిగిపోయింది. రోగులకు తెలిసే అవకాశం లేదు కనుక ఇష్టానుసారంగా చేస్తున్నారు. ప్రాణభిక్షపెట్టేమందులు అటూ,ఇటూ అయినా ప్రాణాలు కబళిస్తాయి. ఈ విషయం తెలియంది కాదు. అయినా వీటి విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకొని కల్తీ మందులను ఏరివేసి,అందుకు బాధ్యులైనవారిని కటకటల్లోకి పంపలేకపోతున్నారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు కొనుక్కొని ఆరోగ్యం కాస్త కుదుటపడుతుందని వేసుకునే మందులు నకిలీవైతే పరిస్థితి ఏమిటి? ఉన్న జబ్బులు నయంకాకపోగా లేనిపోని కొత్త వ్యాధులు తగులుకుంటాయి. మొన్న ఆ మధ్య ఉత్తరాఖండ్‌నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇరవైఆరు లక్షల రూపాయల విలువ చేసే నకిలీ ఔషధాలు అధికారులు పట్టుకున్నారు. కొన్నిప్రముఖకంపెనీల ఉత్పత్తులు, నకిలీ యాంటిబైటిక్స్ రూపంలో మార్కెట్లోకి ప్రవేశించే విషయాన్ని ఔషధ నియంత్రణ విభాగం గుర్తించింది. అలాగే గతయేడాది డిసెంబరులో తెలంగాణ ఖమ్మంజిల్లాలో సుమారు ఐదుకోట్ల రూపాయలకుపైగా విలువైన నకిలీ మందులు దొరికాయి. హైదరాబాద్ యంత్రాంగం నిర్వహించిన సోదాల్లో ఇలాంటి మందులు పట్టుబడుతూనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక,పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లతోపాటు అనేక రాష్ట్రాల్లో ఈ నకిలీ మందుల వ్యాపారం జాడలు కన్పిస్తూనే ఉన్నాయి. అంతెందుకు సాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీలోనాణ్యతలేని ఔషధాలను సరఫరా చేసినట్టు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. దానిపై స్పందించిన ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు. రక్తపోటు,షుగర్,కొలెస్ట్రాల్ థైరాడ్, నిమోనియా నుంచి కేన్సర్, గుండె జబ్బుల వరకు అసలు మందులకు అచ్చుగుద్దినట్టుగా తయారు చేస్తున్నారు ఈ నకిలీ వ్యాపారులు. ప్రపంచవ్యాప్తంగా చెలామణి అవుతున్న కల్తీ ఔషధాల్లో మూడోవంతు భారత్‌తో సంబంధం ఉన్నట్లు కొన్ని అధ్యయనాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక మద్యంవిషయం ప్రస్తావిస్తే అదొక ప్రత్యేక సామ్రాజ్యం. అధికారికంగా సారానిషేధం అమలులో ఉన్న నాటుసారా ఏరులైపారుతున్నది. నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కూడా కల్తీసారా తాగి పదుల సంఖ్యలో పరలోకానికి పయనం కట్టినవారెందరో ఉన్నారు. ఆదాయం కోసం చీప్ లిక్కర్ ప్రవేశపెట్టి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. కల్తీ కల్లుగురించి వేరేచెప్పక్కర్లేదు. మత్తుకోసం కొన్ని ప్రాంతాల్లో ఇందులో కలిపే క్లోరల్ హైడ్రేడ్ బస్తాలను ఇతర రాష్ట్రాలనుంచి రవాణా అవుతున్న విషయం ఎన్నోసార్లు బయటపడింది. ఈకల్తీ కల్లుకు ఎంతో మంది నిరుపేదలు బలవుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి అధికారులకు తెలియంది కాదు. కల్తీకల్లు,లిక్కర్ తాగుతున్న పేదవర్గాల ద్వారా కోట్లకు కోట్లు పెరుగుతున్న ఆదాయాన్ని తమ ఖజానాలో నింపుకుంటున్న ప్రభుత్వం దాని వెనుక ఎన్ని కోట్ల కుటుంబాల కన్నీళ్లు ప్రవహిస్తున్నాయో, ఎందరి పేదల రక్త మాంసాలు ద్రవంగా మారి ఏరులైపారుతున్నదో ఆలోచించే పరిస్థితుల్లో లేదు. ఇటీవలకాలంలో అభం,శుభం తెలియని చిన్నారులు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లు లాంటి తినుబండారాల్లో రకరకాల రంగులు, రసాయనిక పదార్థాలు కలిపి వారి అనారోగ్యానికి కారకులవుతున్నారు. ఈకల్తీయో, నాసిరకం సరుకులో ప్రధానంగా ప్రభుత్వహాస్టళ్లలోని విద్యార్థులను అతలాకుతలం చేస్తున్నాయి. ఈకల్తీని నిరోధించ దంలో ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. రాజకీయ నాయకులు విఫలమవుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇందుకు కారణాలు కూడా అందరికి తెలిసినవే. కల్తీని నిరోధించేందుకు కొన్నిసంస్థలు, మరికొందరు వ్యక్తులు కూడా గతంలో ప్రయత్నాలు చేశారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. దీనిపై యుద్ధంచేయాలంటే అంతతేలికైన పనికాదు. ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం,గుండెనిబ్బరం, చిత్తశుద్ధికావాలి. ఒత్తిడులను తట్టుకునే ఓర్పు, బెదిరింపులను లెక్కపెట్టని సాహసం ఉండాలి. వీటన్నింటిని మించి అనుకున్న ధ్యేయంపట్ల అంకితభావం, నిజాయితీ ఉండాలి. అలాంటి వారు కలిసికట్టుగా ముందుకువస్తే తప్ప ఈకల్తీని అరికట్టడం సాధ్యంకాదు. •

# భద్రతా మండలిలో భారత్ ఆశలు చిగురించేనా!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగానే డోనాల్డ్ ట్రంప్ గెలుపు. ఎవరిని నొప్పించక ఇక సంస్కరణల బాటలోఅమెరికా సాగితే మంచిదే. మొత్తం విశ్వం అంతా అమెరికా నూతన అధ్యక్షుని వైపే దృష్టి మరలింది. ఏ నిర్ణయాలు తీసుకుంటారో ఏ వర్గానికి ఆశించిన ఫలితాలుంటాయోనని ఉత్కంఠ మొదలైంది. ముందు ట్రంప్ చేయవలసినది రష్యా,ఉక్రెయిన్ దేశాలు శాంతిబాట పట్టాలని, పశ్చిమ ఆసియాలో ఘర్షణలు ఆగిపోవాలని నిర్ణయించుకోవడం. శాంతికి ప్రాముఖ్యం ఇచ్చే భారత్‌తో చేతులు కలుపవచ్చు. లేకపోతే ఒంటరిగానే సయోధ్య నేరపవచ్చు. అయితే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వకుండా, మైత్రి కోసం చర్చలు ప్రారంభించవచ్చు. తాను అధ్యక్షుని అయితే యుద్ధం ఆపుతాననే మాట నిజం చేసుకోవాలి. ఇది ఇలాఉంటే ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో భారత్‌కు స్థానం కల్పించాలి. ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భద్రతా మండలి విస్తరణ చేపట్ట లేదు. ప్రతిపాదనలు కూడా మృగ్యం. ఈసారి ఖచ్చితంగా భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉంటుందని, భద్రతా మండలి విస్తరణ జరుగుతుందని పలువురి ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. ఎందుకంటే విస్తరణ అనేది ఓ ప్రక్రియ. అది అమెరికాకే సాధ్యం. అగ్రరాజ్యం భారత్‌కు మద్దతు పలికితే ఇక ఏ దేశాలు కిమ్మనవు. చైనా ఒకింత అయిష్టత వెలిబుచ్చినా నచ్చజెప్పే శక్తి అమెరికాకు ఉంది. అయితే అది అంత తేలిక కాదు. మొత్తం ఆసియా ఖండంలో మా ప్రాబల్యం ఉండాలి అనే దుగ్ధ చైనాకు ఉంది. అందుకనే నూతన అధ్యక్షుడుగా ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోవాలి. ఒక్క చైనా వ్యతిరేకిస్తే చైనానే ఏకాకి చేసేలా నిర్ణయం ఉండాలి. భారత్ చేరిక దాదాపు శాశ్వత సభ్య దేశాలకు ఇష్టమే. చైనాతోనే భారత్ చేరిక ఆలస్యమవుతోంది. భారత్



చేరకుండా ఏ దేశానికైనా శాశ్వత సభ్యత్వం కల్పిస్తే మాత్రం మొత్తం మండలికే విలువ ఉండదు. మేము వస్తే భారత్‌కు అండగా ఉంటాం అన్నప్పుడే చైనా తత్తరపాటుకు గురైంది. పైకి ఏమి అనకుండా అమెరికాతో మా బంధం ఎప్పుడు దృఢమే అనే తీరులో ఉంది. అమెరికా తలచుకుంటే భారత్ చేరిక సాధ్యమే. ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా జరగాలి. భారత్ చేరికను చైనా హుందాగా ఆహ్వానించాలి. ముందుగా శాశ్వత సభ్యదేశాలు సమావేశం కావాలి. మారుతున్న కాలానికి ఆయా దేశాలలో కూడా మార్పులు రావాలి. ఇదంతా ట్రంప్ హయాంలోనే జరగాలి. 2025, జనవరి 20వ తేదీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపడుతున్న ట్రంప్‌కు భద్రతా మండలి విస్తరణ ఓ సవాలు వంటిది. భారత్ కూడా చేరాలి అని తొందరపడటం లేదు. ఐదు దేశాలు ఒక అంగీకారంతో ముందుకు రావాలి అనే ఆలోచనతో ఉంది. ఏ దేశం అయిష్టత చూపినా భారత్ ముందుకు రాదు. దేశాలు సమన్వయంతో ఉండాలి కాని, ఇష్టం లేని సంస్థలో మేము చేరం అనే దృఢసంకల్పం భారత్ ది. భారత్ మండలిలో చేరాలి అనే ఆశ ఇప్పటికాదు. ఎప్పటి నుంచో వినిపిస్తోంది. అన్ని హంగులు, ఉండి, ఆర్థిక శక్తిగా బలోపేతం అవుతున్న భారత్‌ను అన్ని దేశాలు గుర్తించాయి. పొరుగున ఉన్నపాక్, భారత్ అంటేనే మండిపడే స్థాయి. రెండు దేశాల మధ్య నేతలు మారినా తగ్గని ఉద్రిక్తత. కేవలం రాజకీయ వైరం, సమస్యలు పరిష్కారం కాకపోవడమే ఇందుకు కారణం. అందుకనే రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ కూడా అటు భారత్‌లో కాని ఇటు పాక్‌లో కాని జరగటం లేదు. తటస్థ వేదికలో జరుగుతున్నాయి. అదేమోకాని రెండు దేశాలు తలపడితే మాత్రం యుద్ధం జరిగినట్లే ఉంటుంది. మోదీ, ట్రంప్ మంచి మిత్రులు. వీరి బంధం పాక్‌కు గిట్టనట్లుగా ఉంది. అందుకనే భారత్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుంది. కాని అవి ఏ ఫలితం ఇవ్వవు. ఏదిఏమైనా మండలిలో భారత్ చేరిక ట్రంప్ పైనే ఆధారపడింది. •

# ప్రజావాక్కు



## ఆస్పత్రుల్లో కొరవడిన శుచిశుభ్రత

ప్రభుత్వ ఆసుపత్రిలో శుచి శుభ్రతలు కొరవడినప్పుడు ఎన్నిసార్లు వేలెత్తిచూపినా,సంబంధించిన అధికారులను మందలించినాపరిస్థితిలో మార్పుమాత్రం రావడం లేదు. ఉస్మానియా ఆసుపత్రిలో పందికొక్కులుపడకల చుట్టూ వీరవిహారాన్ని చేస్తున్న ఫోటోలు పేపర్లలో వచ్చాయి. ఆరోగ్య పరిరక్షణ కేంద్రాలలో అనారోగ్య వాతావారణం ఇంత దారుణంగా ఉందంటే బీద, బిక్కి రోగులు ఎక్కడికి వెళ్ళాలి?ప్రభుత్వ ఆసుపత్రులలో విపరీతమైన రద్దీ ఉంటుంది. మందులుండవు, బయట కొనక్కోమంటారు. ప్రయివేటు హాస్పిటళ్లలో రాజభోగాలున్నావైద్యం అత్యంత ఖరీదుతో కూడినది. తెల్లకార్డులున్న వారుకూడా ఆపరేషన్లసమయంలో అదనంగా వేలు, లక్షలుఅప్పో సొప్పో చేయాల్సి వస్తోంది. ఏదైనావైద్యంఅందనిద్రాక్షే అవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాలటీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలాపరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్ మార్క్ కనీసం నలభై శాతం కావాలి. చూసి రాత విధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడు లాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తో పాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వి. భాస్కర్ రావు, నల్గొండ

## యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం,ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడినిఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఒత్తిడి. ఈఒత్తిడికి గురవుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

-పి.రాజు, శ్రీకాకుళం

## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం కలిగిన వ్యవస్థగా ఉండేది. ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాల వల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు 200ప్రమాదాలు జరిగాయి. రక్షణభద్రత బదులుగా ఆధునికమైన నవీకరణ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన సురక్షిత ప్రయాణం బదులుగా కోట్ల ఖర్చుతో సామాన్య ప్రయాణికునికి ఉపయోగపడని వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ జబ్బలు చరుచుకుంటున్నారు. ప్రధానమంత్రి కలల స్వప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్ల జనరల్ బోగీలను పెంచడం పెంచిన ఛార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పాటు చేయాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

## తల్లిదండ్రులు ఆలోచించాలి

యూ ట్యూబ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచికన్నా చెడుఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

## కార్యాచరణ చేపట్టాలి

ప్రపంచంలో అత్యధిక పేదలు ఉన్న అయిదు దేశాలలో భారత్ ఒకటని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇకనైనా నాయకులు గొప్పలు చెప్పుకోవడం మాని వాస్తవాలు గుర్తించి పేదరిక నిర్మూలనకు సత్వర కార్యాచరణ చేపట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన విని ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అభివృద్ధిలో ప్రసార వ్యవస్థల కృషి

ఆర్. కిష్టయ్య

ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23న బొంబాయి స్టేషన్, కోలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26న ప్రారంభమైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్‌ను ప్రారంభించింది. 1936 జూన్ 8న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచంలోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయం కొత్త ఢిల్లీలోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్‌లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ ఆధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి విభాగం. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించబడింది. ప్రసార భారతి చట్టం,1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు. దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజాప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా నిష్పక్షపాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం, దానిసొంత అభిప్రాయాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సర




సమైన సమతుల్య సమాచారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజంలోని పిల్లలు, వృద్ధులు ఇతర బలహీనవర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు,క్రీడలు ఆటలు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి పసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టంద్వారా, అన్నిఆస్తులు,అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బుచెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్‌లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా,ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి)మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337ప్రసార కేంద్రాలతో99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లోని హాట్స్టార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందుబాటులో ఉంది. న్యూస్ ఆన్‌ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 ఎక్కువ రేడియో,టీవీప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలియన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెళ్లతో సహా 116టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్,ట్విట్టర్ హ్యాండిల్ ద్వారాప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులున్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగదారులున్నారు. ఆల్‌ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92శాతం మొత్తం జనాభాలో 99.19 శాతానికి చేరుకుంటున్నది. 23భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి. •

# కట్టుడుపళ్ళ వైద్యరంగం అభివృద్ధికి దోహదపడుతుంది

## -ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**మంగళగిరి,నవంబర్ 22,ప్రభాతవార్త :** దేశంలోనే కట్టుడు పళ్ళ వైద్యరంగం అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.మంగళగిరి సికే కన్వెన్షన్ లో 52వ జాతీయస్థాయి ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు







ప్రారంభమైంది. ఈనెల 24వ తేది వరకు జాతీయ కట్టుడు పళ్ళ వైద్య నిపుణుల సదస్సులోమాట్లాడారు. ఈ సదస్సుకు ఐపిఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మనేష్ లహోరి అధ్యక్షత వహించగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రోస్థోడాంటిక్ వైద్యం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఐపిఎస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ జంగాల హరి మాటాల్డుతూ జాతీయ సదస్సులుపెట్టిన ప్రాంతంలో కాకుండా భారతదేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో నిర్వహిస్తున్నామన్నారు. సుమారుగా 72ప్రదర్శనలు చేశామని, 700మంది వివిధ అంశాలపై ప్రశ్నాపత్రాలను ప్రజెంటేషన్ చేస్తారన్నారు. 2000 మందికి పైగా ప్రోస్థోడాంటిక్ లు హాజరయ్యారని తెలిపారు. దేశ విదేశాల ప్రముఖ వైద్య నిపుణులు, పరిశోధకులు హాజరై తమ అనుభవాలు పంచుకుంటారన్నారు. సదస్సులో కాన్ఫరెన్స్ చైర్మన్ టి.కృష్ణమోహన్, జాతీయ కోశాధికారి డాకట్ సంకేత్‌రెడ్డి, ఆగమన అధ్యక్షరాలు డాక్టర్ శిల్పి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ శేషారెడ్డి, ఐపిఎస్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ విజయశంకర్, కార్యదర్శి డాక్టర్ భవన్‌చంద్, డాక్టర్ చక్రవర్తి, సందీప్ చిరమన, డాక్టర్ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాధులు

**నందిగామ నవంబర్ 22 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలోని సీనియర్ న్యాయవాది కన్న ని అతి కిరాతముగా నడిరోడ్డుపై దారుణంగా హత్య చేయడం జరిగినది. దానికి నిరసనగా మరియు



విశాఖపట్నంలోని మహిళలా స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్ చేసినందుకు గాను నిరసనగా ది.22.11.2024 వ తేదీన, ఉదయం 10:00 గంటలకు నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన నందిగామ కోర్టు విధులను బహిష్కరించి కోర్టు ప్రాంగణం ముందు నిరసన తెలియచేయడం జరిగినది. నడిరోడ్డుపై హత్య చేసిన నిందితుడని, విశాఖపట్నంలోని విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిపిన, దోషులను కఠినంగా శిక్షించాలని , నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు , సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతురావు పంది ప్రకాష్ బొబ్బిళ్లపాటి భాస్కరరావు పాపట్ల ప్రపోజీరావు, కోట దేవదాసు వేల్పుల కిషోర్ దారెల్లి అరుణకుమార్ నూతక్కి తారా సింగ్ జెట్టి కృష్ణ, బలుసు పాటి సురేష్ , ముళ్లపాటి అశోక్ బెజవాడ గోపి, బాబు అంజి బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# చోరి కేసులో నిందితుని అరెస్టు

## -రూ.1.5 లక్షల విలువైన మోటారుసైకిళ్ళు స్వాధీనం

**విజయవాడ క్రైం,నవంబరు 22,ప్రభాతవార్త:** సిపి ఎస్‌వి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపి తిరుమలేశ్వరరెడ్డి,క్రైం ఏడిసిపి ఎం.రాజారావు, పర్యవేక్షణలో సెంట్రల్ ఎడిసిపి దామోదరరావు



అధ్వర్యంలో సిసిఎస్ ఇనస్పెక్టర్ ఎం.రాంకుమార్, పటమట సిఐ వి.పవన్ కిషోర్ తమ సిబ్బందితో కలిసి మోటారుసైకిళ్ళను చోరీ చేసే నిందితుల కదలికలపై నిఘాను ఏర్పాటు చేసారు. వారికి రాబడిన సమాచారం మేరకు పటమట లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో ఆటోనగర్, చెక్‌పోస్ట్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా అటుగా బండిపై వస్తున్న వ్యక్తి వారిని గమనించి బండి వెనుకకు తిప్పుకుని పరారవ్వడానికి యత్నించగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతనిని విచారించామని అతను చేసిన నేరాలు బయటపడ్డాయని తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుని పేరు తమ్మిశెట్టి వెంకటేష్, సత్తెనపల్లి ,పల్నాడు జిల్లా అని ఇతను పాత నేరస్థుడని, ఇతనిపై గుంటూరు జిల్లా, ఎన్టీఆర్ జిల్లాలలో ఐదుకు పైగా చోరీ కేసులున్నాయని వెలుగులోకి వచ్చింది. అనేక సార్లు జైలుకు కూడ వెళ్ళి వచ్చినట్లు తెలిసింది. గంజాయి త్రాగడం, మద్యం సేవించడం, చెడు వ్యసనాలకు బానిసైన ఇతను పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మోటారు సైకిళ్ళను చోరీ చేసినట్లు విచారణలో తేలింది. ఇతని నుండి హోండా యాక్టివ్-2, బజాజ్ డిస్కవర్ మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

# గుంతలు లేని నగరంగా విజయవాడను ఉంచాలి

## -విజయవాడ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 22,ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నగరాన్ని గుంతలు లేని నగరంలా ఉంచాలని, నగరంలోని అన్ని రోడ్లపై ఉన్న గుంతలను త్వరగా పూడ్చి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇంజనీరింగ్ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న రోడ్లపై గుంతలను ప్రతి డివిజన్‌లో పూడ్చుకుంటూ, వార్డుల వారీగా ఒకవైపు గుంతలను మరో వైపు డ్రైన్‌ల మరమ్మత్తులను పూర్తి చేస్తూ రావాలన్నారు. పనులు జరిగేటపుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# పంటపొలాల భీమా నమోదుకు డిసెంబర్ 31 ఆఖరు తేదీ

## - మండల ఏఓ షేక్ టిప్పు సుల్తాన్ వెల్లడి

**ఎ కొండూరు, నవంబర్ 22, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతు సోదరులు తమ పంటపొలాలకు బీమా కట్టుకోటానికి కామన్ సర్వీస్ సెంటర్ సి.ఎస్.సి.లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ కావడం వల్ల పంట పొలాలకు సంబంధించి ఇన్స్యూరెన్స్



చేయించుకోవాల్సిందిగా ఎన్.టి.ఆర్. జిల్లా ఎ. కొండూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.కె. టిప్పు సుల్తాన్ రైతులను కోరారు. క్రాప్ ఇన్స్యూరెన్స్ కొరకు ఆధార్, పొలం పాస్‌బుక్, బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్, రైతు సేవా కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్స్యూరెన్స్ సర్టిఫికెట్ రైతుల ఫోన్ నంబర్లు పత్రాలతో మీ సేవా కేంద్రాల్లోగాని, పి.ఎస్.సి సెంటర్లోగాని బీమా చేయించుకోవాలని రైతులను ఏ.ఓ. సుల్తాన్ కోరారు. కౌలు రైతులు కూడా ఈ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి అర్హులని, కౌలు రైతుకార్డు తప్పనిసరిగా వుండాలని, వరి, మొక్కజొన్న, శనగ, జొన్న, పెసర, మినుము, వేరుశెనగ, మొదలైన పంటలకు ప్రీమియం చేయటం జరుగుతుందని, ఈ ఎన్.టి.ఆర్ జిల్లాలో వరి, మొక్కజొన్న, శనగ పంటల ఇన్స్యూరెన్స్ నోటిఫైడ్ పంటలని, ఇన్స్యూరెన్స్ కంపెనీ టాటా జిఐసి అని ఏ.ఓ తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం వరగి గ్రామం యూనిట్ ఎకరానికి రు.435, మొక్కజొన్న ఎకరానికి రు.352, శనగ ఎకరానికి రు.56, పంటల బీమాకు చివరి తేదీ డిసెంబర్ 31 వరకు అని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎఓ టిప్పుసుల్తాన్ కోరారు.

# అమరావతి వార్త

# తిరునాళ్లకు ముస్తాబైన కారంపూడి

**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో ఈ నెల 30 నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు జరగనున్న పల్నాటి వీరారాధనోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా కారంపూడి పట్టణం తిరునాళ్లకు ముస్తాబైంది. వీర్ల దేవాలయ ప్రాంగణంలో వివిధ ప్రాంతాల నుంచి జాయింట్‌వీల్, బ్రేక్‌డ్యాన్స్, కొలంబస్ పడవ, ట్రైన్, జంపింగ్ తదితర ఆటవస్తువులు వచ్చేశాయి. ఉత్సవాలకు వచ్చే వారికి వినోదాన్ని పంచేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.



# ఆయుష్మాన్ భారత్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు కలెక్టరేట్, నవంబర్ 22,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్‌పర్సన్, మాజీ శాసనసభ సభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి లతో కలసి శుక్రవారం





మధ్యాహ్నం పరిశీలించారు. ముందుగా అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ ఓపి నమోదు, బిపిచెకింగ్ కౌంటర్, డ్యూటీ డాక్టర్ల రూమ్, తదితర విభాగాలను కేంద్ర సహాయ మంత్రి జిల్లా కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రోగులకు మాట్లాడుతూ హెల్త్‌సెంటర్ లో ఉన్న సౌకర్యాలను, సిబ్బంది అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్యులు మాట్లాడుతూ ఆస్పత్రిలో ఎక్స్‌రే మిషన్ లేదని, రాత్రి వేళల్లో పలువురు ఆగంతకులు గంజాయిమత్తులో యూపిహెచ్‌సి వద్ద గొడవలు సృష్టిసున్నారని ఆస్పత్రికి ప్రహరీ, గేటు లేనందున భద్రతలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ మరోసారి గంజాయి బ్యాచ్ ఈ పరిసరాల్లో తిరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రహరి గోడ నిధులు మంజూరైన నిర్మాణం చేపట్టని గుత్తేదారునితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి ఆలస్యానికి గల కారణాన్ని అడిగి తెలుసుకొన్నారు. 15రోజుల్లో ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తిచేస్తానని గుత్తేదారు మంత్రికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమస్యలను తెలిపిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కలిశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నియోజకవర్గంలో ఏళ్ళ తరబడి నెలకొన్న సమస్యలను వివరించారు. దీనిపై సిఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ళ కాలంలో ఎటువంటి అభివృద్ధి నియోజకవర్గంలో జరగలేదన్నారు. ఎన్నికలలోనూ ప్రజలు స్దానిక సమస్యలను అనేకం తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నరసరావుపేట



పట్టణంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించడంతో కూటమి ప్రభుత్వం రాగానే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా నరసరావుపేటను మార్చేందుకు ప్రత్యేక చర్యలను తీసుకున్నామన్నారు. స్వయంగా క్షేత్రస్థాయిలో తామే ప్రతి రోజూ పర్యటించి పనులు చేస్తున్నామన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విజ్ఞప్తి పట్ల స్పందించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

# పంచారామ క్షేత్రమైన అమరేశ్వరునికి భక్తి శ్రద్ధలతో లక్షబిల్వార్చన

**అమరావతి, నవంబర్ 22 ప్రభాతవార్త :** పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండిగా



అమరేశ్వరస్వామి ఆలయం కార్తీక శుక్రవారం భక్తులతో పోటెత్తింది. అమరేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం కనుక శ్రీ బాల చాముండిగ సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ అర్చక స్వాములు స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శుక్రవారం కార్తీక శుక్రవారం అమరేశ్వరస్వామి వారికి లక్ష బిల్వార్చన ఆలయ అర్చకులు వేదమంత్రోఛారణల నడుమ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండి భక్తులు అధిక సంఖ్యలో కార్తీక నది స్నానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించి భక్తులు భక్తిని చాటుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రజాసేవకే పునరంకితమైన వ్యక్తి డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు

**మంగళగిరి,నవంబర్ 22,ప్రభాతవార్త :** ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు నిస్వార్ధ సేవలందించడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు నేతలు పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మాజీమంత్రి దివంగత డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 23వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. మొదట టిడిపితోపాటు అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపి పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, తితిదే పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక మందికి ఇళ్ళ స్థలాలు, వృత్తి పరమైన రుణాలు అందించిన ఘనత ఎమ్మెస్సెస్‌దే అన్నారు. ఏపి ఎంఎస్ఐడిసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావుతో తన తండ్రికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ఎల్లప్పుడూ రాజకీయాలే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేశారన్నారు. కృష్ణాజలాలను మంగళగిరికి తీసుకురావడానికి కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన, సిపిఐ, సిపిఎం, టిడిపి రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళా విభాగం, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వర్గీకరణకు 30ఏళ్ళ సుదీర్ఘ పోరాటం

**గుంటూరు విద్య,నవంబర్ 22,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు 30ఏళ్ళ సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. సిటీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత అత్యున్నత న్యాయస్థానం ద్వారా విజయం పొందామని రాష్ట్రప్రభుత్వం ఈ అంశంపై కార్యాచరణ మొదలు పెట్టడం కూడా శుభపరిణామమన్నారు. వీలైనంత త్వరగా వర్గీకరణను ఒక కొలిక్కి తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ, నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ, నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ, వన్‌టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ, ఉపాధ్యక్షులు కారుమళ్ళ చెంచుమాదిగ, టూ టౌన్ అధ్యక్షులు ఏసుబర్ల సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7న సిఎం చంద్రబాబు బాపట్ల రాక

**బాపట్ల, నవంబర్22, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా పర్యటన ఖరారయ్యిందని జిల్లా



కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిసెంబర్ 7వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి తొలిసారిగా బాపట్ల జిల్లాకు రానున్నట్లు సమాచారం అందిందన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ కలిసి శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ స్థలాన్ని, పాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ కొరకు పోలీస్ కవాతు మైదానం, ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని క్రీడా మైదానాలను పరిశీలించారు. తదుపరి పాఠశాలలకు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశ ప్రాంతాలను పరిశీలించారు. ఏ రంగంలోనైనా ఉన్నతంగా ఎదిగిన పూర్వ విద్యార్థులను తప్పనిసరిగా పిలిపించి విద్యార్థులతో మాట్లాడించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించాలని అన్నారు. పండుగ వాతావరణం లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. ముందస్తుగా విద్యార్థుల ప్రోగ్రెస్ పై చర్చ జరపాలన్నారు. తదుపరి విద్యార్థుల పన్నులతో రంగవల్లి కార్యక్రమం టగ్ ఆఫ్‌వార్ నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనము నిర్వహణ మెనూ పాటించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయడానికి అందరూ సమన్వయంతో సహకరించాలన్నారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీరారాధనోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు

## - పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధనోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పల్నాటి వీరారాధనోత్సవాలు జరిగే ప్రాంగణాన్ని



పరిశీలించారు. పల్నాటి వీర్ల దేవాలయంలో ఆనాడు యుద్ధంలో వీరులు వాడిన ఆయుధాలను పరిశీలించారు. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్‌లు ఎస్పీ శ్రీనివాసరావుకు వీరుల చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. 900 సంవత్సరాల క్రితం యుద్ధంలో మృతి చెందిన మృత వీర్లను గుర్తు చేసుకుంటూ ప్రతి యేటా అయిదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. అనంతరంర స్థానిక పోలీసు స్టేషన్లో బందోబస్తుపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిఘాను పెంచి ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వీరారాధనోత్సవాల్లో రెండో తేదీన జరగనున్న మందపోరుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని బ్రహ్మనాయుడు ప్రవేశపెట్టిన చాపకూడుకు వివిధ ప్రాంతాల నుంచి



ఆచారవంతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. మూడో తేదీన కోడిపోరు ఘట్టం వీర్ల ప్రాంగణంలో జరుగుతుంది కాబట్టి పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయన వెంట గురజాల డీఎస్పీ జగదీష్, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వాసు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ఆర్థిక కమిటీల సభ్యుల ఎన్నిక పోలింగ్‌లో పాల్గొన్నారు. మూడు కమిటీలకు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు. మూడు కమిటీలకు సంబంధించి కూటమి ప్రభుత్వం నుండి ప్రతినిధులు విజయాన్ని సాధిస్తారని తెలియజేశారు. సాంప్రదాయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# పల్నాడులో రూ.40 లక్షల విలువైన బంగారు, వెండి, మోటార్ సైకిళ్ళు స్వాధీనం

**నరసరావుపేట క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట అర్బన్, ఐనవోలు, వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన వివిధ చోరీలకు సంబంధించి రూ.40 లక్షల విలువైన బంగారు, వెండి, ఎలక్ట్రానిక్, మోటార్ సైకిళ్ళను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ కె.శ్రీనివాసరావు, డిఎస్పీ కె.నాగేశ్వరరావు, సి.ఐ. రమేష్‌లు తెలిపారు. మొత్తం తొమ్మిది మంది దొంగలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నరసరావుపేటకు చెందిన షేక్.సుభాని ఐదు కేసుల్లో చోరీ



చేసిన 150 గ్రాముల బంగారం, నాలుగు కేజీల వెండి, రూ.10 వేలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఐనవోలు గ్రామానికి చెందిన రామాంజనేయులు, యల్లమందలు ఎనిమిది మోటార్ సైకిళ్ళను చోరీ చేసి పట్టుబడ్డారన్నారు. రేమిడిచర్లకు చెందిన జరపాల వెంకటేశ్వర్లు, భూక్యానాయక్, బాలాజీనాయక్, గణపతిలు చోరీ చేసిన రూ.4 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు రికవరీ చేశామన్నారు. మాచర్లకు చెందిన హరిబాబు, భవానీశంకర్, మస్తాన్‌వలి, అత్తిలి చోరీ చేసిన పది మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. కేసుల దర్యాప్తులో ప్రతిభ చూపిన సి.ఐ. రమేష్‌తో ఆయా పోలీస్‌స్టేషన్ల సిబ్బందిని ఎస్పీ కె.శ్రీనివాసరావు అభినందించారు.

## నేటి నుంచి కారంపూడిలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు



**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ముఖ్యఅతిథులుగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొననున్నారు. హైస్కూల్ క్రీడాప్రాంగణాన్ని గత వారం రోజుల నుంచి క్రీడా ఉపాధ్యాయులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రాంగణంలో క్రీడాకారులకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు. 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు తమ క్రీడాకారులను తీసుకుని రానున్నారు. జిల్లా వ్యాయామ ఉపాద్యాయుల సంఘం కార్యదర్శి స్వర్ణబాబు హైస్కూల్లో వసతులు, క్రీడాకారులకు సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా ఉపాధ్యాయులను, ప్రభుత్వాన్ని కోరారు. క్రీడాకారులకు వసతులు కల్పించాలని తెలిపారు.

## సిబ్బంది పనితీరును పరిశీలించిన ప్రత్యేక అధికారి



**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా కార్యాలయానికి అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేకాధికారి సిద్ధలింగమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. సిబ్బంది అందుబాటులో ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, ఏపీఓ కోటిరెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది పాతూరి అజయ్, పి.వెంకయ్య, సచివాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు నాయక్, పి.సునీత, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్సవాల్లో మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు



**కారంపూడి, నవంబరు 22 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధనోత్సవాల సందర్భంగా ఉత్సవాలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక శాశ్వత మరుగుదొడ్లు, డ్రెస్సింగ్ రూముల పక్కనే నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. తెదేపా నాయకులు మస్తాన్‌జానీ దాతల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఉత్సవాల అనంతరం కూడా వచ్చే ఆచారవంతులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెదేపా నాయకులు తండా మస్తాన్ జాని తెలిపారు.

## చింతలతండా గ్రామ సర్పంచిగా లచ్చునాయక్

**విజయపురిసౌత్, నవంబరు 22 ప్రభాతవార్త:** చింతలతండా గ్రామ సర్పంచ్‌గా కేతావత్ లచ్చునాయక్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు



సర్పంచ్‌గా పనిచేసిన కేతావత్ శ్రీనునాయక్ వ్యక్తిగత, ఆరోగ్య కారణాల రీత్యా రాజీనామా చేయడంతో చింతలతండా గ్రామ సర్పంచ్‌గా లచ్చునాయక్ పదవి చేపట్టారు. అనంతరం లచ్చునాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా ముందుకు నడిపిస్తానని, గ్రామస్థుల సహాయ సహకారాన్ని మరువబోనని, అందరం కలిసి మెలసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు రమావత్ స్వామినాయక్, రమావత్ రాజ్‌కుమార్‌లు లచ్చునాయక్‌కు పుష్ప గుచ్ఛాలు అందించి, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ బాబురావు, హనుమానాయక్, హేమంత్, చంద్రనాయక్, మంత్రు నాయక్, హనుమ పూజారి, థావునాయక్, రమావత్ భగవాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## రజకులకు రక్షణ కరువైంది : మొగ్గ అనిల్‌కుమార్



**అమరావతి, నవంబర్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అత్తులూరి గ్రామంలో అగ్రవర్ణాల దాడిలో గాయపడిన తురకపల్లి గురవయ్య కుటుంబాన్ని శుక్రవారం అఖిలభారత రజక సంఘం అధ్యక్షులు మొగ్గ అనిల్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి పరమైన వేపచెట్టు ఆకులు రాలాయి అనే ఉద్దేశంతో బయ్యపునేని హనుమయ్య, అతని కుమారుడు ప్రేమ్‌కుమార్‌లు గురవయ్య కుటుంబంపై దాడి చేస్తే విషయాన్ని పోలీస్‌స్టేషన్‌లో తెలిపినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించడం దారుణమన్నారు. తక్షణమే గురవయ్య కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేవరకు పోరాడుతామని అనిల్‌కుమార్ తెలిపారు.

## పాటిబండ్ల పాఠశాల వార్షిక తనిఖీ

**పెదకూరపాడు, నవంబర్ 22 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి వై.ప్రసాదరావు, టి.సత్యనారాయణలు శుక్రవారం



మండలంలోని పాటిబండ్ల పాఠశాలలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని రిజిస్ట్రర్‌లను, రికార్డులను పరిశీలించారు. కొంత మంది విద్యార్ధులు చదవడం, రాయడం ఎవరైతే వెనుకబడి ఉన్నారో వారిపై దృష్టి పెట్టి మరింతగా విద్యాస్థాయి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే పాఠశాలలో టాయిలెట్స్‌కు రన్నింగ్ వాటర్ మేనేజ్‌మెంట్ సహకారంతో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. హెచ్‌ఎం ఇన్నారెడ్డి చొరవతో ఇద్దరు వాలంటీర్లను పెట్టి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. టీచర్లు జ్యోతి, వీరమ్మ, శివ, సిబ్బంది ఎన్.జయప్రకాష్, రవిలాల్ పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంతంలో క్రీడాకారులకు కొదవ లేదు

**పెదకూరపాడు, నవంబర్ 22 ప్రభాతవార్త :** పల్నాడు ప్రాంతంలో క్రీడాకారులకు కొదవ లేదని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ షేక్.మహబూబ్ బాషా అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ విద్య తనిఖీ నిర్వహించారు. రికార్డులను, రిజిస్ట్రర్‌లను పరిశీలించారు. వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన జిల్లాలో క్రీడా ప్రతిభకు కొరత లేదన్నారు. ఉన్నత స్థాయి క్రీడాకారులుగా విద్యార్ధులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో ప్రతి విద్యార్థి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తయారవుతుందన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సుజాత, రవి, నాగరాజు, శ్రీధర్, సత్యనారాయణ, వినోద్, రాధాకృష్ణ, మురళీధరరావు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి

### -నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని



నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి అనుబంధమైన పశుపోషణ అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా గోకులాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 85గోకులాలు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రెండు గెదెలక అయితే రూ.1.15లక్షలు, నాలుగు గేదెలకు అయితే రూ.1.85లక్షలు, ఆరు గేదెలకు అయితే రూ.2.30లక్షలు చొప్పున అందజేస్తుదన్నారు. రైతు వాటాగా పదిశాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. గోకులాల ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలో రూ.1.66కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అందుకు సంబంధించి అవసరమైన నిధులను కూడా ప్రభుత్వం నుంచి రాబట్టారన్నారు. వివిధ రోడ్ల మరమ్మత్తులకు రూ.1.40కోట్లు ఈ నెల 16వ తేదీన మంజూరు చేయించారన్నారు. ఇవన్నీ టెండర్ల ప్రక్రియలో ఉన్నట్లు చెప్పారు. గుంటూరు-చీరాల రోడ్డు మరమ్మత్తులకు రూ.20లక్షలు, జిబిసి రోడ్డు నుంచి బ్రాహ్మణకోడూరు రోడ్డు మరమ్మత్తులకు రూ.10లక్షలు, పొన్నూరు నుండి పాంఢ్రపాడు రోడ్డుకు రూ.5లక్షలు, నిడుబ్రోలు-గోవాడ రోడ్డుకు రూ.9లక్షలు, జీబిసి రోడ్డు నుండి జూపూడి వరకు కల్వర్టుల నిర్మాణానికి రూ.35లక్షలు, పొన్నూరు-పాంఢ్రపాడు రోడ్డులోని కల్వర్టుల వద్ద రిటైనింగ్‌వాల్ నిర్మాణానికి రూ.45లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సుమారు రూ.3కోట్ల పై చిలుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిజేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, చలంశెట్టి సీతారామయ్య, సౌపాటి వెంకట్రావు, గరిగంటి సాయిబాబు, గనిపిశెట్టి రామకృష్ణ, చిలకా రవి, మదు, గూడవల్లి ఏసుపాదం, సుబ్బారావు, మున్నంగి సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు తదితరులున్నారు.

## దోమల నివారణకు కృషి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** పట్టణంలో దోమల నివారణకు మునిసిపాలిటీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. అన్ని వ్యాధులకు మూలకారణమైన దోమల నివారణరకు నిడుబ్రోలు 14వ వార్డు, రజక చెరువులో శుక్రవారం దోమల నివారణకు కృషి యాంటి లార్వాను పిచికారి చేసినట్లు చెప్పారు. దోమల నివారణకు పట్టణంలో డ్రోన్ల ద్వారా యాంటీ లార్వా మందులను పిచికారి చేయించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మునిసిపాలిటీలోని కాలువల్లో సిల్ట్ తొలగించడం, మురుగు నిల్వలేకుండా ఉండేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పట్టణ పౌరులు, ప్రజలు సహకరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.



## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైంపై అవగాహన సదస్సు

**రొంపిచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైం పై శుక్రవారం అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సి.ఐ. ఎం.వి.చరణ్, మహిళా ఎస్.ఐ. అరుణ్, సైబర్ క్రైమ్ డేటాబేస్ అధికారి కొత్తపల్లి ప్రదీప్‌లు విద్యార్ధులకు పలు సూచనలు చేశారు. మొబైల్ ఫోన్‌కు వస్తున్న ఓటిపిలను మరొక వ్యక్తికి పంపించవద్దన్నారు. సందేహం వస్తే సైబర్ క్రైం అధికారికి తెలియజేయాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్‌లు ఇవ్వవద్దన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎదుటివ్యక్తి బలహీనతలను అదునుగా చేసుకొని సైబర్ క్రైమ్‌లు జరుగుతున్నాయన్నారు. కొన్ని సైబర్ క్రైంకు సంబంధించిన వివరాలను విద్యార్ధులకు తెలియజేశారు.

## కాపు వన సమారాధనకు వంగవీటిరాధకు ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు



**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :** పట్టణంలో ఈ నెల 24న జరగనున్న కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమానికి రావాలని రాష్ట్ర కాపు సామాజికవర్గ నేత వంగవీటి రాధాను ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం తెలియజేశారు. ప్రజా నాయకుడు వంగవీటి రంగా అభిమానులు పల్నాడు జిల్లా కేంద్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. రాధా రాక కోసం ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది సాంప్రదాయంగా నరసరావుపేటలో కాపు కార్తీక వన సమారాధన జరుగుతుందన్నారు. కార్తీకమాసంలో జరిగే ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని వంగవీటి రాధాను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

## ముగిసిన బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి దోహదం చేశాయి : నాగోతు శౌరయ్య




**నకరికల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి దోహదపడ్డాయని మాజీ ఎంపిపి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు అంటే విమర్శలు, ఆరోపణలు, ధూషణలు అనుకునే రోజుల్లో సభను ఎంతో హుందాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నడిపిన తీరు అద్భుతంగా ఉందన్నారు. ప్రజాధనంతో నిర్వహించే సమావేశాలు వృధా కానివ్వకూడదని, సమయపాలన పాటిస్తూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో విలువైన ప్రజా సమస్యలపై, అంశాలపై చర్చ చేసిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు విద్య, వైద్యం, వ్యాపార రంగాలకు ఊతం ఇచ్చే విధంగా ఉందన్నారు. వైద్య రంగానికి మూడవ స్థానం ఇవ్వడం ద్వారా ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. బడ్జెట్‌పై విమర్శలు చేసే వారు కనీస అవగాహన లేకుండా మాట్లాడటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా తీరుకు, ప్రజలు ఆశించిన పరిపాలన అంచనాలను ఒమ్ము చేయకుండా బడ్జెట్ సమావేశాలను నిర్వహించారని రాష్ట్ర పార్టీ కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.

## ప్రజల సౌకర్యార్థం ఆధార్ క్యాంపు

**నిజాంపట్నం, నవంబరు 22, ప్రభాతవార్తః** ప్రజలు తమ గుర్తింపు కార్డు అయిన ఆధార్ నమోదుకు ఇబ్బంది పడకుండా నిజాంపట్నం జడ్‌పి ఉన్నతపాఠశాలలో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశారని ఎంపిడిఓ నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం ఆధార్ క్యాంప్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ క్యాంప్‌ను అనేక మంది వినియోగించుకున్నారని చెప్పారు.



## ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీకి ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాటు



**వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు ఘన స్వాగతం పలికేందుకు వినుకొండ ప్రజానీకం, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటలకు శావల్యాపురం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వినుకొండ పట్టణంలోని శివయ్యస్థూపం సెంటర్ వద్ద భారీ బహిరంగ అనంతరం గంగినేని కల్యాణ మండపం నందు జీ.వీకి ఘన సన్మాన కార్యక్రమాలు ఏరా ్పటు చేశారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు, ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## నడిగడ్డలో తీవ్ర విషాదం



**వినుకొండ,నవంబర్22,ప్రభాతవార్త:** మండలంలోని నడిగడ్డ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నలుగురు శివస్వాములు స్థానానికి నేలబావి వద్దకు వెళ్ళగా ఇద్దరు స్వాములు ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందారు. ఈ ఘటనలో గ్రామానికి చెందిన చిట్టి మల్లికార్జున (20), కామసాని రామకృష్ణ (25) ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న సీఐ శోభన్‌బాబు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు దరా ్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బైక్ దొంగలు అరెస్టు




**నూజెండ్ల,నవంబర్22,ప్రభాతవార్త:** బైక్ దొంగతనాలకు పాల్పడుతన్న ఐనవోలు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను ఐనవోలు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. గ్రామానికి చెందిన ముద్దాయిలు లింగం యలమంద, కొమిరిశెట్టి రామాంజినేయులు ఇరువురు ఏడాది నుంచి వినుకొండ, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బైక్‌లను దొంగిలించినట్లు విచారణలో తేలిందని పోలీసులు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 5లక్షలు విలువ చేసే 8 బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ బి.వి కృష్ణారావు తెలిపారు.

## హౌస్‌హోల్డ్ జియోట్యాంగ్ తప్పనిసరిగా చేయాలి




**నూజెండ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష, సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 25లోపు హౌస్‌హోల్డ్, జియోట్యాగింగ్ చేయడం నూరు శాతం పూర్తి చేయాలని ఎంపిడివో ఉమాదేవి ఆదేశించారు. ప్రజలకు కూడా తప్పనిసరిగా ఈ ప్రక్రియలో పాల్గొనాలని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి షేక్ రబ్బాని, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు గురించి రైతులకు అవగాహన



**కొల్లూరు, నవంబరు 22 (ప్రభాతవార్త) :** కొల్లురు మండల పరిధిలోని చిలుమూరు గ్రామంలో శుక్రవారం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు గురించి రైతులకు అవగాహన తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తామని ఏవో తెలియజేశారు. తప్పని సరిగా ఈ పంట ఈకేవైసీ చేయించుకున్న రైతుల వద్ద నుండి మాత్రమే కొనుగోలు చేస్తామని ధాన్యం అమ్మే ప్రతి రైతు బయోమెట్రిక్ వేలిముద్రలు వేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు ధాన్యమును వాహనంలో లోడింగ్ చేసిన దగ్గర నుండి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ అయ్యే వరకు జిపిఎస్ పరికరాన్ని అమర్చి మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయవలెనని అన్నారు. ఒకవేళ రైతులు గోని సంచులు, హమాలి, రవాణా ఖర్చులు పెట్టుకుంటే ప్రభుత్వం లెక్కల ప్రకారం ఆ ఖర్చు మొత్తం నేరుగా రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ముతో సహా చెల్లించబడుతుందని కాబట్టి రైతులు తప్పని సరిగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న వరి పొలాల్లో పంట దిగుబడి "సున్నా"

**అమృతలూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** మండలంలోని పాంచాళవరం గ్రామంలో "ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం" కింద ఎంపిక చేసిన పొలాల్లో పంటకోత ప్రయోగం శుక్రవారం వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్వహించారు. గ్రామానికి చెందిన గోవాడ సాంబశివరావు పొలంలో 5 5 మీటర్ల వైశాల్యంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా పంట కోత దిగుబడి "సున్నా"గా నమోదు అయింది. అమెరె వాసు పొలంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించగా దిగుబడి "సున్నా"గా నమోదైయింది. వరి పంట కోత ప్రయోగాన్ని బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆయా రైతుల వరిపైరు పొలాల్లో వరి పంట కోత ప్రయోగంలో దిగుబడి "సున్నా" నమోదు అయిందని తెలిపారు. పంట కోత ప్రయోగంలో ఎఓ వి.లోకేశ్వరి, గ్రామ సర్పంచ్ పావులూరి హేమచంద్, ఎఇఓలు ఐ.శ్రీకాంత్, లక్ష్మీప్రసన్న, విఏఏ ఈశ్వర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




## 200 లీటర్ల బెల్లంఊట ధ్వంసం



**నిజాంపట్నం, నవంబరు 22, ప్రభాతవార్తః** నాటుసారా తయారీ చేసేందుకు నిల్వ ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నగరం సిఐ శ్రీరాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దిండి శివారు జంపానివారిపాలెంకు దక్షిణాన 2 కిలోమీటర్ల దూరంలో మడ అడవులు ఉన్న చోట నాటుసారా తయారీ కోసం 200 లీటర్ల బెల్లంఊట నిల్వ ఉంచారన్నారు. బెల్లంఊట, బట్టీని ధ్వంసం చేశామన్నారు. నాటుసారా తయారీ ,రవాణా, విక్రయం, కలిగి ఉండటం నేరమన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్‌సరఫరా నిలిపివేత


రేపల్లె(నిజాంపట్నం), నవంబరు 22, ప్రభాతవార్తః నియోజకవర్గంలోని పేటేరు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్ వరకు ఈనెల 23న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ పట్టణ ఎఇ ఎ శివనాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పెన్షన్‌దారులు నియమనిబంధనలు తెలుసుకోవాలి

**చెరుకుపల్లి, నవంబరు 22, ప్రభాతవార్త :** పెన్షన్ నగదు పొందే పెన్షన్‌దారులు అందరూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పెన్షన్ నగదు పంపిణీ నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుబాని శుక్రవారం తెలిపారు. పెన్షన్‌దారులు ఎవరైనా పెన్షన్ తీసుకొనకపోతే మరుసటి నెలలో రెండు నెలల పెన్షన్ పొందవచ్చని రెండోనెల కూడా తీసుకొనకపోతే 3 నెలలు మొత్తం నగదు పెన్షన్ పొందవచ్చన్నారు. ఒకవేళ 3వ నెలలోనూ తీసుకొనకపోతే పెన్షన్‌దారుల పెన్షన్‌రద్దు చేయబడుతుందన్నారు. పెన్షన్ సకాలంలో తీసుకోవాలన్నారు.

# కొండవీడుకోట ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చాలి : అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్22,ప్రభాతవార్త:** 700 సంవత్సరాల క్రిందటే రెడ్డిరాజుల రాజధానిగా వర్ధిల్లిన కొండవీడు కోట ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రతిష్టాత్మక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆభీష్టానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను అసెంబ్లీ సమావేశాలలోశాసనసభ్యుడు ప్రత్తిపాటి కోరటం జరిగింది. శుక్రవారం జరిగిన శాసనసభ సమావేశంలో పర్యాటక రంగంపై జరిగిన చర్చలో పురాతన చరిత్ర కలిగిన కొండవీడు కోట విశిష్టతను,పర్యాటక కేంద్రంగా కొండవీడును తీర్చిదిద్దటానికి ఉన్న అవకాశాలను ప్రత్తిపాటి సభకు వివరించారు. కొండవీడు కోటపైన సంవత్సరాంతం నీటితో ఉంటే మూడు సరస్సులు, ఊట భావి ఉన్నాయని, అలాగే శివాలయం, నరసింహస్వామి ఆలయం, లక్ష్మీదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, వేమన్నస్వామి ఆలయం, కత్తులభావి వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని ప్రత్తిపాటి వివరించారు. 2019లోకొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలోనే జరిగిందని,ఆ ఘాట్ రోడ్ ప్రారంభోత్సవ సమయంలో చంద్రబాబు ఘాట్ రోడ్ నిర్మాణాన్ని చూసి తిరుపతి ఘాట్‌రోడ్‌ను తలపించే విధంగా ఈ రోడ్డు ఉన్నదని ప్రశంసించారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. ఆ రోజు జరిగిన బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగిస్తూ చౌదవరం నుంచి టన్నెల్ ద్వారా 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న రహదారి నిర్మాణం చేపడతానని, కలకత్తా-చెన్నై జాతీయ రహదారి నుండి కేవలం నిమిషాల వ్యవధిలో పర్యాటకులు చేరుకునే విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి సభకు గుర్తుచేశారు. అక్కడ పెద్దగా అభివృద్ధి చేయకుండానే పర్యాటకులు పెద్దఎత్తున ఇప్పటికే వస్తున్నారని, పర్యాటక శాఖ మరింత దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తే రాజధాని అమరావతికి అత్యంత సమీపంలో ఉండే పెద్ద పర్యాటక కేంద్రంగా కొండవీడు



మారుతుందని ప్రత్తిపాటి తెలిపారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయం, స్థానిక ప్రజలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అక్కడ ఉన్న నవనీత కృష్ణుని ఏకశిలా విగ్రహం, ఆలయం శ్రీకృష్ణదేవరాయలు కాలంలో నిర్మించడం జరిగిందని, ప్రపంచంలో అటువంటి విగ్రహం ఎక్కడా లేదని, అందుకే సదరు ప్రాంతంలో ఆలయ నిర్మాణానికి ఇస్కాన్ సంస్థవారు ముందుకు వచ్చారని ప్రత్తిపాటి తెలిపారు. అలాగే అక్కడ గోల్కొండ హోటల్స్ నడికట్టు రామిరెడ్డి వంటి పారిశ్రామిక వేత్తలకు 10 ఎకరాలు కేటాయిస్తే, 5స్టార్ హోటల్ కట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ముందుకు వచ్చారని ప్రత్తిపాటి తెలిపారు. ఇంతటి ప్రాశస్తం ఉన్న కొండవీటి కోట ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా ఏర్పాటుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి శాసనసభలో తెలియచేశారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించుకునేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. మండల పరిధిలోని మునిపల్లె, వెల్లలూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు చేసే రైతే సేవా కేంద్రాలను ఆయన శుక్రవారం సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులు నియమ నిబంధనల మేరకు విక్రయించుకోవచ్చన్నారు. మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య మాట్లాడుతూ మండల, పట్టణ పరిధిలోని 22రైతు సేవా కేంద్రాలను ఐదు క్లస్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. పొన్నూరు పట్టణం, పచ్చలతాడిపర్రు, మునిపల్లె, పెదపాలెం, చింతలపూడి అని చెప్పారు. ఈ కేంద్రాలలో ఒక డిజిటల్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్, హెల్పర్ ఉంటారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవచ్చన్నారు.



రైతులు కేంద్రాలకు రాలేని పరిస్థితుల్లో వాట్సాప్ నెం:7337359375కు హాయ్ అని చెబితేచాలు..సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మీరు ఏ కేంద్రంలో ఏ రోజు, ఏ టైములో, ఏ రకం ధాన్యం, ఎన్ని బస్తాలు అమ్మదలుచుకున్నారో మెసేజ్ ఇస్తే స్లాట్ బుక్ అవుతుందన్నారు. నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉంటే మీ ధాన్యాన్ని సాధారణ రకం 100కిలోలు(క్వింటా) రూ.2,300చొప్పున, 75కిలోలు అయితే రూ.1,725చొప్పున, 40కిలోలు అయితే రూ.920చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గ్రేడ్-ఎ రకం అయితే 100కిలోలు రూ.2,320, 75కిలోలు రూ.1,740, 40కిలోలు రూ.928చోప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ప్రతినిధి ఎ.అరుణ తదితరులున్నారు.

# ఆత్మీయుల నడుమ జక్కా వర్థంతి

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతి వేడుకలు ఆత్మీయుల నడుమ ఘనంగా జరిగింది. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో శుక్రవారం జక్కా శ్రీనివాసరావు ప్రథమ వర్ధంతి వేడుకను నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొని జక్కా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జక్కాతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు.నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ 1982 బ్యాచ్ మిత్రులు తమ ఆత్మీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా నాయకులు కోట్ల శ్రీను, జమీర్, జిల్లా కాంగ్రెస్ శ్రేణులతోపాటు స్థానిక నాయకులు దాసరి నారాయణరావు, చక్కా శ్రీనివాసరావు, షేక్ కరీముల్లా, అజ్మతుల్లా, యేమినేని బ్రహ్మం,ప్రశాంతరాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మికుల ర్యాలీని జయప్రదం చేయండి

## -సిఐటియు జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న గుంటూరులో జరిగే రైతు కార్మికుల ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జి.విజయకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు.



వాటిని వెంటనే ఆపేవిధంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్‌బాబు మాట్లాడుతూ రాజధాని నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి చూపించి ఆర్థిక ఇబ్బందులను తొలగించాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. రైతులు పండించిన పంటలకు పెట్టుబడికి 50శాతం కలిపి గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలన్నారు. 26న గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌నుంచిజరిగే రైతు కార్మికుల ర్యాలీ సభను జయప్రదం చేయాలన్నారు.

# సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెట్టరాదు

## -రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టుల పెట్టడం చట్టరీత్యా నేరమని రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు అన్నారు. సోషల్ మీడియాలో వివాదాస్పదంగా పోస్టులు పెట్టిన పెదకాకానికి చెందిన షేక్ గోపిలాల్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 2020లో మాజీ ఎమ్మెల్యే కుటుంబంపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన నేపథ్యంలో అప్పట్లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆ కేసులో నిందితుడిగా ఉన్న గోపిలాల్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇదే కేసులో మరికొంతమందిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

# రేపు బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

**పొన్నూరు, నవంబర్ 22,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన శంకరమఠంలో బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ అధ్యక్ష,పూర్వాధ్యక్షులు గణపవరపు రామశాస్త్రి, పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 5గంటల నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరుగుతాయన్నారు. ఉదయం పదిగంటలకు ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు.పలువురు వేద విద్యార్థులకు నగదు పురస్కారాలు ఉంటాయన్నారు.సాయంత్రం ఆరు గంటలకు సహస్ర ప్రమిదయుక్త కోటి దీపోత్సవం జరుగుతుందన్నారు. బ్రాహ్మణ సంఘీయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో నరసరావుపేట విద్యార్థి ఆరుష్‌రెడ్డి ప్రతిభ

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణానికి చెందిన ఎం.మారుతీ ఆరుష్‌రెడ్డి జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో అద్భుతమైన ప్రతిభను చూపారు. వివరాలను శుక్రవారం తల్లిదండ్రులు డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ చెంచిరెడ్డిలు తెలియజేశారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సి కేర్ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ ఏఏవి రామలింగారెడ్డి మనుమడు ఆరుష్‌రెడ్డి గత కొన్నేళ్ళుగా ఆర్చరీ విద్యలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. గుజరాత్‌లో రెండు రోజుల క్రితం నిర్వహించిన పోటీలలో ఆరుష్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ చూపి బ్రౌంజ్ మెడల్‌ను సాధించారు. అండర్-14 విభాగంలో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రాతినిధ్యం వహించిన



ఆరుష్‌రెడ్డి బ్రౌంజ్ మెడల్ సాధించడం పట్ల పల్నాడు జిల్లాలోని ప్రముఖులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి ఆరుష్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

# వైకాపా నాయకుడు ఈశ్వరరెడ్డికి తీవ్ర గాయాలు

**నరసరావుపేట క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన వైకాపా నాయకులు ఈశ్వర్‌రెడ్డిపై కూటమి ప్రభుత్వం నాయకులు గొడ్డళ్ళతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఈ శ్వరరెడ్డిని ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ వైద్యశాలలో పరామర్శించి ధైర్యం చెప్పారు. పోలీసులు పట్టించుకోకపోవడం వలనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆగ్రహం



వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రతి రోజూ దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఐదు నెలల్లో ఇప్పటివరకు 7393 అత్యాచారాలు, దాడులు మహిళలపై జరిగాయన్నారు. ప్రభుత్వం ప్రజల రక్షణను పూర్తిగా గాలికి వదిలేసిందని, అత్యాచారాలు, హత్యలు చేయడంలో కూటమి ప్రభుత్వందే రికార్డు అన్నారు.

# ఎన్టీఆర్ టిడ్కో గృహలలో నివసించేవారికి సదుపాయాలు కల్పించాలి

## -కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన కౌన్సిలర్ సుజాత

**చిలకలూరిపేట, నవంబర్22,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ టిడ్కో గృహలలో నివసించేవారికి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత, క్లస్టర్ ఇన్‌చార్జి జంగా వినాయకరావులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించారు. టిడ్కో గృహల సముదాయంలో అంగన్‌వాడి పాఠశాలను ఏర్పాటుచేయాలని, అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ ఔట్‌పోస్ట్‌ను



శాశ్వతంగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గృహలలో నివసించేవారు కూడా తమ గృహలున్న ప్రాంతాలను వారు శుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు.

# మండల యుటిఎఫ్ నూతన అధ్యక్షునిగా యరగళ్ళ

**నిజాంపట్నం, నవంబరు 22, ప్రభాతవార్త:** యుటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం స్థానిక శాఖాకార్యాల యంలో జరిగాయి. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షునిగా యరగళ్ళ శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా ఎండి హుస్సేన్, కోశాధికారిగా యు కుమార్, గౌరవాధ్యక్షునిగా సిహెచ్ గణేష్‌రావులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జె వినయ్‌కుమార్ మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం,



సామాజిక స్పృహ యుటిఎఫ్ లక్ష్యమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుక్కా బాపయ్య మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దు,రీ గ్రూప్‌స్కేల్ సాధించటంలో యుటిఎఫ్ విశేష కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సహఅధ్యక్షు లు ఒ నాగరాజు, ఎన్ సుధారాణి, డి హరి బాబు, మాలిక్, కె రాజేష్, మార్క్, ఒ మహేశ్వరరావు, సాంబయ్య, సుబ్బారావు, ఆంజనేయులు, సుభానిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు వైద్యుల సూచనలు పాటించాలి

## -మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

**కొల్లిపర, నవంబరు 22 (ప్రభాతవార్త) :** దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ మందులు వాడుకోవాలని



మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజిషయన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీ సుధ మాట్లాడు తూ బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఎఫ్‌పిసి క్యాంపులో మండలంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్య సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎల్‌హెచ్‌పి సరళ, ఎఎన్ఎం శ్యామ్‌జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు, డిఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆశా, కార్యకర్తలు కృష్ణకుమారి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాల పంపిణీ

**కొల్లిపర, నవంబరు 22 (ప్రభాతవార్త) :** రైతుకు కనీస మద్దతు ధర, కార్మికులకు కనీస వేతనం కోసం ఈనెల 26న గుంటూరులో జరిగే ప్రదర్శనలో రైతులు, కార్మికులు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి కోరారు. శుక్రవారం వల్లభాపురం, మున్నంగి, కొల్లిపరలో రైతులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. వ్లలభాపురం పేరంటాళ్ళమ్మ గుడివద్ద శివసాంబిరెడ్డి రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధరలు



లేనందున రైతాంగానికి ఏటా షుమారు రూ.3లక్షల కోట్ల మేరా నష్టం వాటిల్లుతుందన్నారు. స్వామినాధన్ కమీషన్ సిఫార్సులను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం లేదన్నారు. రైతులు, పేదలకు భారం కలిగించే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి, పగలకొట్టండని చెప్పిన కూటమి నాయకులు బలవంతంగా బిగించడాన్ని వ్యతిరేకించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని హెచ్చరించేందుకు జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి, వంగా శివారెడ్డి, కొండా సాంబిరెడ్డి, కేసరి మాధవరెడ్డి, కొండా లక్ష్మీరెడ్డి, లంకిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోతవరం గ్రామంలో 24నుండి అబ్దుల్‌భాష ఉరుసు

**చిలకలూరిపేటరూరల్, నవంబర్22,ప్రభాతవార్త:** మండలంలోని పోతవరం గ్రామంలో ఈనెల 24వతేదిన మౌలానా మౌలి మహ్మద్ అబ్దుల్‌భాష73వ ఉరుసు అబ్దుల్ ఖుద్దూష్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు షేక్ మస్తాన్‌వలి శుక్రవారం తెలిపారు. 25వతేది సోమవారం దీపారాధనలు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా 24వ తేది రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభిస్తారని అన్నారు. అబ్దుల్‌భాష వనమూలికలతోతయారు



చేయబడిన మాత్రలు ఇచ్చి జబ్బులు నయం చేసేవారని,రోగుల వద్దనుంచి డబ్బులు తీసుకోకుండా వైద్యం అందించేవారు. కులమతం బేధం లేకుండా అందరికి వైద్యంతో పాటు భూత వైద్యం కూడా చేసి వారి బాధలనుంచి విముక్తులను చేసేవారన్నారు. కావు ఈ ఉరుసు మహోత్సవంలో చిలకలూరిపేట ప్రాంత ప్రజలందరూ పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**నరసరావుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం వ్యవసాయ అధికారులు, రైతులతో దర్శి నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి పొలం బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతన్నల అభివృద్ధి కోసం సబ్సిడీ విత్తనాల పంపిణీని నిర్వహిస్తున్నామన్నారు. పంటలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామన్నారు. ఎగుమతులకు సంబంధించి మంత్రులు అనుమతులను తీసుకు వచ్చారన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధిక



ధరలకు ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు నగదును అకౌంట్‌లో జమ చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి మోడీ సహకారంతో రైతుల పంటల బీమా, వ్యవసాయానికి సబ్సిడీ, సబ్సిడీతో ట్రాక్టర్లు, పనిముట్లు అందిస్తున్నామన్నారు. దళారులను ఎట్టి పరిస్థితులలో సహించబోమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు బాలాజీనాయక్, బాలకృష్ణ, అరుణ, రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి: పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ పరిధిలో సైబర్ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మాచర్ల రూరల్, పట్టణ పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్‌కు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించకుండా ఉంటే మంచిదన్నారు. మొబైల్‌కు వచ్చే లింకులు క్లిక్ చేయడం



వల్ల ఖాతాల్లో నగదు చోరీకి గురయ్యే అవకాశం ఉందన్నారు. అపరిచిత వ్యక్తులు, బ్యాంకు అధికారులమని చెప్పి మోసగించి ఓటీపీల సమాచారాన్ని తెలుసుకుని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రజలు చైతన్యం కలిగి ఉండాలన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. నేరాల నియంత్రణకు పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సైబర్ క్రైమ్, గంజాయి మాదక ద్రవ్యాల వంటి చర్యలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. ఎస్పీ శ్రీనివాసరావు వెంట గురజాల డీఎస్పీ జగదీష్, పట్టణ సీఐ ప్రభాకర్, రూరల్ సీఐ షేక్ నఫీజ్‌బాషా, పట్టణ ఎస్సై సంధ్యారాణి, తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

## - మునిసిపల్ కమిషనర్ వేణుబాబు

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు దుకాణాలను, వ్యాపార సంస్థలను, హోటళ్లను సందర్శించి పన్నులు బకాయిలు చెల్లించాలని హెచ్చరించారు. ఇప్పటికే పట్టణంలో పన్ను బకాయిలు పెద్ద మొత్తంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. పన్ను బకాయి దారులకు నోటీసులు అందజేశారు. పన్నులు సకాలంలో



చెల్లిస్తే మున్సిపాలిటీ ద్వారా పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలు దుకాణాలను, వ్యాపార సముదాయాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పట్టణంలోని మునిసిపల్ దుకాణాలకు బహిరంగ వేలం

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘం ఆధీనంలోని దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. మున్సిపాలిటి పరిధిలోని ఆయా దుకాణాలకు ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం జరుగుతుందన్నారు. కూరగాయల మార్కెట్, సంద్రి మార్కెట్, జంతు వధశాలల వద్ద రుసుము వసూలు చేసుకునేందుకు వేలం జరుగుతుందన్నారు. ఈ వేలానికి తగిన ధరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ వైద్యశాల వద్ద షాపింగ్ కాంప్లెక్సులో 10 దుకాణాలకు కూడా వేలం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

# ఓటరు జాబితాలో మార్పులుంటే సరిచేసుకోండి

**మాచర్ల, నవంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టరు, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 23, 24 తేదీల్లో ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. ప్రతి పోలింగ్‌స్టేషన్ వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నూతన ఓటరు నమోదుకు, ఫొటో, చిరునామా, తదితర మార్పులు, ఓటరు కార్డుల్లో తప్పులు చోటు చేసుకుంటే ప్రజలు ఆయా బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు చనిపోయిన ఓటర్లను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. మార్పులు, చేర్పులకు సంబంధించి 6, 7, 8 ఫారాల ద్వారా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ప్రత్యేకాధికారి జగదీశ్వరరెడ్డి

**వెల్దుర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** అధికారులు విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రత్యేకాధికారి జగదీశ్వరరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల పరిధిలోని పట్లవీడు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వరరెడ్డి శుక్రవారం ప్రభుత్వ



కార్యాలయాలను సందర్శించారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని, హెల్త్ క్లినిక్‌ను, పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో పరిస్థితిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలు లేకపోవడంతో అంగన్‌వాడీ టీచర్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించి, విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీఓ ప్రసాదరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# నాటుసారా తయారీదారులపై ఉక్కుపాదం

## - ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి

**వెల్దుర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** నాటుసారా తయారీదారులపై ఉక్కుపాదం మోపినట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.రవికుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిషేధిత నాటుసారా అమ్మకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వెల్దుర్తి, దుర్గి మండలాల పరిధిలోని గుండ్లపాడు, పర్లపాయితండా,



చంద్రకుంట తండాల్లో దాడులు నిర్వహించి 3 వేల లీటర్ల నాటుసారా బట్టీలను ధ్వంసం చేసి, ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సారా తయారీకి బెల్లం అమ్మిన దుకాణ దారులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మాచర్ల ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిదిలోని 17 బెల్టు షాపులపై కేసు నమోదు చేసి 55.5 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని 17 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పల్నాడు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గద్దె సూర్యనారాయణ, కె.మణికంఠ, గురజాల, మాచర్ల సీఐలు రేఖ, ఎన్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**సత్తెనపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :** కోర్టు విధులను సత్తెనపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం బహిష్కరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో న్యాయ వాదులు మాట్లాడారు. తమిళనాడులో న్యాయవాదిపై హత్య, విశాఖపట్నంలో మహిళా న్యాయ విద్యార్థినిపై లైంగిక దాడిని ఖండించారు.



న్యాయవాది శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక బిల్లు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాటిబండ్ల రవి, మన్నెం వెంకటేశ్వరరావు, నాగూర్‌బాబు, కళ్ళం వీరభాస్కర్‌రెడ్డి, అన్నెం వెంకట కృష్ణారెడ్డి, చావలి బాలకోటయ్య, జూపల్లి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

జె వెంకట మురళి



## డిసెంబర్ 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రతి పాఠశాలలో నిర్వహించాలి



**బాపట్ల, నవంబర్22, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి పాఠశాలలో డిసెంబర్ 7వ తేదిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ తెలిపారు..మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.వీక్షణ సమావేశం ద్వారా జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజయ్యారు.ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.ప్రయోగాత్మకంగా ప్రతి నియోజకవర్గానికి ఐదు పాఠశాలలను ఎంపిక చేసి అందులోని విద్యార్థులందరికీ హెల్త్ కార్డులు ఇస్తామన్నారు.ఒడి వైపు ఒక అడుగు తల్లిదండ్రులతో ముచ్చట్లు కార్యక్రమాలు నిర్వహణపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో విద్యార్థుల ప్రొగ్రెస్ కార్డులపై చర్చించాలని అధికారులను ఆయన ఆదేశించారు.విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించాలన్నారు.ప్రజా ప్రతినిధులంతా ఒక పాఠశాలలోనే గాకుండా ప్రతి పాఠశాలలోనూ ఎవరో ఒకరు హాజరయ్యేలా చూసుకోవాలన్నారు.ఆ పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను ఆహ్వానించాలన్నారు.విద్యార్థుల ప్రోగ్రెస్‌పై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించిన తదుపరి విద్యార్థుల తల్లులతో రంగవల్లులు ఏర్పాటు చేయాలన్నారు.మధ్యాహ్న భోజనంలో తల్లిదండ్రులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ త్రీ స్టార్,టూ స్టార్,వన్ స్టార్ క్యాటగిరీలలో ఆయా పాఠశాలలను ఉంచాలన్నారు.నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ఈ విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.ప్రతి విద్యార్థికి అపార్ ఐడి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి విద్యాశాఖ అధికారులు,మున్సిపల్ కమీషనర్ రఘునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి బాలికలలో రక్తహీనత పూర్తిగా అరికట్టాలి

**బాపట్ల, నవంబర్22, ప్రభాతవార్త:** కిశోరి బాలికలలో రక్తహీనత పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.కిశోరి వికాసం కార్యక్రమంపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిశోరి బాలికల



విద్య,ఎదుగుదల,ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని అన్నారు.11నుంచి 18సంవత్సరాలలోపు బాలికలను కిశోరి వికాసం పరిధిలోకి తీసుకు రావాలన్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 64.8శాతం రక్తహీనత ఉన్నట్లు సర్వేలున్నాయన్నారు.ఆ మేరకు కిశోరి బాలికలు పౌష్టికాహారం తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు.బాలికలలో స్వయం రక్షణ,ఆత్మస్థైర్యం, ఆరోగనయం మెరుగుపడేలా చైతన్య పరచాలన్నారు.ముఖ్యంగా బాల్యవివాహా లను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. ఇబ్బందులలో ఉన్న బాలికలను గుర్తించి వారికి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు.బాలల హక్కులు పరిరక్షణకై అనేక చట్టాలు ఉన్నాయన్నారు.1098 చైల్డ్ లైన్ అమల్లో ఉన్న విషయాలపై బాలలకు అవగాహన కల్పించాలన్నారు.ఇందుకోసం ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు,ఐటి,పాలిటెక్నిక్ కళాశాలలో సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటు అయ్యిందన్నారు.మండల స్థాయిలో ఎనిమిది మందితో కమిటీని సత్వరమే ఏర్పాటు చేయాలన్నారు.అలాగే గ్రామ స్థాయిలో ఏడుగురు అధికారులు ఉండేలా కమిటీ నిర్మాణం జరగాలన్నారు.ఈనెల 26వ తేదిలోగా జిల్లాస్థాయి శిక్షణ పూర్తి చేయాలన్నారు.మండల స్థాయిలో ఈనెల 27నుంచి 30వ తేదిలోగా శిక్షణలు పూర్తి చేయాలన్నారు.కౌమర దశలో ఉన్న బాలికల ఎదుగుదలకు సంరక్షణ కల్పించాలన్నారు. కిశోరిబాలికలు 36.4%విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నారన్నారు.గ్రామ మండల స్థాయిలో కమిటీలు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి అన్నారు. జిల్లాస్థాయి కమిటీ నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కమిటీలోని జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం

### -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త: పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం ఇంటి నిర్మాణాలకు రూ 1.80లక్షలు మాత్రమే అందించేవారని బాలాజీ గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఈ పథకం క్రింద ఎంపికైన వారికి పెరిగిన నిర్మాణ వ్యయాల కారణంగా రూ 2.50లక్షలు అందించనున్నారని ఆయన వెల్లడించారు. దీనితో పాటు గత ప్రభుత్వ హయంలో ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలు పూర్తిచేసుకున్న నిర్మాణదారులకు బిల్లులు కూడా మంజూరు చేయవచ్చునని తెలిపారు. టిడ్కో గృహాలలో మిగిలిన వసతులు కూడా కల్పించనున్నట్లు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపేదల ఇళ్లపై జగన్ పగబట్టారని అన్నారు. అర్హులు అందరికి ఇళ్లు ఇస్తాం, మాది పేదల ప్రభుత్వం అంటూ గత ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి జగన్ వివిద నివేదికలు,ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో ప్రారంభించిన అన్ని పథకాలను పక్కన పెట్టారని బాలాజీ దుయ్యబట్టారు. టిడ్కో ఇళ్లపై జగన్ శీతకన్ను వేశారని గుర్తుచేశారు. మరోవైపు జగనన్న కాలనీల పేరుతో సెంటు భూమిని ఊరికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రదేశాలలో కేటాయింపులు చేశారన్నారు. ఇందులోనూ కోట్లాది రూపాయిల అవినీతికి పాల్పడ్డారని బాలాజీ మండిపడ్డారు. అందుకే జగన్ హయంలో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని బాలాజీ తెలిపారు.

## గణపవరం తులసీ వనంలో భాజపా ఆధ్వర్యంలో అన్నదానం



**నాదెండ్ల, నవంబర్22, ప్రభాతవార్త:** గణపవరం తులసీ వనం వృద్ధాశ్రమంలో బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు కుమారుడు వరుణ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు డి పుల్లయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపురెడ్డి లక్ష్మీణ్, చిలకలూరిపేట మండల మైనారిటి అధ్యక్షులు పోతవరం సుభాని, బిజెపి నాయకులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, గుమ్మా బాలకృష్ణ, జె రాయుడు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించిన జెకెసి కళాశాల లా విద్యార్థులు

**చిలకలూరిపేటటౌన్, నవంబర్22, ప్రభాతవార్త:** విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి భారత చట్టాలపట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగిఉండాలని



గుంటూరు జెకెసి లా కళాశాలకు చెందిన విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో త్రిపురం సురేంద్ర ప్రసాద్, కె పుల్లారావు, పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ హింస, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైం,మహిళల అక్రమ రవాణా, ప్రభుత్వం నుంచి పౌరులు పొందే సేవలు, హక్కులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు యం నాగేశ్వరరావు, నాయకులు యం సాయినాయక్, గోపి, మనోహర్, నాయుడు సాయిశ్రీనాథ్, యాసిన్, జెకెసి లా కళాశాల విద్యార్థులు సయ్యద్ షక్రియా, లహరి, సింధూ, శ్రావణి, శైలేష్, లావణ్య, హారికలు పాల్గొన్నారు.

## చట్టసభలలో 33శాతం బిసిల రిజర్వేషన్ అమలుపై మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి గోపి



**చిలకలూరిపేట, నవంబర్22, ప్రభాతవార్త:** చట్టసభలలో బిసిలకు 33శాతం రిజర్వేషన్ అమలుపై శాసనసభలో తీర్మానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తీర్మానం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవితను జాతీయ బీసి సంక్షేమసంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఆలా గోపి, పలువురు నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి బోకే అందచ

## పింఛనుదారు మణిస్తే జీవిత భాగస్వామికి పింఛన్ మంజూరు



**బాపట్ల, నవంబర్22, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పింఛనుదారు మరణిస్తే జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయబడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పెన్షన్ పొందుతూ తేది 01.11.2024న లేదా తరువాత మరణించిన పింఛనుదారు జీవిత భాగస్వామికి తేది01.12.2024నుండి ఫించన్ పొందుటకు అర్హత పొందగలరని ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని ఆయన అన్నారు.ప్రతి నెల పెన్షన్ పంపిణీ పూర్తయిన తర్వాత చెల్లించని పెన్షనర్ల వివరాలు గుర్తించే విధంగా ఒక మొబైల్ యాప్‌లో నమోదు చేయబడి ఉంటాయన్నారు.పెన్షన్ పొందుటకు మరణించిన జీవిత భాగస్వామి యొక్క వివరములు ఎస్ఎస్ పెన్షన్ పోర్టల్ లోని డబ్ల్యుఈఎ,డబ్ల్యుడబ్ల్యుడిఎస్ లాగిన్‌లో జీవిత భాగస్వామి పెన్షన్ను ప్రాసెస్ చేయవచ్చునన్నారు.అర్హులైన దరకాస్తుదారులు పించను మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ దరఖాస్తులను ఎంపిడివో,మున్సిపల్ కమీషనర్లు పరిశీలించి అర్హత ప్రకారం మంజూరు చేస్తారన్నార.ఈ విధంగా దఖాస్తు చేసుకున్న జీవిత భాగస్వాములకు ప్రతి నెల 15వ తేది లోపు పెన్షన్ మంజూరు చేయబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.

## ఆయిల్ మిల్లులలో అధికారుల తనిఖీలు

**నరసరావుపేట క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న ఆయిల్ మిల్లులపై గత రెండు రోజులుగా కొనసాగుతున్న తనిఖీలు శుక్రవారం కొనసాగాయి. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలను నిర్వహించారు. పట్టణంలోని లేపాక్షి, చాముండేశ్వరి, అమృత ఆయిల్ మిల్లులపై దాడులు నిర్వహించి ఆయా మిల్లుల్లో శాంపిల్స్‌ను అధికారులు సేకరించారు. ఆయా శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపుతున్నామన్నారు. గతంలో పంపిన శాంపిల్స్‌లో 17 కేసుల్లో నూనె కల్తీ జరిగినట్లు గుర్తించామన్నారు. ఆయా మిల్లులపై కేసులు కట్టి చర్యలు తీసుకున్నామన్నారు. ఆయిల్ కల్తీలు చేసినా, రీ ప్యాకింగ్‌లో సరైన వివరాలు లేకుండా ప్యాక్ చేసినా ఖచ్చితంగా చర్యలు ఉంటాయని జిల్లా అధికారి లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## హజ్‌యాత్రపై అణుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రులను సస్పెండ్ చేయాలి : ఎంఐఎం

**నరసరావుపేట టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త :** హజ్‌యాత్రపై అణుచిత వ్యాఖ్యలు చేసిన కూటమి ప్రభుత్వం మంత్రులను సస్పెండ్ చేయాలి ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్ వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీయాత్రకు పోయినట్లు హజ్‌యాత్రపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్నారు. హజ్‌యాత్రను చులకన భావంతో మాట్లాడటమే కాక సామెత అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వంద తప్పులు చేస్తేనే హజ్‌యాత్రకు వెళ్తారని అనడం శోచనీయమన్నారు. బిజెపితో స్నేహం చేయడం వలనే ఇటువంటి వ్యాఖ్యలను కూటమి ప్రభుత్వ మంత్రులు చేస్తున్నారని ఎంఐఎం నాయకులు మౌలాలి విమర్శించారు.

## ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఖచ్చితంగా ఉండాలి



**బాపట్ల, నవంబర్22, ప్రభాతవార్త:** ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఖచ్చితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల 19వ తేది నుండి డిసెంబర్ 10వ తేది వరకు నిర్వహించుచున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ అధికారులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమాజంలోని రుగ్మతలపై అవగాహన కలిగి ఉండాలి

**పిట్టలవానిపాలెం, నవంబర్22, ప్రభాతవార్త:** నేటి సమాజంలో మారుతున్న పరిస్థితులు దృష్ట్యా మహిళల,చిన్నారులపై అనేక లైంగిక దాడులు జరగటం మనం నిత్యం సామాజిక మాధ్య మంలలో చూస్తున్నామని ఇలాంటి పరిస్థితులల్లో ఇలాంటి దుశ్చర్యలు నుండి ఎవరికి వారు ఎలా



రక్షించుకోవాలని చందోలు గ్రామంలోని నీలి బంగాయర్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ సూపర్‌వైజర్ అరుణ కుమారి ఆధ్వర్యం లో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థినినులకు బాల్య వివాహాల గురించి ఫోక్సో చట్టం గురించి,వ్యక్తిగత పరిశుభ్రతపై పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాల్యా వివాహల వల్ల జరిగే నష్టాలు గురించి ప్రొటక్షన్ ఆఫీసర్ శ్రీప్రియ వివరించారు.బాల్యవివాహాలు అనుకొని పరిస్థితుల్లో తల్లిదండ్రులు వల్ల జరుగుతుంటే 1098 అనే హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.ఇలా చేస్తే సంబంధిత శాఖ ఆ బాల్య వివాహం జరగకుండా ఆపటం జరుగుతుందన్నారు. లీగల్ అడ్వైజర్ మౌనిక మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ఎంతో ముఖ్యం అన్నారు.ఇతర అనవరస విషయాల పై దృష్టి పెట్టకుండా కేవలం చదువుపై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలు అధిరోహించటానిక అవకాశం ఉంటుందన్నారు.అంతే కాకుండ విద్యార్థి దశలో పౌష్టికాహారం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పౌష్టికాహారం ఏ సమయంలో ఎలా తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యు సుకన్య కుమారి,మహిళా పోలీస్‌లు శివమ్మ,లక్ష్మీ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, అంగన్వాడి కార్యకర్తలు అతహార్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కర్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

**కర్లపాలెం, నవంబర్22, ప్రభాతవార్త:** కర్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల మరుగుదోడ్లను శుభ్రం చేస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతున్న శివమన అనే పారిశుద్ధ్య కార్మికురాలని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు పరిశుభ్రత ద్వారా 80శాతం వ్యాధులు నియంత్రించవచ్చని అన్నారు.సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కొవడం ద్వారా రోగాలను కడిగేయచ్చని అన్నారు.చేతులు శుభ్రంగా లేకపోతే క్రిములు,బ్యాక్టీరియా,వైరస్‌లు మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరిరంలోకి వెళ్తాయని దీని కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు.సబ్బుతో చేతులు కడుకున్నప్పుడు 7రకాల సూత్రాలను పాటించాలని చేతులు కడిగే సమయంలో చేతి గోళ్ళు సందుల్లో ఎలాంటి మురికి లేకుండా ఉండేలా శుభ్రపరచుకోవాలని ఆహారం తీసుకునే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేయాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన చాలా సార్లు వినే ఉంటామని నిజంగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముండుద మన చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ ప్రతినిధి వి భగవాన్ దాస్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్ కుమార్,ఎం వీర జ్యోతి,ఎం శ్రీనివసరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో వాహనాల తనిఖీ



**కర్లపాలెం, నవంబర్22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కర్లపాలెం జాతీయ రహదారిపై శుక్రవారం ముకుంద టీస్టాల్ వద్ద మోటారు వాహనాల తనిఖీ అధికారి వెంకట రంగారావు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు.వాహన ధృవీకరణ పత్రాలను అందరూ క్రమం తప్పకుండా నిర్వహణ చేసుకోవాలని గడువు ముగిసిన ఇన్సూరెన్స్ ను వెంటనే పునరుద్దరించుకోవాలని ఆయన డ్రైవర్లకు తెలియజేశారు.

## దివ్యాంగుల కోసం ప్రత్యేక స్పందన

కర్లపాలెం, నవంబర్22, ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాలతో ప్రతి 3వ శుక్రవారం దివ్యాంగులకు ప్రతి 4వ శుక్రవారం ఎస్టీలకు ప్రజా ఫిర్యాదుల(స్పందన)దినోత్సవం నిర్వహిస్తామని తాహాశీల్దార్ సుందరమ్మ తెలిపారు.తాహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె



ప్రత్యేక స్పందన కార్యక్రమా న్ని నిర్వహించారు.దినిని దివ్యాంగులు,ఎస్టీలు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.దీనిలో భాగంగా దివ్యాంగులకు ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో అగ్రగామిగా లింగాల

**వత్సవాయి నవంబర్ 22 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమ దత్తత గ్రామాలైన లింగాల , గంగవల్లి, పోచవరం గ్రామాలు అగ్రగామిగా నిలిచినట్టు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టిడి జనార్ధన్ తెలిపారు. తమ దత్తత గ్రామాలైన లింగాల, గంగవల్లి, పోచవరం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. 85%సభ్యత్వ నమోదతో ఈ గ్రామాల్లో రాష్ట్రవ్యాప్తంగా అగ్రగామిగా సాధించడం పట్ల ఆయన తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. తన స్వగ్రామమైన లింగాల గ్రామంలో 1380 ఓటర్లు ఉండగా ఇప్పటికే 1130 మంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్నీ తీసుకున్నట్లు తెలిపారు. ఒక గ్రామంలో 85 శాతం మంది సభ్యత్వం తీసుకోవడం ఒక రికార్డుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ఒక్కొక్క మెట్టు మరలా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నట్లు వీటి పట్ల ప్రజలంతా సంస్తృప్తిగా ఉన్నారని అన్నారు. ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ తీసుకోవడం ఒక గౌరవప్రదమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు తొండపు జగన్ మోహన్‌రావు కట్టా నరసింహారావు మల్లెల గాంధి, దత్తత గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫ్రైడే డ్రైడే పాటించటం వల్ల దోమల, లార్వాల నిర్మూలన



**ఎ కొండూరు, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** ఎన్.టి.ఆర్ జిల్లా డి.ఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్ సుహాసిని సూచనల మేరకు ఎ. కొండూరు మండలంలో దోమల నిర్మూలన లార్వా నిర్మూలించడం కోసం ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం వల్ల దోమల నిర్మూలన, దోమల లార్వాలను నిర్మూలించడానికి సాధ్యపడుతుందని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతిబాబు తెలిపారు. మండలంలోని పాతకొండూరు గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి తిరిగి లార్వా వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం వడ్డించే తీరును విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశీలించి దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎస్.ఓ. మేడం ఎస్.కె. మీరున్నిసాను డాక్టర్ మోతిబాబు ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పి.హెచ్.సి డాక్టర్ స్వాతి, మలేరియా సబ్ యూనిట్ అధికారి బాబు వలి, ఎ.ఎన్.ఎం. శిరీష, ఎం.పి.హెచ్.ఎ.లు నాగేశ్వరరావు, సువర్ణరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైలైఫ్ జ్యువెల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం





**విజయవాడ, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** విజయవాడలో అతి పెద్ద ప్రదర్శనగా నిలిచి 100 కంటే ఎక్కువ బ్రాండ్లను ప్రదర్శించే హైలెవల్ ఎగ్జిబిషన్ నోవోటెల్ హోటల్లో శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈనెల 22, 23, 24 తేదీల్లో జరిగే ఈ ప్రదర్శనను శుక్రవారం నటి తేజస్వి మావిడాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి ఏబిపి డొమినిక్ ప్రసంగిస్తూ అద్భుతంగా రూపొందించిన వజ్రాభరణాలు, టెంపుల్ జ్యువెలరి, బంగారు ఆభరణాలు, ప్లాటినం ఆభరణాలు, ఫ్యూజన్ ఆభరణాలు, వివాహ ఆభరణాలు తదితర ఆభరణాలు ఎన్నో ప్రీమియం వెరైటీలను, శ్రీలంక, థాయిలండ్, దుబాయ్, దక్షిణాఫ్రికా, సింగపూర్, యుకె, యుఎస్ఎ, ఇతర ప్రాంతాల ఉత్పత్తులు ఈ ప్రీమియం ప్రదర్శనలో పొందవచ్చన్నారు.

## డిసెంబర్ 21 నుండి ఏపి ఫ్లవర్‌షో

**విజయవాడ, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** డిసెంబర్ 21 నుండి 26 తేదీ వరకు ఏపి ఫ్లవర్‌షోను విజయవాడలోని సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నట్లు ఎస్‌విజిఆర్ ఈవెంట్స్ ఆర్గనైజర్ గరిమెళ్ళ జానకి రామయ్య వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో క్రాస్‌రోడ్డు రెస్టారెంట్లో ఈ మేరకు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రాష్ట్రాల నుండి నర్సరీ వారు ఆర్గానిక్ ప్రొడక్టులు, ఎరువులు, ఫుడ్‌ప్రొడక్స్ ను ప్రదర్శిస్తారని ఉదయం 10 నుండి రాత్రి 10 వరకు జరిగే ఈ సందర్శనలో చామంతి 4 రకాలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అందరూ సందర్శించాలన్నారు.

## తెదేపా నేత శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన శావల దేవదత్



**ఎ కొండూరు, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** ఎన్.టి.ఆర్ జిల్లా ఎ కొండూరు మండల తెలుగుదేశం పార్టీ బిసి నాయకుడు చీమలపాడు టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్‌కు పితృవియోగం కలగడంతో ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శావల దేవదత్ శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని శంకర్ భరోసా కల్పించారు. ఏ సమయంలో నైనా తనకు ఫోన్ చేసి సాయం పొందవచ్చని ఆపదలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం పుల్లారావు, తిరువూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మేకల రామారావు (జాన్) ఎ కొండూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఆదాం షరీఫ్, బూత్ కన్వీనర్ బెజవాడ ఆదిశేషు, టిడిపి సీనియర్ నాయకులు వీరయ్య బెజవాడ పూర్ణచంద్రరావు పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 24న జీ తెలుగులో మారుతి నగర్ సుబ్రహ్మణ్యం

**అమరావతి, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** ఈనెల 24న మారుతి నగర్ సుబ్రహ్మణ్యం సినిమాను మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారం చేస్తున్నట్లు జీతెలుగు చానెల్ ప్రతినిథులు ప్రకటించారు. ఆదివారం కొత్త సినిమాతో అలరిస్తామన్నారు. ప్రధాన పాత్రల్లో రావురమేష్, ఇంద్రజ జంటగా, అంకిత్‌కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలకపాత్రలతో కామెడి, ఎమోషనల్ మేళవింపుతో మెప్పించిన మారుతినగర్ సుబ్రహ్మణ్యం సినిమాను తప్పక వీక్షించాలన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చెయ్యాలి

### -జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :** రైతులకు, ఉపాధి కూలీలకు మేలు జరిగే విధంగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చెయ్యాలని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ కోరారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో రాజగోపాల్ మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఐజిఎస్ పనులు గ్రామాలకు ఒక వరప్రసాదమని, వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ పనులు ఉపాధినిచ్చి వారి కుటుంబాలను ఆదుకుంటున్నాయన్నారు. అదే విధంగా పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రోడ్లు వేయటం జరిగిందని, అలాగే ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే బాగుంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సూచించారు. కూలీలకిచ్చే కార్డుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, గత ప్రభుత్వం కాలేజీ విద్యార్థులకు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారికి, జైల్లో ఉన్న ఖైదీలకు కూడా కార్డులు ఇచ్చిందని ఇలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలని రాజగోపాల్ కోరారు. ఇందుకు మంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ రైతులకు, ఉపాధి హామీ కూలీలకు మేలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## ఆర్యవైశ్య ప్రముఖులు కల్వకుంట్ల సాయిబాబా హఠాన్మరణం



**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, ఎస్‌జిఎస్ కళాశాల పాలకవర్గ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల సాయిబాబా శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను-విమల దంపతులు, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు తదితర ప్రముఖులు సాయిబాబా నివాసానికి వెళ్ళి పార్థివ దేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## డిసెంబర్ 3న ఐక్యూ ఫ్లాగ్‌షిప్ ఐక్యూ 13 ఆవిష్కరణ

**అమరావతి, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** డిసెంబర్ 3న స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్‌తో ఐక్యూ ఫ్లాగ్‌షిప్ ఐక్యూ 13 ఆవిష్కరిస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు తెలిపారు. స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన ఐక్యూ 13 అధునాతన కెమేరా సామర్థ్యాలు, అద్భుత డిజైన్, పొడిగించిన బ్యాటరీ లైఫ్ ఇమ్మర్సివ్ డిస్ప్లే టెక్నాలజీలతో మెరుపు వేగవంతైన పనితీరుతో ఉత్తమ పనితీరు, డిజైన్‌లతో వినియోగదారులకు సాటిలేని అనుభవాన్ని అందిస్తుందన్నారు.

23-11Pg5exN.qxd:23-11Pg5exN.qxd 01/01/01 7:49 AM Page 1



# మహా 'సీఎం' ఎవరు?

## ఎవరికివారే తామే అంటున్న కూటమి నేతలు



**ముంబయి, నవంబరు 22:** ఓట్లలెక్కింపు దగ్గరకు వచ్చిన తరుణంలో ఇపుడు మహారాష్ట్రలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది చర్చనీయాంశంగా మారింది. పార్టీల సమాహారంగా మారిన రెండువైపుల ఎవరికివారే తమకే అవకాశం అని చెప్పేసుకుంటున్నారు. అటు మహాయుతికూటమి చూస్తే ఇద్దరు ముఖ్యమంత్రులు ఇప్పటికే పదవుల్లో కొనసాగారు.మరో డిప్యూటీసిఎం ఈసారి ఎలాగైనా తనకే రావాలన్న లక్ష్యంతోఉన్నారు. ఇక కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహావికాస్ అఘాడి పరంగాచూస్తే ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది అంతుబట్టకుండా ఉంది. గతంలో ఎంవిఎ కూటమికి శివసేన ఠాక్రే తరపున ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం వహించిన సంగతి తెలిసిందే. 288 మంది సభ్యులున్న అసెంబ్లీకి పోలింగ్ ఒకే విడతగా ముగిసిన సంగతి తెలిసిందే. అటు ఎంవిఎ, ఇటు మహాయుతి ఎవరికివారే తమదే గెలుపు అని జోస్యంచెప్పుకుంటున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంవిఎ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. పోలింగ్ తీరును చూస్తేనే కాంగ్రెస్ గెలుపు ఖాయం అని స్పష్టం అయిందని చెప్పుకొచ్చారు. అదే మిత్రపక్షం శివసేనలో కీలకనేత సంజయ్‌రౌత్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది మిత్రులందరూ కలిసి ఖాయం చేస్తారని ఎంవిఎ మెజార్టీ సాధించిన తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. రాజ్యసభ ఎంపి కూడా అయిన సంజయ్‌రౌత్ మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ ఒకవేళ సిఎం అభ్యర్థి నానా పాటోల్ అని చెప్పి ఉండవచ్చుని అందుకే ఆయన అలా మాట్లాడి ఉండవచ్చన్నారు. మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ మహాయుతి అధికారం చేపడుతుందని చెప్పినా ఇపుడు ఆ కూటమిలో ముఖ్యమంత్రి ఎవరవుతారన్నది సందేహమే. బిజెపి హైకమాండ్ చేతుల్లోనే నిర్ణయం ఉంటుంది. శివసేనను చీల్చి ప్రత్యేక కూటమిగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇవ్వడంతో ముఖ్యమంత్రిగా పనిచేసారు. అయినా కూడా ట్రాక్ మారకూడదన్న లక్ష్యంతో బిజెపి అంతకుముందు సీఎంగా పనిచేసిన దేవేంద్ర ఫడ్నవీస్ ను డిప్యూటీ సిఎంగా ఉండాలని కోరడంతో అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. అయితే షిండేశిబిరానికి ప్రతినిధి సంజయ్ శిర్సత్ మాట్లాడుతూ అసెంబ్లీఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి అవుతారన్న లక్ష్యంతోనే ప్రచారంచేసినట్లు చెప్పారు. ఓటర్లు షిండేకే మొగ్గుచూపించారని అందువల్ల మహారాష్ట్ర సీఎంగా షిండే సరైన వ్యక్తి అని ఆయన అన్నారు. ఇక బిజెపినేత ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈసారి మహారాష్ట్ర సీఎం కావడం ఖాయం అని అన్నారు. ఎన్సీపీ నేత అమోల్ మిత్కరి మాత్రం తమ పార్టీ అధినేత డిప్యూటీ సిఎం అజిత్‌పవార్ సీఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్న నాయకుడని అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా మా ఎన్సీపీ కింగ్ మేకర్‌గా నిలుస్తుందని మిత్కరి అన్నారు. అయితే ఫడ్నవీస్ మాట్లాడుతూ మహాయుతిలోని అన్ని పార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారన్నారు. ఎంవిఎలో ఉన్న భిన్నాభిప్రాయాల దృష్ట్యా దారేకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపి ప్రణితి షిండే ఆమె తండ్రి సుశీల్‌కుమార్ షిండే ఉద్ధవ్‌ఠాక్రే నామినీకి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిని బలపరిచిన అంశాన్ని గుర్తుచేసారు. సోలాపూర్ జిల్లాలోనే ఒక అభ్యర్థికి ఈ పరిస్థితి ఎదురయిందన్నారు. ఇలాంటి అంతర్గత వైషమ్యాలు ఎంవిఎను ఇప్పటికీ ఎప్పటికీ వదలవని అందువల్లనే బిజెపి మరింత సులువవుతుందని అన్నారు. ఒక్కొక్క పార్టీ చర్చలు లేకుండా సీఎం అభ్యర్థిని ఎలానిర్ణయిస్తారన్నారు. నానా పాటోల్ కు సిఎంకావాలన్న అభిలాష ఎక్కువ ఉండవచ్చుని,అయితే ఆయన కలలు ముంగేరీ లాల్‌కే హసీన్ సప్నే వంటివేనన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ తుదినిర్ణయంకానేకాదని అత్యధికంగా మహాయుతి విజయం ఖాయమని చెప్పారన్నారు.

## ఎంవిఎ నేతలందరూ కలిస్తే ఒక్కరోజులోనే సీఎం అభ్యర్థి నిర్ణయం: పైలట్



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎంవిఎ కూటమిలో ఉన్న పార్టీల నేతలందరూ సమిష్టి ఆలోచనలతో ఉంటే ఒక్కరోజులోనే తమ కూటమి సిఎం అభ్యర్థి నిర్ణయం అవుతుందని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్‌పైలట్ అన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీలన్నీ కలిసి సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారని, ఓట్లలెక్కింపుముగిసిన తర్వాత ఫలితాల ఆధారంగానే తమ కూటమి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ ఆయన్ను మరాఠ్వాడా ప్రాంతానికి ఇన్‌ఛార్జిగా నియమించింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో విస్తృతంగా ఆయన ప్రచారం నిర్వహించారు. హర్యానా ఓటమి తర్వాత పార్టీ పాఠాలునేర్చుకుని మరింతగా ప్రజల్లోకి వెళ్లిందని, మహారాష్ట్ర, జార్ఖండ్‌ల పరంగా చూస్తే అక్కడిపరిస్థితి వేరు అని ఆయన చెపు తున్నారు. ఓటర్లలో మహారాష్ట్రలో మార్పు రావాలని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వారి ఆకాంక్షలమేరకు నడవడంలేదని తెలుసుకున్నారన్నారు. అందువల్లనే ఎంవిఎకు మొగ్గుచూపించారన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వ మార్పిడి తథ్యమని పైలట్ స్పష్టం చేసారు. 55 బహిరంగసభలు నిర్వహించామని, వాటిలో రెండు డజన్లకుపైగా మహారాష్ట్రలోనే ఉన్నాయన్నారు. జార్ఖండ్‌లో సిట్టింగ్ సీఎంను జైలుకు పంపించాలనినిర్ణయించారని, చివరకు న్యాయం జరిగిందని సుప్రీంకోర్టు ఊరట కల్పించిందన్నారు. బిజెపికి జార్ఖండ్‌లో ఛాన్స్ లేనేలేదన్నారు. రెండురాష్ట్రాల్లో కూడా ఇండియా కూటమినేతలు అధికారంలోకి వస్తారన్నారు. రెండు రాష్ట్రాల్లోను ఇండియా కూటమి గెలిచిన పక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని స్థిరంగా ఉంచాలా, అస్థిరపరచాలా అన్నది మాచేతుల్లో లేదని వారి కూటమిలో ఉన్న వివాదాలే అందుకు దారితీసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అనేక అంశాల్లో ఎన్డీయేమిత్రులు ఏకాభిప్రాయంతో లేరని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొన్ని బిల్లులు అందుకే విత్‌డ్రా అయ్యాయన్నారు. గడచిన పదేళ్లలోకూడా ఇదేపరిస్థితి ఉందని అందువల్లనే ప్రజలు విసుగుచెంది మార్పును కోరుకుంటున్నారన్నారు.



## నాటి కాంగ్రెస్ విధానాలే నేటి అశాంతికి మూలం

### కాంగ్రెస్‌నేతల విమర్శలపై జెపి నడ్డా ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 22:** మణిపూర్‌లో నేటి అలర్లకు ప్రధాన కారణం కాంగ్రెస్ ధోరణులేనని, అక్రమ చొరబాటుదారులనుప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీయేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆరోపించారు. మణిపూర్ అశాంతిని కాంగ్రెస్ రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటున్నదని, మల్లిఖార్జున్ ఖర్గే రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరడం చూస్తుంటే ఆనాడు ప్రోత్సహించిన విధానాలనుమళ్లీ పునరుద్ధరించాలన్నట్లుగా ఉందని అన్నారు. మణిపూర్‌పరంగా కేంద్రం విఫలం అయిందని ఖర్గే చెప్పడం విడ్డూరంగా ఉందని ఆనాడు కాంగ్రెస్ హయాంలోనే స్థానిక సమస్యలను నిర్లక్ష్యంచేయడం వల్లనే ఇపుడు ఈపరిస్థితి వచ్చిందని అన్నారు. మణిపూర్ సమస్యను సంచలనంచేసేందుకు కాంగ్రెస్ పార్టీపదేపదే విఫల యత్నంచేసిందని చెప్పిన నడ్డా ముందుమణిపూర్‌లో శాంతిస్థాపన లక్ష్యంగానే పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. విదేశీ మిలిటెంట్లకు భారత్‌లో చొరబాట్లు ప్రోత్సహించిన కాంగ్రెస్ ఇపుడు మణిపూర్‌పై మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. ఆనాటి హోంమంత్రి పి.చిదంబరం అప్పటి మిలిటెంట్ ఏజెన్సీలతో సంతకాలు చేసిన సంగతిని మరిచిపోవద్దని నడ్డా ధ్వజమెత్తారు. ఆదేశంలో అరెస్టులు తప్పించుకునేందుకు మిలిటెంట్లు అందరూ భారత్‌లో చొరబడుతున్నారని, ఆనాడు కాంగ్రెస్ వారిని ప్రోత్సహించిందని, ఇపుడు తమ ప్రభుత్వం వాటిని కట్టడిచేస్తున్నట్లు వెల్లడిచేసింది. కాంగ్రెస్ చేసిన తప్పిదాలను ఇపుడు తమ ప్రభుత్వం సరిచేస్తోందని, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం మణిపూర్‌లో శాంతిని తీసుకువచ్చేందుకు కృషిచేస్తోందని అన్నారు. ఎన్‌ఐఎ దర్యాప్తు ముమ్మరం అవుతున్నదని దేశంలోనే అత్యంత సమర్ధవంతమైన ఏజెన్సీ ఎన్‌ఐఎ అని ఆయన కితాబునిచ్చారు. ఇలాంటి కల్లబొల్లి కబుర్లతోప్రజల్లోకి వెళ్లడం మానుకోవాలని ఆయన అన్నారు. యుపిఎ హయాంలో అనాలోచిన విధానాలే నేటి అశాంతికి కారణం అయ్యాయన్నారు. ఈశాన్యప్రాంతం గడచిన పదేళ్లలోనే ఆర్థికవ్యవస్థపరంగాను, భద్రత, హెల్త్‌కేర్, విద్య పరంగా ఎంతో వృద్ధిని సాధించిందని మోడీ ప్రభుత్వ హయాంలోనే ఇది సాధ్యం అయిందన్నారు.

## జల్,విద్యుత్,వైద్యం, వయోవృద్ధులకు నెలసరి వెయ్యి..ఆప్ వచ్చే ఎన్నికలకు హామీలు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఢిల్లీ అసెంబ్లీఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న సందర్భంలో ఆప్ పార్టీ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. ఉచితాలపై చర్చా ప్రచారాన్ని ప్రారంభించింది. కేజ్రీవాల్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరుగుతున్నప్పటికీ ఎన్నికలకు మాత్రం సమాయత్తం అవుతోంది. బిజెపి పరంగా ఉచితాలపై చర్చకు సవాల్‌చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన ఉచితాలు ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఇచ్చిన ఉచితాలపై చర్చకు సవాల్‌చేస్తున్నది. కేజ్రీవాల్ మాట్లాడుతూ తమ పార్టీ జిల్లాస్థాయిలోను, బూత్‌స్థాయిలో కార్యకర్తలకు కూడా ఈ ప్రచారంతో ఓటర్లకు చేరువ అవుతుందని 65వేలకుపైగా బూత స్థాయిలో సమావేశాలునిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలకు ఉచిత విద్యుత్, మంచినీరు, విద్య, మొహల్లా క్లినిక్‌ల్లో ఉచిత వైద్యం, మహిళలకు బస్సు ప్రయాణం వయోవృద్ధులకు 1000 రూపాయలు ఆర్థికసాయం వంటివి ఉన్నాయి. గడచిన పదేళ్లలో ఢిల్లీ ఓటర్లకు బిజెపి ఏంచేసిందో గుర్తుచేసుకోవాలని ఇంటింటికీ ప్రచారంచేయాలని కేజ్రీవాల్ ప్రణాళిక వేసారు. అలాగే బిజెపి సుమారుగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మనం అమలుచేసిన ఉచితాలను ఏ ఒక్క రాష్ట్రంలోకూడా అమలుచేయలేదని కేజ్రీవాల్ వివరించారు. ఎందుకంటే బిజెపికి అమలుచేసే ఉద్దేశ్యమే లేదని అందువల్లనే అమలుచేయడం లేదని ఇపుడు మనం ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, హర్‌దీప్‌పూరి కల్లబొల్లి హామీలు ఇస్తున్నారని, గడచిన ఎన్నికల్లో పూర్వాంచల్ ప్రజలకు ఇలాంటి హామీలే ఇచ్చారని అన్నారు. అనధికార కాలనీలకు రిజిస్ట్రేషన్లుచేస్తామని ప్రకటించారని, కనీసం ఒక్కటి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని అన్నారు. ముందస్తు వ్యూహంతోనే ఎన్నికలకు వెళుతున్నామని 11 మంది అభ్యర్థులను అందుకే ముందుగా ప్రకటించామని కేజ్రీవాల్ గుర్తుచేసారు. ఇప్పటినుంచే ఆప్‌నుంచి బిజెపికి బిజెపి, కాంగ్రెస్‌లనుంచి ఆప్‌లోకి వలసలు ప్రారంభం కావడం ఆప్ ఎన్నికల రాజకీయాలను ప్రారంభించిందని ఈ వలసలు స్పష్టం చేస్తున్నాయి.

# జాతీయ అత్యవసరపరిస్థితి విధించాలి

## ఒకరిపై ఒకరు విమర్శలకు ఇది సమయం కాదు: ఢిల్లీ కాలుష్యంపై రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశ రాజధాని ఢిల్లీ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరడంపై కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. వాయుకాలుష్యం పెరగడంపై అటు బిజెపి నేతృత్వంలోని కేంద్రం, ఢిల్లీలో ఆప్‌ప్రభుత్వం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నవేళ ఈ సంక్షోభం పరిష్కరించేందుకు అందరూ ఐక్యంగా స్పందించాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఢిల్లీలో కాలుష్య పరిస్థితులను జాతీయ అత్యవసరపరిస్థితిగా ఆయన పేర్కొన్నారు. ఇండియాగేట్‌వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి మాట్లాడారు. ఉత్తర భారతంలో నమోదవుతున్న గాలి కాలుష్యంపై రాజకీయ విమర్శలు నిందలు వేసుకోడానికి ఇది సమయం కాదన్నారు. కాలుష్యనివారణకు తక్షణ సామూహిక చర్యలు అవసరమని పేర్కొన్నారు. కాలుష్యం కారణంగా తన కళ్లుకూడా మండుతున్నాయంటూ వ్యక్తిగత అనుభం వివరించారు. వాయుకాలుష్యానికి సామాన్య ప్రజలే ఎక్కువ ప్రభావితులవుతున్నారని తెలిపారు. అత్యంత బలహీనవర్గాలు, పేదలపైనే వాయుకాలుష్యం వినా శకరమైన ప్రభావంచూపుతోందని, ఈ విషపూరితమైన గాలిని తప్పించుకోలేక అనేక కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని, ఉత్తరభారత్‌లో ఉన్నప రిస్థితులతో పర్యాటకం పడిపోయిందని, ప్రపంచంలో భారత్ ఖ్యాతి క్షీణిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కాలుష్యమేఘాలు వందల కిలోమీటర్లు విస్తరించాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు, కంపెనీలు,నిపుణులు, పౌరులనుంచి జాతీయయస్థాయిలో సమిష్టి స్పందన అవసరమని రాజకీయ నిందలు కాదని, విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని పరిశుభ్రంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను గుర్తించాలనిసహచర ఎంపిలకుసూచించారు. వాయుకాలుష్యరూపంలోముంచుకొస్తున్న ముప్పును అరికట్టడానికి కలిసి కట్టుగాచర్చించి నిర్ణయాలు తీసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.



## మణిపూర్‌కు మరో పదివేల కేంద్ర బలగాలు

**ఇంఫాల్, నవంబరు 22:** మణిపూర్‌లో రగులుతున్న జాతుల మధ్యవైరం కట్టడికోసం కేంద్రం మరో పదివేలమంది సైనికులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం కేంద్ర దళాలు 288 కంపెనీలవరకూ ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఉన్న దళాలకు తోడు 90 కంపెనీల సిబ్బందిని పంపించామని, మొత్తం 10,800 మందివరకూ కేంద్ర బలగాలున్నాయని, మణిపూర్‌లో మొత్తం 288 కంపెనీలు మొహరించినట్లు మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ విలేకరులకు తెలిపారు. పౌరుల ఆస్తులు, వారి ప్రాణ రక్షణ కోసమే మేం బలగాలను పంపిస్తున్నట్లు తెలిపారు. వీరందరినీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నట్లుచెప్పారు. మణిపూర్‌లో జాతులవైరం తీవ్రంగా ఉన్న ప్రాంతాలు మొత్తం కవర్‌చేస్తామని, పరిస్థితిని తక్షణమే అదుపులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఉన్నట్లు భద్రతా సలహాదారు చెప్పారు.

# ఇండో-అమెరికా సంబంధాలు పటిష్టం

## అదానీ కేసు వల్ల తలెత్తిన సంక్షోభాన్ని అధిగమిస్తాం: వైట్‌హౌస్



**వాషింగ్టన్, నవంబరు 22:** ప్రముఖ పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదవడం సంచలనంగా మారింది. సౌర విద్యుదుత్పత్తి సరఫరా ఒప్పందాలు చేసుకునేందుకు భారత్‌లో రూ. 2,029 కోట్ల లంచాలు ఇచ్చారని, ఆ సొమ్ము కోసం తప్పుడు సమాచారం ఇచ్చి అమెరికాలో నిధులు సేకరించారని అదానీ సహా 8 మందిపై కేసు నమోదైంది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని విశ్వాసం వ్యక్తం చేసింది. శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరీన్ జీన్ పియర్ తన రోజువారీ మీడియా సమావేశంలో అదానీ గ్రూప్ వ్యవహారం గురించి స్పందించారు. 'అదానీపై కేసు నమోదైన విషయం మా దృష్టికి వచ్చింది. ఈ ఆరోపణలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయ శాఖనే సరైన సమాచారం ఇవ్వగలదు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు ఎప్పటిలాగే బలంగా ఉన్నాయి. అనేక అంశాలపై పరస్పర సహకారం అందించుకుంటున్నాం. మిగతా సమస్యల మాదిరిగానే ప్రస్తుత సంక్షోభాన్ని కూడా ఇరు దేశాలు అధిగమించగలవు. ఇరు దేశాల మధ్య బంధం బలమైన పునాదిపై నిలబడింది' అని కరీన్ విశ్వాసం వ్యక్తం చేశారు. లంచాల సొమ్ము కోసం తప్పుడు సమాచారమిచ్చి అమెరికాలో నిధులు సేకరించారని.. అదానీ గ్రూప్ ఛైర్మన్ అదానీతోపాటు సాగర్ అదానీ, వినీత్ ఎస్.జైన్, అజూర్ పవర్ సిఇఒ రంజిత్ గుప్తా ఈ లంచాల పథకానికి సూత్రధారులని పేర్కొంది. ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం (ఎఫ్‌సిపిఎ) కింద వీరికి సహకరించిన మరో ఐదుగురిపైనా కేసులు నమోదు చేసింది. ఈ కేసులో గౌతమ్ అదానీతోపాటు సాగర్ అదానీపైనా బుధవారం అమెరికాలో అరెస్టు వారంట్లు జారీ అయినట్లు కొన్ని వార్తా సంస్థలు వెల్లడించాయి. 20 యేళ్లలో 2 బిలియన్ డాలర్ల పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా వీరంతా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 'ఉన్నతస్థాయి' వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు నివేదికలో ఆరోపణలు ఉన్నాయి.



# భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీల నిలిపివేత

## కెనడా ప్రభుత్వం వెల్లడి

**ఒట్టావో, నవంబరు 22:** భారత్ వెళ్లే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో అదనపు తనిఖీలు చేపట్టడాన్ని విరమించుకుంది. కెనడా నుంచి భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీలు నిర్వహిస్తామని ఇటీవల ఆ దేశ మంత్రి తెలిపిన విషయం తెలిసిందే. అందుకోసం మిగతా ప్రయాణికుల్లా కాకుండా భారత్ వెళ్లే వారంతా కొన్ని గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకోవాలని సూచనలు కూడా చేసింది. తాజాగా ఈ నిర్ణయాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించింది.

నవంబరు 1 నుంచి 19వ తేదీల మధ్య లో ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణిం చొద్దని ఖలిస్తానీ వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లకు 40 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని పన్నూ అన్నాడు. అందుకే ఆయా తేదీల్లో ఆ సంస్థ విమానాల్లో ప్రయాణిం చొద్దంటూ ఓ విడియో సందేశంలో పేర్కొన్నాడు.

ఈ నేపథ్యంలో కెనడా మంత్రి అనితా ఆనంద్ మాట్లాడుతూ 'ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారత్‌కు ప్రయాణించే వారికి అదనపు భద్రతా తనిఖీలను పెంచాం. ఈ చర్యలు అమలులో ఉన్నప్పుడు కొన్ని ఆలస్యాలు చోటుచేసుకోవచ్చు' అని మంత్రి వెల్లడించారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని కెనడా ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా సైనికులు

### కిమ్‌కు రష్యా రిటర్న్ గిఫ్ట్: యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా



**మాస్కో, నవంబరు 22:** ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో తన సైనికులను పంపి ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు సహకరిస్తున్నారు. ఆయనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఉత్తర కొరియాకు యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా చేశారని దక్షిణ కొరియాకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై వెయ్యి రోజులు దాటింది. కానీ ఇంతవరకు ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే.. ఉద్రిక్తలు ఎక్కువ అవుతున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉత్తర కొరియా 10 వేల మందికిపైగా సైనికులను పంపిందని అమెరికా, దక్షిణకొరియా వెల్లడించాయి. అందుకు ప్రతిగా కిమ్‌కు పుతిన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందుతుందా..? అని అమెరికా దాని మిత్రదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ తరుణంలో యాంటీ ఎయిర్ మిస్సైల్స్ అందినట్లు దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ డైరెక్టర్ షిన్ వోన్సిక్ మీడియాకు వెల్లడించారు. అలాగే వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందుతోందని చెప్పారు. అణ్వాయుధాలు, క్షిపణులకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతను కూడా రష్యా.. కొరియాకు బదలీ చేసే అవకాశాలు ఉన్నాయని సియోల్, వాషింగ్టన్ ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదిలా ఉంటే.. ఉత్తర కొరియాకు ఇటీవల రష్యా మరి కొన్ని గిఫ్ట్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎలుగుబంట్లు, ఒక ఆఫ్రికన్ సింహం, బాతులు సహా వివిధ రకాల పక్షులు, జంతువులను అందించింది. కొరియా ప్రజలకు పుతిన్ ఇచ్చిన గిఫ్ట్ అంటూ ఈ చర్యను రష్యా అభివర్ణించింది. దీనికి సంబంధించి చిత్రాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. రష్యా, ఉత్తర కొరియా బంధం రోజురోజుకూ బలోపేతం అవుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు దేశాలు ఒక దానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తర కొరియా మీడియా ఇటీవల వెల్లడించింది. ఈ యేడాది రష్యాలో కిమ్.. ఉత్తరకొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 యేళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధిచేసుకొనే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు.

## ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం!

### ఒక్కొక్కటి 1250 నుంచి 1500 డాలర్లు



**వాషింగ్టన్, నవంబరు 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. అందులో భాగంగా ఎలక్ట్రిక్ గిటార్‌ల వ్యాపారాన్ని ప్రారంభించారు. అయితే ఆ గిటార్లలో కొన్నింటిపై ట్రంప్ సంతకం చేసినవి ఉన్నాయి. ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ వ్యాపారాన్ని ప్రకటించారు. ఈ గిటార్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ గిటార్స్ వెబ్‌సైట్ వెల్లడించింది. మొత్తం 1,300 గిటార్లు విక్రయిస్తుండగా అందులో దాదాపు వెయ్యికి పైగా గిటార్లు సాధారణమైనవి. వాటిని 1,250 డాలర్ల నుంచి 1,500 డాలర్లకు విక్రయిస్తుంది. ట్రంప్ సంతకం చేసిన గిటార్లు సొంతం చేసుకోవాలంటే మాత్రం 10వేల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే అవి కేవలం 275 మాత్రమే ఉండటం గమనార్హం. ఈ గిటార్‌లను ఎంతో ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గిటార్‌లలో అమెరికా జెండా, ఈగల్ బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే స్లోగన్‌ను ముత్యాలతో రాసి పొదిగినట్లు వెబ్‌సైట్ పేర్కొంది. గిటార్‌లోని 45 నంబరు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌ను సూచిస్తున్నది. ఇదిలా ఉండగా ట్రంప్ ఇటీవల తన చిత్రాన్ని ముద్రించిన యుఎస్‌డి 100 వెండి నాణేలను విక్రయించిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఎన్నికల ప్రచారర్యాలీ లో భాగంగా ఆయన గాడ్ బ్లెస్ ది యూఎస్ఎ బైబిల్ అనే పుస్తకాలు, స్పీకర్ కాన్ అనే కొత్త ట్రంప్ బ్రాండెడ్ స్నీకర్లు, ట్రంప్ వాచ్ కలెక్షన్ అంటూ వజ్రాలు పొదిగిన గడియారాలను విక్రయించారు. అధ్యక్షుడిగా గెలిచిన అనంతరం మరో వ్యాపారాన్ని ప్రకటించడం గమనార్హం.

# ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

## ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతి

### తొమ్మిదిమందికి తీవ్ర అస్వస్థత

**సాంగ్లి, (మహారాష్ట్ర), నవంబరు 22:** మహారాష్ట్రలోని సాంగ్లిజిల్లాలో ఉన్న ఒక ఎరువుల కర్మాగారంలో గ్యాస్ లీక్ కావడంవల్ల ముగ్గురుచనిపోగా మరో తొమ్మిది మందికి తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలోచేరారు. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈప్రమాదం జరిగింది. మైన్మార్ కెమికల్ కంపెనీలో ఉవ్వెత్తున గ్యాస్ లీక్‌కావడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. గ్యాస్ లీక్ అయిన తర్వాత ప్లాంట్‌లో పెద్ద ఎత్తున మొటలు లేచాయి. రసాయన




వాయువులను కూడా బయటికి పంపించడంతో అందరూ అస్వస్థతకు లోనయినట్లు తేలింది. 12 మంది వరకూ ఈ యూనిట్‌లోపనిచేస్తున్న ఉద్యోగులపై గ్యాస్ లీక్‌ప్రభావం పడింది. ఇద్దరు మహిళలు, మరో సెక్యూరిటీగార్డు అక్కడే చనిపోయారు. మరో తొమ్మిది మందిని ఆసుపపత్రికి తరలించినట్లు సీనియర్ ఇన్‌స్పెక్టర్ సంగ్రామ్ షేవాలే అన్నారు. లీక్ అయిన గ్యాస్ అమ్మోనియాగా భావిస్తున్నట్లు సంగ్లీ ఎస్ఎస్‌పి సందీప్‌ఘుగే చెప్పారు. ఏడుగురిని సహ్యాద్రి ఆసుపత్రిలో చేర్పించామని వారిలోఐదుగురు ప్రస్తుతం ఐసియులో చికిత్సపొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మరణించిన ఇద్దరువమిళలు సుచితా ఉథాలే(50)సంగ్లిలోని యేతగాంవ్ ప్రాంతానికిచెందినవారు కాగా 26 ఏళ్ల మసూర్ గ్రామానికి చెందిన నీలమ్ రేత్రేకర్ కూడాచనిపోయిందని అధికారులు గుర్తించారు.

23-11pg6exHMNWJQEP.qxd:23-11pg6exHMNWJQEP.qxd 01/01/01 9:08 AM Page 1



# 2036 ఇండియాలో ఒలింపిక్ పోటీలు

## కేంద్ర క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే




శ్రీకాళహస్తీశ్వరాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త** భారత దేశంలో 2036లో ప్రపంచం గర్వించదగేటట్లు ఒలింపిక్ క్రీడలను నిర్వహిస్తామని కేంద్ర క్రీడల సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. మంత్రి శుక్రవారం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రధాని మంత్రి నరేంద్రమోదీజీ ప్రపంచ దేశాలు క్రీడల అభివృద్ధి పరుగులు తీస్తుందని గుర్తించి భారత దేశంకు గుర్తింపు తీసుకురావటానికి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. నేడు ప్రపంచ దేశాల్లో భారత దేశ క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల ప్రోత్సహాకాలను అందిస్తుందని వివరించారు. రక్షా నిఖిల్ ఖడ్సే రక్షా నిఖిల్ ఖడ్సే

**ప్రతి చోట కేంద్రం నిధులతో క్రీడా మైదాన్‌లు:** భారత దేశంలోని యువ క్రీడాకారులకు వారి వారి అభిరుచి శ్రద్దను బట్టి ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఏ రాష్ట్రం నుంచి అయినా ప్రతిపాదనలు వస్తే నిధులు అందిస్తున్నామని మంత్రి ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి క్రీడలకు సంబంధించి నిధులు మంజూరు చేయటంలో ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానం పథకంలో మినీ ఆడిటోరియంలో నిర్మించుకొని యువ క్రీడాకారులకు చేయూత నివ్వవచ్చునని వివరించారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. అంతేకాక క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం చొరవ అభినందనీయం అన్నారు. మనదేశానికి సంబంధించిన క్రికెట్ టీం భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాల్లో చాటుతుండటం మనకు గర్వకారణం అన్నారు. అలాగే అన్ని క్రీడలను ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉ ందని రాష్ట్రాలు ఉపయోగించుకోవాలని మంత్రి ఖడ్సే పిలుపు నిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించుటకు వారికి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి ఉంటే ప్రోత్సహిస్తున్నామని ఉద్యోగవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.

**ఒలింపిక్స్ నిర్వహణ ఓ చరిత్ర:** భారత దేశంలో 2036 ఒలింపిక్ క్రీడలను నిర్వహించటం ఓ చరిత్ర అని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ప్రధాని నరేంద్రమోదీజీ కృషి అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఇప్పటికే చేపట్టామన్నారు. ప్రపంచ దేశాల్లో ఇప్పటి వరకు జరిగిన ఒలింపిక్స్‌కు పోటీగా ప్రపంచ దేశాలు మెచ్చుకునే రీతిలో నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. ఆమెతో పాటు ఆంధ్ర ప్రదేశ్ శాప్ చైర్మెన్ రవి నాయుడు ఉన్నారు.

**మంత్రికి ఘనస్వాగతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకు తెలుగుదేశం నాయకులు, ఇఓ టి.బాపిరెడ్డిల సారధ్యంలో ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ రవి, ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డిలు టెంపుల్ ఇనెస్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

# దుర్గమ్మ సేవలో ప్రభుత్వ విప్



ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాస్ దంపతులకు దుర్గమ్మ జ్ఞాపక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శుక్రవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు.5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి సంగీత నీరాజనం:** దుర్గమ్మ వారికి శుక్రవారం తిరుపతికి శ్రీ మన సంస్కృతి కళాసంస్థ కు ఆచార్యులు కె. రెడ్డప్ప నేతృత్వంలో శిష్యబృందం నాగమణి, రుక్మిణి, రాజశేఖర్, మోగితేశ్వరి, కుష్మిత, గీత, ప్రమీల, ఉమాదేవి, జశ్విన్, ప్రభావతి, లు భజారే భజరే, తెల్లారి నాదే దుర్గమ్మ, అందరికీ అభయమిచ్చు బంగారు మాయమ్మ, చక్కని తల్లికి చాంగుభళా, బ్రహ్మమురారి అర్చిత లింగం, అందాల అమ్మకు, అదిగో అల్లదిగో , పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు వంటీ కిర్తనలతో నీరజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన రాజీవ్‌నగర్ అక్రమ పట్టాల బాగోతం


## శ్రీకాళహస్తి తహసీల్దార్ లక్ష్మీనారాయణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ లో అక్రమ ఆక్రమణల విచారణ మళ్ళీ మొదటి కొచ్చింది. శ్రీకాళహస్తి తహశీల్దార్ లక్ష్మీనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ బినామి పట్టాలకు సంబంధించి 2009లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలిచిన తరువాత రాజీవ్ నగర్‌లో భారీగా అక్రమాలు జరిగాయని విచారణ కు ఆదేశించారు. అప్పటిలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరిపిన విచారణలో అనర్హులకు పట్టాలు జారి చేసినట్లు గుర్తించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలిచ్చారు. తరువాత అతీగతి లేదు. 2019 తరువాత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక సారి విచారణ జరిపారు. అప్పటిలో మున్సిపాలిటిలో పని చేస్తున్న ఓ చిరుద్యోగి ఇంట్లో వందలాది పట్టాలు బయట పడటం విచారణలు, పోలీసులు కేసులు చేసారు. దాంతో ఆ విచారణ అటకెక్కింది. అక్రమాల దుమ్ముదులుపుతామన్న పోలీసు, రెవెన్యూ అధికారులు బదలి అయ్యారు.

**కొత్త ప్రభుత్వంలో ఎంఎల్ఏ ఆదేశాలతో . . .** ఎన్నికల తరువాత శాసనసభ్యుడుగా బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత మరో సారి విచారణలు జరిపారు. ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపారు. ఎవరు అసలు పట్టాదారులు, ఎవరు లబ్దిదారులు, ఎవరున్నారు అనే అంశాలపై సమగ్ర సర్వే జరిపారు. వేలాది పట్టాలు బోగస్ ఉన్నాయని కొందరు నాయకులు విచ్చల విడిగా విక్రయించారని ఇందులో కొందరు మీడియా పాత్ర కూడా ఉన్నట్లు నిగ్గుతేల్చారు. ఈ విచారణ ఏమైందో ఏమో కాని మళ్ళీ ఇప్పుడు తహశీల్దార్ విచారణ జరుపుతామని ప్రకటించారు. అధికారులు, పాలకుతీరు పాత కాలంలో సామెతలా'రెడ్డోచ్చే మొదలెట్టు అన్నట్లు' మారింది.

**ఎన్ని సార్లు విచారణలు?** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు. వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు, వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు, కట్టడాలను ఈ ఏడాది జూన్ మాసంలో తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న కట్టడాలను తొలగించారు. సెప్టెంబర్‌లో 54 బృందాలు రాజీవ్‌నగర్‌లోని 6300 ఇళ్ల స్థలాలు ఉన్నాయని సుమారు 2వేల మంది పట్టాలు పొంది, పునాదులు వేసిన వారి ఆచూకి తెలియదని నిర్ధారించారు.



రాజీవ్‌నగర్, ఇన్‌సెట్‌లో తహశీల్దార్

**30లోపల అవకాశం:** శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో పట్టాల వివాదానికి సంబంధించి ప్రస్తుత తహశీల్దార్ లక్ష్మీనారాయణ గతంలో ప్రభుత్వం నిబంధనల మేరకు పట్టాలు పొంది కొందరు విక్రయించుకున్నారు. కొన్ని ఆక్రమణలకు గురైంది. ఇక పలు కారణాల చేత ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేక పోయారు. అ లాంటి బాధితులు ఈ నెల 30లోపల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లేని పక్షంలో రెవెన్యూ అధికారులు అనర్హతగా భావించి ఆ పట్టాలను రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వివరాలు అందించుటకు శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ ప్రకటించారు. మరి ఈ విచారణ ఎంత వరకు వస్తుందో వేచి చూడాలి!

# సత్యసాయి విశ్వవిద్యాలయ పరిశోధనలు అమోఘం

## - యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త** శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పరిశోధనలతో పాటు సేవలు నేర్పించడంలో అధ్యాపకులు ప్రదర్శిస్తున్న తీరు అమోఘమని యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ 43వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. దీనికి మునుపు హైయర్ లర్నింగ్ విద్యార్థులు ట్రస్ట్ సభ్యులను, అధ్యాపక బృందాన్ని ప్రత్యేక కవాతు ద్వారా వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్ మాట్లాడుతూ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రపంచస్థాయి గుర్తింపుని తెచ్చిపెడుతున్నాయన్నారు. అదే స్థాయిలో విద్యార్థులు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. సత్య సాయి బాబా మానవతా విలువలతో కూడిన విద్యను విద్యాసంస్థలను స్థాపించి వాటి ద్వారా ఉత్తమ విలువలను కలిగిన విద్యార్థులను ప్రపంచానికి అందజేస్తున్నారన్నారు. సత్య సాయి బాబా ఆశయాలను సేవలను కొనసాగిస్తూ విద్య, వైద్య, ఆధ్యాత్మిక విభాగాల ద్వారా ట్రస్ట్ చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. సత్యసాయిబాబా ఆశయ సాధన కోసం విద్యార్థులు సైతం చేస్తున్న కృషి తదుపరి తరాలకు ఆదర్శనీయమన్నారు. సత్యసాయి విశ్వవిద్యాలయంలో 463 మంది విద్యార్థులు డిగ్రీలలో ప్రవేశం పొందగా వారిలో 22 మంది బంగారు పథకాలు 14 మంది పిహెచ్‌డిలను శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయ చాన్సులర్ చక్రవర్తి తో పాటు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ రాఘవేంద్రప్రసాద్ అందజేశారు. అనంతరం గతంలో భగవాన్ సత్యసాయి బాబా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వీక్షణ పరికరాల ద్వారా వినిపించారు. వైస్ ఛాన్సర్ రాఘవేంద్రప్రసాద్ విశ్వవిద్యాలయం యొక్క పురోగతిని ప్రదర్శిస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్, టీ.కే.కే.భగవత్, డాక్టర్ మోహన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సర్, రిజిస్టర్, డీన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి పట్టాలను అందజేస్తున్న ఛాన్సర్ చక్రవర్తి

# సంస్కృత వర్సిటీలో... డ్రగ్స్‌ప్యాకెట్లు లభ్యం!

## - ఒడిశాకు చెందిన విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తింపు

**తిరుపతి విద్య నవంబర్ 22 ప్రభాతవార్త:** తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపాయి. వర్సిటీలో యూజీ చదువుతూ హాస్టల్ లో ఉంటున్న ఒడిస్సాకు చెందిన శతపథి అనే విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఇటీవల తన స్వగ్రామం ఒరిస్సా నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకవచ్చి అదే వర్సిటీలో చదువుతున్న విజయవాడకు చెందిన ఆంజనేయులు అనే విద్యార్థి ద్వారా సుమారు 16 ప్యాకెట్ల గంజాయి తోటి విద్యార్థులకు విక్రయించినట్లు సుమాచారం. ఈవిషయంపై వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమశ్రీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సంస్కృత వర్సిటీల్లో గతంలో ఎన్నడూ డ్రగ్స్, గంజాయి ప్రస్తావన వినబడిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం యూజీ పరీక్షలు జరుగుతన్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు కొందరు పరీక్షలకు గైర్హాజరవడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరుకాని విద్యార్థులను గుర్తించే క్రమంలో హస్టల్స్ లో ఛీఫ్ వార్డన్ తనిఖీ చేపట్టారని చెప్పారు.

# వరుస దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు

## - 110 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం - డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం

**కందుకూరు (నెల్లూరు), నవంబర్ 22, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు ఛేధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారం దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్, కావలి బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారని అన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. అదే విధంగా జులై నెలలో వలేటివారిపాలెం మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంటికి తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ దొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మంగారావు వేలేటివారిపాలెం మండల ఎస్సై మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారని తెలిపారు. భాగంగా దొంగలించబడిన 110 గ్రాముల బంగారు 900 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

# ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు

## ఆ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదు: షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు22:** ప్రభాస్ ఎవరో తనకు ఇప్పటికీ తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో శుక్రవారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మట్లాడారు. జగన్ తన సొంత ప్రయోజనాల కోసం తల్లి, చెల్లి పేర్లను కూడా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తనపై బాలకృష్ణ ఇంటి ఐడి నుంచి దుష్ప్రచారం జరిగినట్లు ఓ వీడియో చూపించిన జగన్‌మోహన్‌రెడ్డి, సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, ఐదేళ్ల సీఎంగా ఉండి ఏమీ చేశారని జగన్ ను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు. బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదని షర్మిల నిలదీశారు. ఇప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసిన వెంటనే ఎందుకు స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిర్యాదు చేసినప్పుడు కూడా ప్రభాస్ ఎవరో తెలియదని చెప్పానని గుర్తుచేశారు. ప్రభాస్ కు తనకు సంబంధం ఉందని జరిగిన ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని, పిల్లలపై ఒట్టేసి చెబుతున్నానని పేర్కొన్నారు. ప్రభాస్‌ను తాను నేరుగా ఎప్పుడూ చూడలేదని అన్నారు. నేను ప్రభాస్ అనే వ్యక్తిని ఇప్పటి వరకూ చూడలేదు. నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా. ఆయన ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. జగన్‌కు ఇవ్వన్నీ తెలిసి కూడా తనకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయించింది నిజం కాదా ? అని వ్యాఖ్యానించారు. మీకు చెల్లెలిపై ప్రేమ ఉందా? అసలు మీకు సిగ్గు ఉందా? అంటూ జగన్ ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మళ్లీ తన వీడియోనే ప్లే చేసి, జగన్‌కు మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ తన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారని, నాన్న పేరు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పెడతారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మోదీకి దత్తపుత్రుడని ఆరోపించారు. మీకు మీరే సాటి అంటూ తీవ్ర స్థాయిలో జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్కింగ్ ఇవ్వకుంటే పనులు ఎలా చేసేది

## -మినీ గోకులాల లబ్ధిదారుల గగ్గోలు

**సోమల, నవంబర్ 22 ప్రభాతవార్త :** మినీ గోకులాలు మంజూరు అయ్యి 20 రోజులు గడిస్తున్న సంబంధిత అధికారులు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారుల ఎదుట తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మినీ గోకులాలు మంజూరు అయిన లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గోకులాల్ మంజూరు అయిన ప్రతి ఒక్కరికి మార్కింగ్ ఇచ్చి పనులు త్వరత గతన పూర్తయ్యేలా చూడాలని కోరారు. మండలానికి 50 గోకులాలు మంజూరైన 20 గోకులాలకు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ త్వరితగతన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తున్న కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో వారు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఏడి శ్రీనివాసరావు జోక్యం చేసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామన్నారు.

# రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. పీఏసీ సభ్యులుగా శ్రీరామ్ రాజ్ గోపాల్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి, విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. ఏపీ అసెంబ్లీ లాబీలో పీఏసీ సభ్యత్వానికి శుక్రవారం ఓటింగ్ జరిగిందిజ బ్యాలెట్ పద్దతిలో సభ జరిగే సమయంలోనే పోలింగ్ ప్రక్రియ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నారా, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సహా మంత్రులు, ఎంఎల్ఏలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ పద్దుల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుంది. అయితే ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరుగుతోంది. మొత్తం 12 మంది సభ్యుల పదవులకు ఎన్నిక జరిగింది. బలం లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగింది. ఆ పార్టీ తరఫున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. దీంతో ఎన్నిక అనివార్యంగా మారింది. తెలుగుదేశం తరఫున శ్రీరాం రాజగోపాల్, బీవీ జయ నాగేశ్వరరెడ్డి, అరిమిల్లి రాధా కృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి నామినేషన్‌లు వేశారు. అలాగే జనసేన పార్టీ తరఫున పీఏసీ సభ్యత్వానికి పులపర్తి ఆంజనేయులు నామినేషన్ వేశారు. కాగా పీఏసీ ఛైర్మన్ పదవి జనసేన నుంచి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులుకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి నేతలు ఆంజనేయులును అంతర్గతంగా ఖరారు చేశారు. ఆయన 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మరోవైపు బీజేపీ తరఫున పీఏసీ సభ్యత్వానికి విష్ణు కుమార్ రాజు నామినేషన్ వేశారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో (పీఏసీ) సభ్యుల ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏ ఎమ్మెల్యే ఎవరికి ఏ సంఖ్య క్రమంలో ఓటు వేయాలో ఎన్డీఏ కూటమి విప్‌లకు బాధ్యత అప్పగించింది. ప్రజాపద్దులు(పీఏసీ) అంచనాలు(ఎస్టిమేట్స్), ప్రభుత్వ రంగ సంస్థల(పీయూసీ) కమిటీలకు పోలింగ్ జరుగుతోంది. అసెంబ్లీ కమిటీ హాలు లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగింది. ఎమ్మెల్యేలు ప్రాధాన్య ఓట్ల విధానంలో బ్యాలెట్ పత్రాలపై వారి ఓట్లు నమోదు చేయనున్నారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో ఏదైనా పార్టీ నుంచి ఒక సభ్యుడు ఎన్నికవ్వాలంటే ఆ పార్టీకి శాసనసభలో ఉండాల్సిన కనీస సంఖ్యాబలం 18. సంఖ్యాబలంతో మూడు కమిటీలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు నామినేషన్ల దాఖలు చేశారు.

# ప్రభుత్వ సిబ్బంది ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు

## పోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

**పాలసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలంలో కొంతమంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అధికార తెలుగుదేశం పార్టీకి దాసోహం అయ్యారు. అత్యధిక ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంపై అభిమానం వున్నప్పటికీ పార్టీ కార్యకలాపాల్లో వీరు దూరంగా వుంటారు. అయితే కొంతమది ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని పార్టీకి బహిరంగంగా మద్దతు చెప్తుండటంతో మండల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలసముద్రం మండలంలో గత కొన్ని రోజులుగా అధికార తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పార్టీ అభిమానులు హాజరై పార్టీ నిర్ణయించిన పార్టీ సభ్యత్వ నమోదు చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సి వుంటుంది. పార్టీ సభ్యత్వం ఇచ్చే వారు కొందరు ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది వుండటంతో పార్టీ కార్యకర్తలు సైతం ముక్కుపై వేలు వేసుకొంటున్నారు. పాలసముద్రం దళితవాడలో ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు పాలసముద్రం పోస్టల్‌శాఖ అధికారి, శ్రీకావేరిరాజపురం గ్రామంకు చెందిన పోస్ట్‌మెన్, ఉపాధిహామీ పాలసముద్రం ఫీల్డ్ అసిస్టెంట్, వెలుగులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సంఘమిత్రలు, తమిళనాడు రాష్ట్రం నొచ్చిలి పంచాయతీ కొత్తూరు పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు పార్టీ సభ్య నమోదు కార్యక్రమంకు హాజరై అన్ని తపోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల అధ్వర్యంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదూనై చేస్తున్నారు. మండల స్థాయి అధికారులకు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో అధి కారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించారని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అధికారులు ప్రజల కోసం పని చేయకుండా పార్టీ చేస్తున్నారన్నారు.



పోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల అధ్వర్యంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు.

23-11P□g7exHMNWJQE.qxd:23-11P□g7exHMNWJQE.qxd 01/01/01 9:16 AM Page 1



## రోడ్డు పాలయిన సమగ్ర కుటుంబసర్వే పత్రాలు



తార్నాకలో రోడ్డుపై కనిపిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే పత్రాల్లో ఒకటి

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 22, ప్రభాత వార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసు కున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన దరఖాస్తులు ఇలా రోడ్లపై కనిపిం చాయి. దీంతో అధికా రుల పనితీరుపై స్థాని కులు విస్మయానికి గురౌ తున్నారు. శుక్రవారం సాయంత్రం తార్నాక ప్రధాన రోడ్లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేచేసిన పలు దరఖాస్తుపాలు రోడ్డుపై పడి ఉండటాన్ని చూసిన స్థానికులు ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ధరఖాస్తు నింపిన ఫారంను ఇలా రోడ్డుపై పారవేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. వీటిని బద్రపరచాల్సిన అధికారులు ఇలా రోడ్లపై పార వేయడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆహారకల్తీకి పాల్పడితే కఠినచర్యలు

### నిరంతరం ఫుడ్‌సేఫ్టీపై తనిఖీలు నిర్వహించాలి

### మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆహార కల్తీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. నిరంతరం ఫుడ్ సేఫ్టీపై తనిఖీలు నిర్వహించాలని, టాస్క్‌ఫోర్స్‌ను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీపై తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్‌పై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశ్రారు. ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లను బలోపేతం చేయాలనీ, ఈ మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కుక్‌లకు ఫుడ్ సేఫ్టీ అధికారులు అవసరమైన అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీపై ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా హైదరాబాద్‌కు ఉన్న ఫుడ్ బ్రాండ్ నిలిచేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

**సెంట్రల్ మెడికల్ స్టోర్స్, ప్రభుత్వ దవాఖానాల్లో ఫార్మసీలు బలోపేతం**

సెంట్రల్ మెడికల్ స్టోర్స్, ప్రభుత్వ దవాఖానాల్లో ఫార్మసీల బలోపేతం అంశాలపై ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాల కోసం కొనుగోలు చేసే మెడిసిన్ ఇండెంట్ దగ్గరి నుంచి పేషెంట్‌కు చేరే వరకూ పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ 22 సెంటర్ల ఏర్పాటులో ప్రతీ జిల్లాకు ఒక సీఎంఎస్ అందుబాటులోకి వస్తున్నదని అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ ఔషధ స్టోర్ల వినియోగంపై ఫార్మసిస్టులకు వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. జిల్లాల్లో మెడిసిన్ సప్లై, మేనేజ్‌మెంట్‌కు డిప్యూటీ డీఎం హెచ్‌వోలను ఇన్‌చార్జులుగా నియ మించాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, సీఎంఎస్‌లలో మెడిసిన్ స్టాక్ వివరాలను రెగ్యులర్‌గా చెక్ చేయాలని, మెడిసిన్ కొరత లేకుండా చూడాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్‌ఎంసీ, జిల్లాల్లో సదస్సులు నిర్వహించి ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 4366 హోటళ్లు, హాస్టళ్లు, స్ట్రీట్‌ఫుడ్ స్టాల్స్‌ను అధికారులు తనిఖీ చేశామనీ, నిబంధనలు పాటించని 566 సంస్థలపై కేసులు బుక్ చేయడంతో పాటు రూ.66 లక్షల జరిమానా విధించామనీ ఈ సందర్భంగా మంత్రి దామోదరకు అధికారులు వివరించారు.



శుక్రవారం సచివాలయంలో ఫుడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

## ఆరుగురు డిఇఓల బదలీలు

### మధ్యాహ్నభోజనం కలుషితం ఎఫెక్ట్..న

### ప్రొసిడింగ్స్ జారీచేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 6 జిల్లాలకి జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను మారుస్తూ పాఠశాల విద్య శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరుగురు డీఈవోలను బదలీ చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ప్రొసిడింగ్స్ జారీ చేశారు. జగిత్యాల జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న బి జగన్‌మోహన్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల డీఈవోగా బదలీ చేశారు. జనగాం జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న రామును జగిత్యాల జిల్లా డీఈవోగా .. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న ఏ రమేష్ కుమార్‌ని నాగర్‌కర్నూల్ జిల్లాకు, జనగాం జిల్లా డీఈవో ఆఫీసులో అసిస్టెంట్ డైరక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం రమేష్‌ను జనగాం జిల్లా డీఈవోగా ఏఎఫ్‌సీ బాధ్యతలు అప్పగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులును నారాయణపేట్ డీఈవోగా అలాగే గద్వాల జిల్లా డిఇఓగా అదనపు బాధ్యలు అప్పగించారు. వారితోపాటు నారా యణపేట్ జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న అబద్దుల్ ఘనీని వనపర్తి జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు అప్పగిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి ప్రొసిడింగ్స్ జారీ చేశారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకంలో కలుషిత ఆహారం ఉండటంతో విద్యార్థులు అస్వస్థతకి గురవుతున్నారు. కొందరు విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురైన ఘటనలు గత రెండు మూడు రోజుల్లో రెండు మూడు ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో డీఈవోల ఎఫ్ఏసీ బాధ్యతల్లో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. కొందరు డీఈవోలు ఇటువంటి విషయంలో అప్రమత్తంగా ఉండకపోవడంతో ఘటనలు జరుగుతున్నాయనే భావనతో పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధి కారులు ఈ చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది.

## విపక్ష ఎమ్మెల్యేలు కేబినెట్‌లోకి.. నైతిక విలువలు కాళేశ్వరంలోకి..

### కెసిఆర్, కెటిఆర్, హరీశ్ ఇక ఇంటికే పరిమితం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలకులు పతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే లను కేబినెట్‌లో చేర్చుకొని నైతిక విలువలను కాళేశ్వ రంలో కలిపారని పార్టీలకు పార్టీలను విలీనం చేసు కుని రాజ్యాంగాన్ని ఖూనీ చేశారుని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యేల అనర్హత పైన హైకోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్ పార్టీ నేతలకు చెంప చెళ్లు మనిపించేలా ఉంది అని అన్నారు. హైకోర్టులో బిఆర్ఎస్ భంగపడిందని చెప్పారు. అనర్హతపైన సర్వాధికారులు స్పీకర్‌కు ఉన్నాయని కోర్టు తేల్చింది ఆయన వివరించారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని మాత్రమే న్యాయస్థానం సూచించింది. నిర్ణిత సమయాన్ని కూడా కోర్టు ప్రస్తావించలేదు అని ఆది తెలిపారు. అన్ని విషయాలు తెలిసి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టుకు వెళ్లి దెబ్బతిన్నారు అని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం ప్రకారం సభాపతి నడుచుకుంటారు, కోర్టు తీర్పు రాకుం డానే గతంలో కేటీఆర్ ఈ విషయంలో ఎగిరెగిరి పడ్డారని అన్నారు. అప్పుడే ఉప ఎన్నికలు వచ్చినట్లుగా హడావిడి చేశారు. చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీ కి పోయినట్లు కేటీఆర్, బీఆర్ఎస్ నేతల తీరు ఉంది అని ఆయన విమ ర్శించారు. 10 యేళ్ల పాటు రాజ్యాంగాన్ని అప హస్యం చేసి ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కు తున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తులో బిఆర్ ఎస్ ఖాళీ కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. ఐదారుగురు తప్ప మిగిలిన ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఉండరు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు, కేటీఆర్ గెస్ట్‌హౌస్‌కు, హరీశ్‌రావు నార్సింగిహౌస్‌కు పరిమితం కావాల్సిందే అని ఆయన అన్నారు.

## అదానీ అరెస్టయితే మోడీ రాజీనామా చేయక తప్పదు

### స్కిల్ యూనివర్సిటీకి అదానీ విరాళంపై కెటిఆర్ వ్యాఖ్యలు అర్థరహితం: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్‌మహేష్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** అదానీ అరెస్టు అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయకతప్పదని అందుకే మోడీ ఈ అంశంలో నోరు మెదపడంలేదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత అదాని, అంబానీ ల ఆస్తులు వందలరెట్లు పెరిగిపోయాయని ఆరోపించారు. మోడీ అదానీ, అంబానీలకు వెసులుబాటు కల్పిస్తున్నారని అన్నారు. అదానీ స్టాక్ మార్కెట్‌ను మ్యాను పులెట్ చేశారని తెలిపారు. అదానీపై ప్రధాని ఎందుకు మాట్లా డడం లేదు. అదానీ అరెస్ట్ అయితే మన ప్రధాన మంత్రి రాజీ నామా చేయాల్సి ఉంటుంది. అదానీ మోసాల్లో ప్రధానికి కూడా ప్రధాన భాగస్వామ్యం ఉంది కాబట్టి మోడీ మాట్లాడడం లేదు ఎద్దేవా చేశారు. అదానీని అరెస్ట్ చేయాలి. అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. అదానీ స్కిల్ యూనివర్శిటీకి 100 కోట్లు ఇచ్చారు విరాళాలు ఎవరు ఇవ్వనీ తీసుకొంటామని స్కిల్ యూనివర్శిటీకి కేటీఆర్ 50 కోట్లు ఇస్తే తీసుకుంటాము అందులో తప్పేముందని ఆయన సమర్థించారు. డబ్బు వ్యామోహం కన్న రాజకీయం వ్యామోహంతో చేసే పనులు చాలా డేంజర్ ఆయన భాష్యం చెప్పారు. అదానీకి మేము తెలంగాణలో గుంట భూమి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. అదానీ న్యాయంగా ఒప్పందాలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు.. మా ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ప్రకారం ముందుకు వెళతామని చెప్పారు. చట్టరీత్యా ఎవరు వ్యాపారం చేసిన మేము అంగీకరిస్తామని ఆయన అన్నారు. పేదప్రజల అభ్యున్నతి మా వైఖరి అని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని ఆరోపించారు. దుబాయ్‌లో నేరం చేస్తే ఇక్కడ నేరం చేసినట్టు అవుతుందా అని ప్రశ్నించారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు మరో ముందడుగు

### సెప్టెంబర్ నెలలో 25 మంది నేరగాళ్లకు అమలైన శిక్షలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ ను శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్న మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) మరో ముందడుగు వేసింది. ఫ్యాక్టరీలు, ఇటుకబట్టీలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో బాలలచే పనులు చేయించే సంస్థలు, వ్యక్తులపై డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికా రులు తరచూ దాడులు చేస్తూ కేసులు నమోదు చేయడం, ఈ సందర్భంగా నిర్వాహకులను అరెస్టు చేస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో భారీగా జరిమానాలు కూ డా విధిస్తున్నారు. ఇందులో కొందరు నేరగాళ్లకు శిక్షలు కూడా పడుతున్నాయి. గత సెప్టెంబర్ నెలలో బాలలను కార్మికులుగా చేర్చుకున్నందుకు 25 మందికి శిక్షలు ప డ్డాయి. ఈ కేసులన్నీ సైబరాబాద్ పరిధిలోనే నమోదవడం గమనార్హం. ఇందులో నార్సింగి పరిధిలో ఏడు, అత్తాపూర్‌లో ఆరు, బాలానగర్‌లో మూడు, మియాపూర్ లో మూడు, శంషాబాద్ ఆర్‌జిఐఎ, కెపిహెచ్‌బిలో ఒక్కోటి వున్నాయి. ఈ సందర్భంగా కేసులు నమోదైన వారికి లక్షా 64 వేల రూపాయల జరిమానాను విధించారు. కాగా దీనిపై డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ బాలలను ఎవ రు కార్మికులుగా చేర్చుకున్నా తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని హెచ్చ రించారు. ఈ తరహా వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టులో దోషులుగా తేల్చి శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. ఇంతకు ముందు గత మార్చి నెలలో ఆరు కేసులో దోషులకు శిక్షలు పడగా ఇప్పుడు సెప్టెంబర్ నెలలో 25 కేసుల్లో దోషులకు శిక్షలు పడడం వెనుక తమ సిబ్బంది కృషిని శిఖా గోయల్ కొనియాడారు.

## డిసెంబరు 2న సిఎంచే డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డికి తెలుగు విశ్వవిద్యాలయ విశిష్టపురస్కార ప్రదానం



శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 22, ప్రభాతవార్త :** సురవరం తెలుగు విశ్వవిద్యాలయం వ్యవ స్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతీయేడాది సాహి త్యం, లలితకళలు, సాంస్కృతిక రంగా లకు విశేష సేవలందించిన ప్రముఖులలో ఒకరికి విశిష్ట పుర స్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరిస్తున్నామని, ఈ ఏడాదికి గాను తెలుగు సాంస్కృతిక రంగానికి విశేష సేవలందించిన శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థా పకుడు డా. కె.ఐ.వర ప్రసాద్ రెడ్డికి విశ్వవిద్యాలయం ప్రతి ష్టాత్మక విశిష్ట పురస్కారం అంద జేయాలని ఎంపిక సంఘం నిర్ణ యించినట్లు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య రెడ్డిశ్యామల తెలి పారు. తెలుగుభాషా సంస్కృతులపై అపారమైన అభిమానం, అలబ్ధం గానున్న 284 అన్నమయ్య కీర్తనలను వెలికితీసి ప్రచు రింపజేసి, తెలుగు సంస్కృతిపై విశేషమైన అవగాహన కలిగి సాంస్కృతిక వైభవ వికాసానికి కృషిచేస్తూ ఔత్సాహిక కళాకారులకు, సంస్థలకు, విద్యార్థులకు తన శాంతా వసంతా ట్రస్ట్ ద్వారా ఆర్థికసహాయం అందిస్తున్న డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. డిసెంబరు 2 సోమవారం తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి ప్రాం గణంలో నిర్వహించే కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఈ విశిష్ట పురస్కారాన్ని అందజేసి లక్ష రూపాయల నగదు, ప్రత్యేక మెమెం టోను ప్రదానం చేయనున్నట్లు రిజిస్ట్రార్ రెడ్డిశ్యామల పేర్కొన్నారు.

## డిసెంబరు 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

### ఆటో కార్మికులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లు తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 7న ఆటోల బంద్ చేపట్టాలని జెఎసి నేతలు నిరయించారు. బంద్‌తో పాటు హైదరాబాద్‌లో లక్ష మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే, ప్రమాద బీమా కవరేజీని రూ.10 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలోని లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయనీ, దీంతో వెంటనే తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పవిష్కరించాలని లేదా తగినబుద్ధి చెబుతామని వారు స్పష్టం చేశారు.

## డిగ్రీ సిలబస్ మార్పుపై ప్రారంభమైన కమిటీ సమావేశాలు

### సోషల్‌సైన్సెస్ సిలబస్ మార్పుపై మొదటి భేటీ
### త్వరలోనే సైన్స్, లా డిపార్ట్‌మెంట్ల కమిటీలు
### జనవరి, ఫిబ్రవరిలోగా ప్రక్రియ పూర్తికి కసరత్తు
### ప్రణాళికను సిద్ధం చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని డిగ్రీ కాలేజీల్లో సిలబస్ మార్పునకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి.. అందుకు సంబంధించిన యాక్షన్‌ను ప్రారంభిం చింది. సోషల్ సైన్సెస్‌కి సంబంధించి కొత్తగా చేర్చాల్సిన సిలబస్‌పై కమిటీ మొదటి సమావేశాన్ని శుక్రవారం ఉన్నత విద్యా మండలిలో నిర్వహించింది. సిలబస్ మార్పుకి సంబంధించి ఉన్నత విద్యా మండలిలో వైస్‌ఛైర్మన్-1గా కొనసాగుతున్న ప్రొఫె సర్ అధ్వర్యంలో సోషల్ సైన్సెస్‌కి సం బంధించిన సిలబస్ మార్పును చేపట్ట నున్నారు. వైస్ ఛైర్మన్-2గా కొన సాగుతున్న ప్రొఫెసర్ అధ్వర్యంలో సైన్స్ సబ్జెక్టుల సిలబస్, ఛైర్మన్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ నేతృత్వంలో లా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సిలబస్ మార్పును ఫైనల్ చేయనున్నట్టు తెలుస్తోంది.

అందులో భాగంగా సోషల్ సైన్సెస్‌కి సంబంధించిన కమిటీ మొదటి సమావేశం ఉన్నత విద్యా మండలిలో శుక్రవారం జరిగింది. ఉస్మానియా యూని వర్సిటీతోపాటు, ఇతర యూనివర్సిటీలకి చెందిన ప్రొఫెసర్లు సమావేశంలో పాల్గొన్నారు. త్వరలో సైన్స్, లా డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించిన కమిటీల సమావేశాలు కూడా జరగనున్నాయి. 2025 జనవరి, ఫిబ్రవరి నాటికి కొత్తగా ఏర్పాటు చేయనున్న సిలబస్‌ను పూర్తి చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్, మే నెలల్లో కమిటీలు ఫైనల్ చేసిన సిలబస్‌ను ప్రభుత్వ ఆమోదం తీసుకుని ప్రింటింగ్‌ను సైతం పూర్తిచేసి.. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పుస్తకాలను సైతం అందు బాటులోకి తీసుకురావాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ప్రణాళికను రూపొం దించుకుని ఆ మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఆదిలాబాద్‌లో పట్టుబడిన నాటుతుపాకులపై వీడిన మిస్టరీ.. నలుగురి అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం రేపిన నాటుతుపాకుల పట్టివేతపై మిస్టరీ వీడింది. నలుగురు నిందితులు అరెస్టు కాగా నాలుగు నాటు తుపాకులు, కొంత మందుగుండు సామాగ్రిని జప్తు చేశామని జిల్లా ఎస్‌పి గౌస్‌ఆలం శుక్రవారం మీడియాకు తెలిపారు. ఒకరిని హత్యచేసి ప్రతీకారం తీర్చుకునేందుకు నలుగురు వ్యక్తులు కలిసి ఈ నాటు తుపాకులను ఉత్తరప్రదేశ్‌లోని వారణాసినుంచి కొనుగోలుచేసి తెలం గాణకు తీసుకువస్తుండగా మహారాష్ట్ర, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దులోని పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసుల తనిఖీలో నాలుగు నాటు తుపాకులతో పాటు ఎనిమిది మ్యాగ్జిన్లు, 18 బుల్లెట్లు పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. పట్టుబడ్డ వారిలో సూర్యాపేట్‌కు చెందిన జనశక్తి నక్సల్స్ గ్రూపునకు చెందిన మాజీ దళసభ్యుడు వొట్టి వెంకట్‌రెడ్డి, ఎపిలోని నంద్యాల జిల్లా సున్నిపెంటకు చెందిన అతని స్నేహితులు మైలాదిలీప్, ఆవులపాటి హిమకాంత్‌రెడ్డి, నకిరేకల్‌కు చెందిన నల్లగంటి ప్రసన్న రాజు ఉన్నారు. వీరిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. సూర్యాపేట్‌లో తన స్నేహితుడిని చంపిన వ్యక్తిపై పగ తీర్చుకునేందుకు వెంకట్ రెడ్డి ఈ ఆయుధా లను యుపిలోని వారణాసిలో భైరవ్ అనే వ్యక్తి నుంచి కొన్నాడని ఆయన తెలిపారు.

పట్టుబడిన నలుగురిలో వెంకట్‌రెడ్డిపై ఇంతకు ముందు మూడు హత్యలతో పాటు ఒక హత్యాయత్నం కేసు రెండు టాడా కేసులున్నాయని ఎ స్‌పి తెలిపారు. ఈ కేసులో మిగతా నిందితుల అరెస్టు కోసం ప్రత్యేక బృందాలను రంగంలో దించామని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఆలోచన విధానానికి ఎంఐఎం వ్యతిరేకం కాదు : మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** 2019 లో పంజాగుట్ట సర్కిల్ లో జై భీమ్ కార్యకర్తలు పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని జిహెచ్‌ఎంసి కూల గొట్టిందని మాజీఎంపీ హనుమంత రావు ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం విహెచ్ మాట్లాడుతూ ఆ విగ్రహాన్ని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌లో వేశారని ఆయన చెప్పారు. ఆ విగ్రహాన్ని తాను గుర్తించి పోలీ సులకు సమాచారం ఇస్తే ప్రస్తుతం ఆ విగ్రహం గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఉందని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పటి నుండి న్యాయ పోరాటం చేస్తున్నానన్నారు. గోషామహల్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని హనుమంతరావుకు ఇవ్వాలని జడ్జి చెప్పారు, అయినా ఇవ్వడంలేదు. అంబేద్కర్ ఆలోచనలకు ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదు అంబేద్కర్ జయంతి వరకు ఆయన విగ్రహాన్ని పాతబస్తీలోని మదీన చౌరస్తాలో పెట్టాలని కోరుతూ వ్విగ్రహం పెట్టడానికి ఎంఐఎం అధినేత అస దుద్దీన్ ఒవైసి ఒప్పుకుంటారని ఆయన తెలిపారు. పాత బస్తీలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అంబేద్కర్ రాజ్యాంగం రాసారని, అలాంటి మహా నీయుడికి అవమానం జరగడం బాధాకరం అని ఆయన ఆవేదన చెందారు.

## అదానీ కేసులతో బిజెపికి సంబంధం లేదు

### రాహుల్‌గాంధీ మాటలు అవగాహనారాహిత్యం

### మీడియాతో బిజెపి ఎంపి రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** అమెరి కాలోని న్యాయస్థానంలో భారతీయ వ్యాపారవేత్త గౌతం అదానీపై కేసులు నమోదైనట్లు వస్తున్న వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ భారతీయ జనతా పార్టీపై అవగాహన లేకుండా ఆరో పణలు చేయడం తగదని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నా రు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీ రాబాద్‌కు వచ్చిన సందర్భంగా మాజీ ఎంపి బిబిపాటిల్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, డిసిసిబి మాజీ ఛైర్మన్ యం జైపాల్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘునందన్‌రావు మాట్లాడుతూ అదానీ కేసులతో బిజెపికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.

**వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ చట్టం..**

డిసెంబరులో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తామని ఎంపి రఘునందన్‌రావు తెలిపారు.

వక్ఫ్ చట్టంపై ఈపాటికే జెపిసి కమిటీ వేసి దేశంలోని ప్రజల నుంచి, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించామన్నారు. దేశంలో అందరికి ఒకే చట్టం ఉండాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి తదితరులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 422

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 22, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 422దరఖాస్తులు వచ్చాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్‌శాఖకు సంబంధించి 145దరఖాస్తులు,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 85 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 53 దరఖాస్తులు,రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 68దరఖాస్తులు,హోంశాఖకు సంబం ధించి 53దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 04దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 52దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## 25 లేదా, 26 నుంచి

### ఇంజినీరింగ్, మెడిసిన్‌లో సీట్లు పొందని వారి కోసం నిర్వహణ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడం కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో దరఖాస్తు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. రాష్ట్రంలో ఇంట ర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి.. అటు ఇంజనీరింగ్‌తోపాటు ఇటు మెడిసిన్‌లో సీటు పొందలేని విద్యార్థులతోపాటు..

## మరోసారి దోస్త్ దరఖాస్తులకు అవకాశం!

ఇతరత్రా కారణాలతో ఇప్పటి వరకు దోస్త్‌లో దరఖాస్తు చేసుకోని వారి కోసం ఈ చివరి అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తోంది. ఎప్‌సెట్‌కి సంబంధించి ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఇప్పటికే పూర్తికాగా.. ఎప్‌సెట్ బైపీసీ విద్యార్థులకి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 21న జరిగిన స్పాట్ అడ్మిషన్స్‌తో పూర్తయింది. దీంతోపాటు ఇప్పటికే రాష్ట్రంలో నీట్ ద్వారా జరిపే ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఈ మధ్యనే ముగిసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే మూడు విడతల్లో దోస్త్‌లో దరఖాస్తులకి అవకాశం కల్పించి మరోసారి స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను కూడా నిర్వ హించిన నేపథ్యంలో ఇప్పుడు మరోసారి దోస్త్‌లో దరఖాస్తులకి అవకాశం కల్పించాలని ఉన్నత విద్యా మం డలి భావిస్తోంది. ప్రత్యేకంగా చేపట్టనున్న కౌన్సెలింగ్‌లో భాగంగా ఎక్కువ మార్కులు వచ్చినప్పటికీ అటు మెడిసిన్‌లో ఇటు ఇంజనీరింగ్‌లోనూ సీటు పొందలేని వారితోపాటు ఇప్పటి వరకు అనేక కారణాలతో దోస్త్‌కి దరఖాస్తు చేసుకోని వారికి కూడా దరఖాస్తులకి అవకాశం కల్పించాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి కూడా అవసరం ఉన్న నేపథ్యంలో.. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వ అనుమతి తీసుకొని ఈ నెల 25 నుంచి లేదా 26 నుంచి రెండు, మూడు రోజులపాటు దోస్త్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు.. మరో 1000 వరకు ప్రైవేటు డిగ్రీకాలేజీలు ఉన్నాయి. వాటిలో సుమారు 4.20 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రతియేటా 2 లక్షల నుంచి 2.20 లక్షల వరకు సీట్లు భర్తీ అవుతున్నాయి.

23-11pg10exM.qxd:23-11pg10exM.qxd 01/01/01 7:54 AM Page 1



# గావస్కర్ ట్రోఫీతో.. సీనియర్ల కెరీర్ ఖతం!


రోహిత్ శర్మ


విరాట్ కోహ్లీ


అశ్విన్


జడేజా


గౌతం గంభీర్


## రోహిత్, కోహ్లీ, అశ్విన్, జడేజాకు పరీక్ష

### హెడ్ కోచ్ గంభీర్ పదవికీ ఎసరు

### ప్రమాదంలో టీమిండియా ఫ్యూచర్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2024-25, ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం అయింది. ఈ టోర్నమెంట్‌లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం భారత్ ఆటగాళ్ల బాధ్యత. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు కూడా ఈ సిరీస్ ద్వారానే నిర్ణయించబడుతుంది. దీంతో పాటు ఈ సిరీస్‌లో కొంతమంది ఆటగాళ్లు, చివరకు టీమిండియా హెడ్ కోచ్ పదవి కూడా ప్రమాదంలో పడింది. తొలి రోజు శుక్రవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ జట్టు పేలవ ప్రదర్శన ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా, భారత్ జట్టు పరువు, ప్రధానంగా ఐదురుగురు టీమిండియా సీనియర్ ప్లేయర్ల భవిష్యత్ గవాస్కర్ ట్రోఫీపైనే ఆధారపడి ఉన్నాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విని, రవీంద్ర జడేజాల టెస్టు కెరీర్‌కు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ విషమ పరీక్షలాంటిది. ఈ ఆటగాళ్లతో పాటు, హెచ్ కోచ్ గౌతం గంభీర్‌కు కూడా ఇది పెద్ద సిరీస్. అతను ఇప్పటికే చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సిరీస్ తర్వాత గంభీర్ టెస్టు జట్టుకు కోచ్‌గా ఉంటాడా లేదా అనేది కూడా గావాస్కర్ ట్రోఫీ ద్వారా నిర్ణయించబడుతుందనేది ఇప్పటికే స్పష్టమైంది.

బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ-2015 నుండి టీమిండియా ఒక్కసారి కూడా ఓడిపోలేదు. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో కంగారూ జట్టును వారి స్వదేశంలో ఓడించడంలో కూడా విజయం సాధించింది. కానీ ఈ సారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. యువ ఆటగాళ్లతో అలరించిన టీమిండియా తాజాగా న్యూజిలాండ్‌తో 3-0తో క్లీన్ స్వీప్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడం అంత తేలికగా మర్చిపోవడం కష్టమే. ఇటువంటి పరిస్థితుల్లో టీమిండియాతో పాటు, భారత్‌కు ఈ సిరీస్‌లో గెలవడంతోనే పరువు ప్రతిష్టలు ముడిపడి ఉన్నాయి. ఇక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో టీమిండియా వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంటుందా లేదా అనేది కూడా ఈ 5 టెస్టు మ్యాచ్‌ల ఫలితాలే తేల్చనున్నాయి. ఈ సిరీస్‌లో భారత్ 4-0 లేదా 5-0తో విజయం సాధిస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో చోటు దక్కించుకోవడం ఖాయం. అయితే ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడిపోతే ఇతర జట్లపై ఆధారపడాల్సి ఉంటుంది. ఒక వేళ భారత్ 4-1తో గెలిస్తే, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో కనీసం ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక, పాకిస్థాన్‌లు డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. గావస్కర్ ట్రోఫీలో భారత్ 3-2 సిరీస్‌తో గెలిస్తే, ఇంగ్లండ్ తప్పనిసరిగా న్యూజిలాండ్‌తో ఒక టెస్టు గెలవాల్సి వస్తుంది. అంతేకాకుండా శ్రీలంక కనీసం ఒక టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించాలి. దక్షిణాఫ్రికా, పాకిస్థాన్‌తో పాటు, శ్రీలంకతో ఆడిన 4 మ్యాచ్‌లలో రెండు ఓడిపోవాలి. ఇవన్నీ జరిగితేనే టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోగలదు. ఇది కాకుండా 2-2తో సమంచేస్తే ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగేటెస్టులో శ్రీలంకఓడిపోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శ్రీలంకతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా ఓడిపోవాల్సి వస్తుంది. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే గావస్కర్‌ట్రోఫీని సాధించడం ఒక్కటే టీమిండియా భవిష్యత్‌కు మార్గమైంది.


సాత్విక్


సింధు


మాళవిక


అనుపమ

# చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్‌లో.... మిశ్రమ ఫలితాలు

## సింగిల్స్, డబుల్స్‌లో పలువురు నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడుతున్న తొలి టోర్నమెంట్ చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ ప్లేయర్లు మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. మహిళ, మిక్స్‌డ్ విభాగంలో పలువురు క్రీడాకారులు ఓటమి పాలవడంతో వారి పోరాటం ముగిసింది. భారత్ స్టార్ పీవీ సింధు, రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓటమిపాలయ్యారు. ప్రపంచ 19వ ర్యాంకర్ సింధు 16-21, 21-17, 21-23తో సింగపూర్‌కు చెందిన యె జియా మిన్ చేతిలో పరాజయం చవిచూసింది. ఇద్దరూ ప్రతీ పాయింట్‌కూ నువ్వానేనా అన్నట్లు పోరాడినా చివరకు జియా మిన్ కొట్టిన బాడీ స్మాష్‌కు సింధు జవాబివ్వలేకపోవడంతో ఆమె ఓటమి ఖరారైంది. ఇక ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్లో మాళవిక 9-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద చేతిలోను, అనుపమ 7-21, 14-21తో జపాన్‌కు చెందిన నత్సుకి నిదైరా చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 16-21, 11-21తో రెండో సీడ్ చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్ జోడీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జె-హువాంగ్ డాంగ్ పింగ్ జోడీకి సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి జంట వాకోవర్ ఇచ్చింది. కాగా డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట డిఫెండింగ్ ఛాంపియన్ జోడీ ముందంజ వేసింది. పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 9వ ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 21-19, 21-15తో ప్రపంచ 15వ ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన రెస్‌మస్ జార్-ఫ్రెడెరిక్ సోగార్డ్‌పై గెలిచింది. తొలి గేమ్ చివర్లో సాత్విక్-చిరాగ్ పై చేయి సాధించారు. రెండో గేమ్‌లో స్కోరు 13-12 వద్ద భారత్ జంట వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 17-12తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరులో రెండో గేమ్‌నూ సొంతం చేసుకుని విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కేతో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-16, 21-18తో అలవోకగా గెలిచాడు. పలుమార్లు ఇద్దరి స్కోర్లు సమమయ్యాయి. అయితే కీలక దశలో లక్ష్య సేన్ పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకున్నాడు.



# ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఆగ్రా

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్-2036 ఆతిథ్యానికి ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ దాఖలు చేసిన భారత్ అందు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరో వైపు ఒలింపిక్స్ ఆతిథ్య నగరంగా ఇప్పటికే అహ్మదాబాద్ రేసులో ముందు నిలిచింది. అలాగే ముంబై పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే తాజాగా ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం ఆగ్రా ఆతిథ్య నగరంగా ఉండనుందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు దేశంలోని పలు ప్రధాన పర్యాటక కేంద్రాలకు సమీపంలో ఉండటం, ఢిల్లీ-ఆగ్రాల సమీపంలో విమానాశ్రయాలు ఉండటం, నిర్మాణానికి అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, ఆగ్రా నగరం బిడ్డింగ్ రేసుకు మరింత విలువ తెస్తుందని భావించడంతో దీనికి ప్రాధాన్యతన ఏర్పడింది.

# 83 పరుగుల ఆధిక్యంలో భారత్

## గావస్కర్ ట్రోఫీ బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్, బౌలింగ్‌లో సెక్సెస్



**న్యూఢిల్లీ:** టీమిండియాకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో ఫెల్యూర్ అయినా బౌలింగ్‌లో రాణించడంతో ఆస్ట్రేలియాపై 83 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. గావస్కర్ ట్రోఫీలో భాగంగా 5 టెస్టుల్లో బాగంగా పెర్తులో శుక్రవారం తొలి రోజు జరిగిన మొదటి టెస్టులో పేసర్ల విజృంభణ కారణంగా పటిష్ట స్థితిలోనిలిచింది. టాస్‌గెలిచిన టిమిండియా తాత్కాలిక కెప్టెన్, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే భారత్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడంలో వైఫల్యం చెందారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పేసర్లు ఆది నుండే చెలరేగారు. మిచెల్ స్టార్క్ టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను డకౌట్ చేసి ఆసీస్‌కు శుభారంభం అందించాడు. అదే విధంగా క్రీజులో నిలదొక్కుకున్న మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 26 పరుగుల వద్ద స్టార్క్ వెవిలియన్‌కు పంపాడు. అలాగే జోష్ హాజిల్‌వుడ్ వన్‌డౌన్ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్‌ను ఒక్క పరుగు చేయకుండా ఔట్ చేసి ఖాతా తెరిచాడు. అంతేకాకుండా విరాట్ కోహ్లీని 5 పరుగుల వద్దే ఔట్ చేసి ఆ వికెట్‌ను కూడా దక్కించుకున్నాడు. అయితే రిషబ్ పంత్ 37 పరుగులు, నితీశ్‌రెడ్డి 41 పరుగులతో ఆస్ట్రేలియా పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత్ స్కోరును ఒక మోస్తరకు తీసుకెళ్లారు. మిగిలిన వారిలో ధ్రువ్ జురెల్ 11 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 4 పరుగులు, హర్షిత్ రాణా 7 పరుగులు, కెప్టెన్ బుమ్రా 8 పరుగులు చేసి పేలవ ప్రదర్శన చేశారు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగలకు ఆలౌట్ అయింది. తదుపరి తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఆస్ట్రేలియాకు బుమ్రా తొలి నుంచే చుక్కలు చూపించాడు. ఓపెనర్, అరంగేట్ర బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ 10 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల వేట మొదలు పెట్టాడు. ఆ తర్వాత ఒకే ఓవర్లో ఒకనపరుగు కూడా చేయని స్టీవ్ స్మిత్, 8 పరుగులు చేసిన ఉస్మాన్ ఖవాజాలను ఔట్ చేసి సత్తా చాటాడు. ఈ క్రమంలో 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆసీస్ కష్టాల్లో పడిన వేళ వన్ డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పరుగులు చేయకపోయినా, వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ భారత్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మొత్తంగా 52 బంతులు ఎదుర్కొన కేవలం 2 పరుగులు చేసిన లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. అంతకు ముందు మార్ష్ 6 పరుగలకు ఔట్ చేసి తన ఖాతాలో 2 వికెట్లు వేసుకున్నాడు. ఇక ట్రావిస్ హెడ్ 11 పరుగులకు హర్షిత్ రాణా బౌల్డ్ చేయగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 3 పరుగుల వద్ద బుమ్రా దక్కించుకున్నాడు.

# ఐపిఎల్-2025 షెడ్యూల్ రిలీజ్

**న్యూఢిల్లీ:** అభిమానులను అలరింప చేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సిద్ధమవుతోంది. ఈ నెల చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపిఎల్ వేలానికి ముందే షెడ్యూల్ విడుదల చేయడం విశేషం. ఇదే కాకుండా మరో రెండు సీజన్లకు కూడా తేదీలను ఖరారు చేస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగం ఐపిఎల్-2025 సీజను మార్చి 14న ప్రారంభమై మే 25వ తేదీతో ముగియనుంది. అలాగే ఐపిఎల్-2026 సీజనుకు సంబంధించి అ ఏడాది మార్చి 15 నుండి మొదలై మే 31వ తేదీతో ముగుస్తుంది. ఇక ఐపిఎల్-2027 సీజనులో అ సంవత్సరం మార్చి 14న ప్రారంభమవుతుంది. ఈ సీజన్ మే 30వ తేదీతో ముగుస్తుంది. కాగా గతంలో ఐపిఎల్ షెడ్యూల్‌ను చివరి నిముషంలో విడుదల చేసే వారు. అయితే ఆ ఆనవాయితీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్వస్తి పలికింది. మెగా వేలానికి ముందే ఐపిఎల్ షెడ్యూల్‌ను మాత్రమే కాకుండా తదుపరి రెండు సీజన్ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది.దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వివరణ ఇస్తూ ఇతర అంతర్జాతీయ షెడ్యూల్ టోర్నమెంట్లతో ఐపిఎల్ షెడ్యూల్ క్లాష్ కాకుండా ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. ఇక ఈ నెలలో జరగబోయే మెగా వేలానికి ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా అర్చర్ అందుబాటులో ఉంటాడని బిసిసిఐ తెలిపింది. అర్చర్ ఐపిఎల్-2025తో పాటు మిగిలిన రెండు సీజన్లకు కూడా అందుబాటులో ఉంటాడని వెల్లడించింది. మెగా వేలంలో అర్చర్ 575వ అటగాడిగా జాయిన్ అవుతాడు. అతనితో పాటు, మెగా వేలంలో అమెరికాకు చెందిన సౌరభ్ నేత్రావల్కర్, భారత్‌కు చెందిన హార్ధిక్ తమోర్ వేలంలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని, 576, 577 నంబర్ అటగాళ్లగా బరిలో ఉంటారు.

# ఇన్వెస్టర్లకు రూ.7 లక్షల కోట్ల లాభం

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా రోజుల తర్వాత కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. వరుస నష్టాలతో సూచీలు 5 నెలల కనిష్టానికి చేరిన వేళ, అనూహ్యంగా వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు శుక్రవారం కళకళలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఓ దశలో సెన్సెక్స్ 2వేల పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ కూడా 550 పాయింట్లకుపైగా లాభపడింది. దాదాపు రూ.7 లక్షల కోట్లకుపైగా పెరిగి రూ.432లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 19,61.32 పాయింట్లు లాభపడి 79,117.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 557.35 పాయింట్లు పెరిగి 23,907.25 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడడం విశేషం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఐటిసి, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.39 వద్ద కొనసాగింది. బంగారం మళ్లీ ఔన్సు 2700 డాలర్ల ఎగువన ట్రేడయింది. అమెరికాలో కేసు నమోదు నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు శుక్రవారం కోలుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు కారణంగా కొన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ విల్మర్ స్టాక్స్ మాత్రం నష్టాల్లో ముగి సాయి. అమెరికాలో వెలువడిన నిరుద్యోగ డేటా కారణంగా శుక్రవారం ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. నవంబరు నెలలో ఉద్యోగాల్లో వృద్ధి మెరుగ్గా నమోదవడం దేశీయ ఐటి స్టాక్స్‌కు కలిసొచ్చింది. నిఫ్టీ సూచి దాదాపు 3 శాతం మేర లాభపడింది. రియాల్టీ సూచి 3 శాతం మేర పుంజుకుంది. గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లు కూడా పాజిటివ్‌గా ట్రేడవ్వడం మన మార్కెట్లు రాణించడానికి మరో ప్రధాన కారణం. ఆసియాలో హాంకాంగ్, షాంఘై మినహా మిగిలిన మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించొచ్చన్న అంచనాలు కూడా ప్రధాన భూమిక పోషించాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయే విజయం సాధించొచ్చని పేర్కొన్నాయి.



## తక్కువ ప్రీమియంతో జింకా లాజిస్టిక్స్ లిస్టింగ్

**ముంబై, నవంబరు 22:** జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన సంగతి తెలిసిందే. అయితే లిస్టింగ్ రోజున పెట్టుబడిదారులు మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందుతారని గ్రేమార్కెట్ ప్రీమియం చూసి అందరూ భావించారు. కానీ కథ పూర్తిగా అడ్డం తిరిగింది. కంపెనీ షేర్లు కేవలం 2.89శాతం ప్రీమియం రేటుతో మ్యూటెడ్ లిస్టింగ్ నమోదు చేయటంతో పెట్టుబడిదారులు పూర్తిగా నిరాశకు




గురయ్యారు.ఎన్ఎస్ఈలో కంపెనీషేర్లు ఒక్కోటి 2.89శాతం ప్రీమియంరేటురూ.280.90 వద్ద ఉండగా,బీఎస్ఈలో 2.2 శాతం ప్రీమియంధర రూ.279.05 వద్ద జాబితా అయ్యాయి. మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1114.72 కోట్లను సమీకరించింది. ఇందులో రూ.550 కోట్లకు తాజా ఇష్యూ ఉండగా మిగిలిన మెత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచింది. అలాగే ఉద్యోగుల కోసం రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.25 తగ్గింపు ధరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ సాధారణ పెట్టుబడిదారుల కోసం ఐపీవోను నవంబర్ 13నుంచి 18వరకు అందుబాటులో ఉంచింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.501 కోట్లను రైస్ జేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం షేరును రూ.18.57 చొప్పున కొనుగోలుచేశారు. ప్రస్తుతం ప్రీమియం ధరకు జాబితా కావటంతో 1370 శాతం లాభంగా పొందనున్నారు. అలాగే క్విక్‌రూట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో ఒక్కో షేరుకు రూ.52.04 చొప్పున షేర్లను కొనుగోలు చేసింది. లిస్టింగ్ సమయంలో 424 శాతం కంటే ఎక్కువ లాభం పొందినట్లు తేలింది. ఇదే క్రమంలో యాక్సెల్ ఇండియా కంపెనీ షేర్లను ఒక్కో షేరుకు రూ.62.71 చొప్పున కొనుగోలు చేసింది. లిస్టింగ్‌తో 335 శాతానికి పైగా లాభాన్ని అందుకున్నారు. ఐపీవో రిటైల్ కేటగిరీలో 1.70 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 2.72రెట్లు, 24 శాతం నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 2015లో స్థాపించబడిన జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్ లిమిటెడ్ ట్రక్‌ఆపరేటర్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్, బ్లాక్‌బక్ యాప్‌ను అందిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలోదేశంలోని 963,345 ట్రక్ ఆపరేటర్లు ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ వ్యాపారాన్ని నిర్వహించారు.

## ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఓవర్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసి అనుబంధ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. చివరి రోజైన నేటితో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసినందున మధ్యాహ్నానికే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం, మొత్తం రూ.10వేల కోట్ల ఐపీఓలో మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి అందుబాటులో ఉంచిన 56 కోట్ల షేర్లకుగానూ 68కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1.22రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. 16 లక్షల దరఖాస్తులు వచ్చాయి. క్యూబీబీ కోటా 1.02రెట్లు సబ్‌స్క్రైబ్ అవగా, ఎన్ఐఐ కోటా 48 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక రిటైల్ కేటగిరీలో అత్యధికంగా 2.98 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3,960 కోట్లను కంపెనీ సమీకరించింది.



పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూలో ధరల శ్రేణిని రూ.102రూ.108గా కంపెనీ నిర్ణయించింది. ఈఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాలు, ముందస్తు చెల్లింపులకు వినియోగించనున్నారు. మరికొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడిన కంపెనీ ప్రదర్శన.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14